ఈనాడు
గుంటూరు

మంగళవారం 2 జనవరి 2018 | 16 పేజీలు

16 మంది ఎస్సైల బదిలీ 15



ముఖ్యమంత్రి చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందజేస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న గ్రామీణ ఎస్పీ వెంకట అప్పలనాయుడు 15

జిల్లాలో ప్రజల వద్దకు అధికార యంత్రాంగం వెళ్లి సమస్యలు పరిష్కరించడంతో పాటు ఫిర్యాదుల స్వీకరణకు ఐదో విడత జన్మభూమి-మావూరు కార్యక్రమం మంగళవారం నుంచి ప్రారంభమవుతోంది. గత జన్మభూమిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారంతో పాటు ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణ, సంక్షేమ ఫలాల పంపిణీ, గ్రామాభివృద్ధిపై ప్రత్యేక చర్చా కార్యక్రమాలు చేపడతారు. ప్రతి గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రసంగం వినడానికి ఏర్పాట్లు చేశారు.

పాలనా యంత్రాంగం...
ప్రజల ముంగిటకు

జన్మభూమి - మా ఊరు

❖ నేటి నుంచి

❖ పది రోజులపాటు కార్యక్రమం

ఈనాడు, గుంటూరు

ఈ నెల 2వ తేదీ నుంచి ప్రారంభమై 11వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. రోజుకో అంశం చొప్పున పది రోజుల పాటు చర్చించి అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తారు. ప్రజల సమస్యలు పరిష్కరించి ప్రభుత్వ పాలన పట్ల సంతృప్తిని పెంచేలా కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం నిర్దేశించింది. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలతో పాటు, మున్సిపల్, నగరపాలక సంస్థల్లో అన్ని వార్డుల్లో కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఇందుకు జిల్లా కలెక్టర్ కోన శశిధర్ ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులు సిద్ధమయ్యారు. మండలానికి రెండు బృందాలు ఏర్పాటు చేసి జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మండలం యూనిట్‌గా నిర్వహిస్తున్నందున మండలాలకు ప్రత్యేకాధికారులను నియమించారు. వరుసగా సంక్షేమం-సంతృప్తి, ఆరోగ్యం-ఆనందం, స్వచ్ఛాంధ్రప్రదేశ్, విద్యా-వికాసం, మౌలిక సదుపాయాలు, సహజ వనరులు - అభివృద్ధి మిగతా 15లో

అన్ని ఏర్పాట్లూ పూర్తి 16

మనోవికాసం కలుగదేమి?

జిల్లాలోని వికలాంగ మనోవికాస కేంద్రాలను గాలికొదిలేశారు. కేటాయింపుల్లేక రెండేళ్ల క్రితం మూతపడినా నేటి వరకు అద్దె ఇళ్లను ఖాళీ చేయకుండా వాటి యజమానులను ముప్పుతిప్పలు పెడుతున్నారు. వీటిలో సుమారు రూ.15 లక్షల విలువైన పరికరాలు పనికి రాకుండాపోతున్నా పట్టించుకోవడం లేదు. వెనుకబడిన మండలాల్లో ప్రారంభించిన హెల్త్ అండ్ న్యూట్రీషియన్ సెంటర్లు పని చేయకపోయినా వాటికి కేటాయించిన సుమారు రూ.50 లక్షల సామగ్రినీ ఎక్కడికక్కడే వదిలేశారు. ప్రభుత్వ సొమ్మే కదా! అనుకున్నారో ఏమోగానీ బాధ్యతలను విస్మరించారు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ(డీఆర్‌డీఏ) అధికారులు.

➠ వికలాంగ కేంద్రాలు మూతపడినా ఖాళీ చేయరు.. అద్దె చెల్లించరు

➠ తుప్పుపట్టిపోతున్న పరికరాలు ➠ పట్టని డీఆర్‌డీఏ అధికారులు



నిరుపయోగంగా ఉన్న పరికరాలు

న్యూస్‌టుడే, వినుకొండ

మానసిక, శారీరక వికలాంగ పిల్లల కోసం వినుకొండ, ఈపూరు, బొల్లాపల్లి, బెల్లంకొండ, రాజుపాలెం మండలాల్లో వికలాంగ మానసిక వికాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఆటపాటలతో వారిలో బుద్ధి వికాసాన్ని పెంచేందుకు అవసరమైన లెర్నింగ్ మెటీరియల్, సాధన కోసం ఇతర పరికరాలను సమకూర్చారు. ప్రతి కేంద్రానికీ ఒక ఆయా, టీచర్‌ను నియమించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి పిల్లలను ఉదయం తీసుకొచ్చి తిరిగి సాయంత్రం ఇళ్ల దింపేందుకు వాహన సౌకర్యం మిగతా 15లో

వదిలేసిపోయారు

ప్రతి కేంద్రానికీ ఫిజియోథెరపీ ఇతరత్రా అవసరాల కోసం సుమారు రూ.3 లక్షల విలువైన పరికరాలు ఇవ్వగా అవి నేటికీ అలాగే మూలనపడి ఉన్నాయి. వినుకొండ మండలం గోనుగుంట్లవారిపాలెం ఎస్సీ కాలనీలోని ఓ అద్దె ఇంట్లో కేంద్రం ఏర్పాటు చేసి రెండేళ్ల నుంచి అద్దె చెల్లించడం లేదు. వస్తువులు అలాగే వదిలేసి వెళ్లారు. బెల్లంకొండ, రాజుపాలెం, ఈపూరు మండలం కొచ్చర్లల్లోనూ ఇదే పరిస్థితి నెలకొనగా బొల్లాపల్లిలో మాత్రం ప్రత్యేక గదిలోకి మార్చారు. రూ.లక్షల విలువైన పరికరాలను నిరుపయోగంగా వదిలేయకుండా ఇతర సంస్థలకు అప్పగిస్తే అక్కడైనా ఉపయోగపడతాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. డీఆర్‌డీఏ అధికారులకు చెబితే బడ్జెట్ రాగానే అద్దె బిల్లులు చెల్లించి వస్తువులు తీసికెళతామని తాపీగా సమాధానం చెబుతున్నారు

ప్రకృతి సేద్యంతోనే భవిత

- రసాయనాల వాడకంతో దెబ్బతిన్న భూమి
- పెట్టుబడిలేని సాగుతో పేదరికం దూరం
- రైతు శిక్షణ సదస్సులో సుభాష్ పాలేకర్




బృంద చర్చల్లో పాల్గొన్న రైతులు

ఈనాడు, గుంటూరు

మనం ఎక్కడ పోగొట్టుకున్నామో అక్కడే పొందాలనేది ఓ సామెత. వ్యవసాయంలో మళ్లీ అదే ఒరవడి కనిపిస్తోంది. ఇన్నాళ్లూ రైతులే స్వచ్ఛంద సేద్యం చేస్తుండగా రాష్ట్ర ప్రభుత్వమే ప్రకృతి వ్యవసాయానికి వెన్నుదన్నుగా నిలిచి ప్రోత్సాహం అందిస్తోంది. దీంతో రైతులు మరింత మంది మొగ్గు చూపుతున్నారు. రాష్ట్రంలో పెద్దఎత్తున ప్రకృతి సేద్యాన్ని అనుసరించడానికి వీలుగా రైతులకు శిక్షణ శిబిరాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోంది. ప్రకృతి వ్యవసాయం పితామహుడు పద్మశ్రీ సుభాష్ పాలేకర్ ఆధ్వర్యంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగా తొమ్మిది రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఇందులో 13 జిల్లాల నుంచి వచ్చిన రైతులు ఆసక్తిగా పాల్గొంటున్నారు. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల వారు, ఐటీ నిపుణులు శిక్షణకు హాజరవుతున్నారు. ఇక్కడ జరుగుతున్న శిక్షణ శిబిరం సహజ వ్యవసాయం దిశను మిగతా 15లో

నిర్యాణము



శ్రీ యెనిగండ్ల కోటేశ్వరరావు

ది.01-01-2018, సోమవారం స్వర్గస్థులైనారని తెలియపర్చుటకు చింతించుచున్నాం. వారి అంతిమయాత్ర ది.02-01-2018, మంగళవారం ఉ॥11 గం॥లకు బృందావన్ గార్డెన్స్, శ్రీ వెంకటేశ్వరస్వామి గుడి వీధి, కాకతీయ టవర్స్ నుండి స్వంభాలగరువు మహాప్రస్థానమునకు బయలుదేరును. కావున తెలియపర్చటమైనది.

ఇట్లు : కుటుంబ సభ్యులు

(Dwaraka) https://t.me/telugudailynews

మంచిగా జీవనం సాగించాలి



చర్చిలో మాట్లాడుతున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు

పెదనందిపాడు, న్యూస్‌టుడే: ఏసుక్రీస్తు ఆశీస్సులు పొంది, అందరు మంచిగా జీవనం గడపాలని సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు ఆకాంక్షించారు. స్థానిక లూథరన్ చర్చిలో నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ఆయన తన కుమార్తె, మనవడితో కలిసి ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిర్మాణంలో ఉన్న చర్చిని త్వరగా పూర్తి చేయించి, అందులో ప్రార్థనలు నిర్వహిస్తే బాగుంటుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివించి వారి అభివృద్ధికి తగిన కృషి చేయాలన్నారు. బాధ్యతలను మరవద్దని, ధర్మాలను పాటించాలని సూచించారు. ఇతరులకు చేతనైనంత వరకు సహాయ పడాలని కోరారు. స్థానిక ఎస్సీ కాలనీలో కనీస మౌలికవసతులు కల్పించాలని, మురుగునీటి వల్ల దోమలు ఎక్కువగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులతో మాట్లాడి వారి సాయంతో ఇబ్బందులు తొలగిస్తానన్నారు. అంతకు ముందు ఆయన నిర్మాణంలోని చర్చి భవనాన్ని పరిశీలించారు. జస్టిస్ లావు నాగేశ్వరరావు వెంట విచారణ గురువు ప్రకాష్ బాబు, చర్చి సంఘం పెద్దలు మోహనరావు, అంకమ్మరావు, సుధాకర్, శివన్నారాయణ ఉన్నారు.

అడవుల సంరక్షణే లక్ష్యం కావాలి

రాష్ట్ర అటవీ శాఖ దళాధిపతి మల్లికార్జునరావు



మాట్లాడుతున్న మల్లికార్జునరావు

జిల్లాపరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే: రాష్ట్రంలోని అడవుల్లో మంటలు రేగకుండా ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అటవీ శాఖ దళాధిపతి (పీసీసీఎఫ్) పి.మల్లికార్జునరావు అధికారులను ఆదేశించారు. నగరంలోని మహాత్మాగాంధీ అంతర వలయ రహదారిలోని రాష్ట్ర అటవీ శాఖ కార్యాలయంలో విజిలెన్స్ అధికారులు, ఉద్యోగులతో వేర్వేరుగా సోమవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు కావాల్సిన సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని, విధులను పారదర్శకతతో నిర్వహించాలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలతో వన సురక్ష, వన వికాసం, వన సేవ, వన సంపద వంటి కార్యక్రమాలను చేపట్టనున్నందున ఉద్యోగులు పూర్తి స్థాయిలో దృష్టి సారించి విజయవంతం చేయాలని కోరారు. అడవుల సంరక్షణే లక్ష్యం కావాలన్నారు. సిబ్బందికి ఆయుధాలను సమకూరుస్తామన్నారు. అటవీ సంపద అక్రమార్కుల పరం గాకుండా చూడాలన్నారు. ఉద్యోగులు విరివిగా మొక్కలను నాటడంతో పాటు ప్రజలతోనూ నాటింపజేయాలన్నారు. ఉద్యోగుల హాజరును బయోమెట్రిక్ విధానంలో నమోదు చేయటానికి ఏర్పాట్లు చేయాలని వివరించారు. నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. సమావేశంలో ఉన్నతాధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



నిప్పంటించిన కారు ఇదే..

పెట్రోలు పోసి కారుకు నిప్పు

నూజండ్ల, న్యూస్‌టుడే: కారుపై పెట్రోలు పోసి నిప్పు పెట్టిన సంఘటన నూజండ్లలో ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన గంగినేని వెంకట్రావు తన కారును ఇంటి ముందు ఉంచి కుటుంబ సభ్యులతో కలిసి ఇంట్లో నిద్రపోయారు. అర్ధరాత్రి 12 గంటల సమయంలో కారు పైభాగం నుంచి మంటలు రావడంతో కొత్త సంవత్సర వేడుకల్లో పాల్గొన్న యువత గమనించారు. మంటలు వస్తున్నాయని కేకలు వేయడంతో చుట్టుపక్కల వారితో పాటు వెంకట్రావు లేచి మంటలను మోటారు పంపుతో ఆర్పివేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. కారు అద్దం కూడా పగిలి ఉంది. కొందరు కావాలనే కారుకు నిప్పు పెట్టినట్లు వెంకట్రావు ఆరోపించాడు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

వైద్యులు సకాలంలో స్పందించ లేదని ఆందోళన



బురాహనుద్దీన్ మృతదేహం

గుంటూరువారితోట, న్యూస్‌టుడే: వైద్యులు సకాలంలో సేవలు అందించకపోవడం వల్లే రోగి మృతి చెందాడని కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగిన సంఘటన సోమవారం సర్వజనాసుపత్రిలో చోటుచేసుకుంది. బాధితుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కారంపూడికి చెందిన షేక్. బురాహనుద్దీన్ (36) ఏడాది క్రితం నగరానికి వలస వచ్చి లాలాపేట పరిధిలోని ముఫ్తీవీధిలో ఉంటూ పండ్ల మార్కెట్‌లో పండ్లు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నారు. కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఆయనను గతనెల 24వ తేదీన సర్వజనాసుపత్రికి తరలించారు. 219 విభాగంలో చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం మృతిచెందాడు. వైద్యులు సకాలంలో స్పందించకపోవడం వల్లే మృతిచెందాడని కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. రెండు రోజులుగా వైద్యులు అందుబాటులో లేరని ఆరోపించారు. రోగి పరిస్థితి విషమంగా ఉందని ముందుగా తెలియజేస్తే మరో ఆసుపత్రికి తీసుకెళ్లే వారమని వాపోయారు. ఉదయం బాగానే ఉన్నాడని సాయంత్రానికి మృతి చెందాడని మృతుని తల్లి హముద్దీన్, భార్య కన్నీరుమున్నీరయ్యారు. ఈ విషయంపై సూపరింటెండెంట్ రాజునాయుడికి ఫిర్యాదు చేశారు. విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.



రాజునాయుడుకి ఫిర్యాదు చేస్తున్న మృతుని కుటుంబ సభ్యులు

దంపతుల బలవన్మరణం

దేచవరం(నకరికల్లు), న్యూస్‌టుడే: నూతన సంవత్సరం రోజు ఆ ఇంట విషాదం నెలకొంది. అనారోగ్యంతో దంపతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ విషాదకర సంఘటన ఆ గ్రామంలో కలకలం రేపింది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నకిరికల్లు మండలం దేచవరం గ్రామానికి చెందిన ఏరువ రత్నారెడ్డి (45), ఏరువ అనితా (40) దంపతులు సోమవారం ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. కొంతకాలంగా ఇద్దరూ అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో మనస్థాపానికి గురైన వారు ఇంట్లో ఎవరూ లేని సమయంలో బలవన్మరణం పొందారు. దీంతో గ్రామంలో విషాదం అలముకుంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనిల్‌కుమార్ తెలిపారు.



నెహ్రూనగర్, న్యూస్‌టుడే : రాజాగారితోటలోని తిరుమల తిరుపతి దేవస్థాన కల్యాణమండపంలోని సుదర్శన కేంద్రంలో ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు తిరుమలలోని శ్రీవారి దర్శనం, గదుల టోకెన్లు జారీ చేస్తారు. ఆదివారం రాత్రి 7 గంటల వరకు కౌంటర్ పని చేస్తుంది. మంగళవారం సుదర్శనకేంద్రం సెలవు. స్వామివారి ఆర్జిత సేవా టిక్కెట్లు 60 రోజులు ముందస్తుగా, దర్శనం, గదుల టోకెన్లు 90 రోజులు ముందుగా జారీ చేస్తారు. ప్రస్తుతం గదులు ఫిబ్రవరి 16వ తేదీ నుంచి ఫిబ్రవరి 28 తేదీల మధ్యలో ఉన్నవి. రూ. 300 దర్శనం టిక్కెట్లు జనవరి 9వ తేదీ నుంచి ఫిబ్రవరి 28 వరకు ఉన్నవి. (ఆన్‌లైన్‌లో గదులు, దర్శనం బుకింగ్ రద్దీనిబట్టి ఎప్పుడైనా అయిపోయే అవకాశం ఉంటుంది).

తెదేపా, వైకాపా కార్యకర్తల మధ్య ఘర్షణ

ఎంపీపీ భర్త పరిస్థితి విషమం

గంగలకుంట (వెల్దుర్తి), న్యూస్‌టుడే : మండలంలోని గంగలకుంటలో సోమవారం అర్ధరాత్రి 2 గంటల సమయంలో గ్రామానికి చెందిన తెదేపా కార్యకర్తలకు, వైకాపా కార్యకర్తలకు మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. గ్రామస్థుల వివరాల మేరకు. . సెప్టెంబరు 17న ఎన్టీఆర్ విగ్రహం ధ్వంసం చేసిన ఘటనలో కేసు నమోదు అయిన వైసీపీ కార్యకర్త మల్లాది ఎర్రయ్య మద్యం తాగి తెదేపా కార్యకర్తల వద్దకు వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పాడు. మా విగ్రహాన్ని గొడ్డలితో మోది తిరిగి మాతో మాట్లాడతావా.. అని ఆగ్రహించిన వారు అతన్ని తిట్టడంతో.. ఇరు వర్గాల మధ్య ఘర్షణ మొదలైంది. ఇది తారస్థాయికి చేరి రెండు వర్గాలు కర్రలు, రాళ్లు, గొడ్డళ్లతో దాడులు చేసుకున్నాయి. ఈ గొడవను నిలువరించేందుకు యత్నించిన ఎంపీపీ కంచర్ల చంద్రమ్మ భర్త పెద్ద సాంబయ్య తలకు బలమైన గాయం కావడంతో ఆయన్ను హుటాహుటిన చికిత్స నిమిత్తం గుంటూరు ఆసుపత్రికి తరలించారు. ఆయన పరిస్థితి విషమంగా ఉండటంతో ఐసీయూలో పెట్టారు.

రహదారి ప్రమాదంలో పాస్టర్ మృతి



ఏసోబు (పాతచిత్రం)

రెంటాల (రెంటచింతల), న్యూస్‌టుడే : రెంటాల- రెంటచింతల మార్గంలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన ప్రమాదంలో పాస్టర్ మృతి చెందారు. పోలీసుల కథనం ప్రకారం రెంటచింతల చర్చిలో ప్రార్థనలు నిర్వహించి రెంటాలకు సైకిలుపై వెళుతున్న పాస్టర్ ఏసోబు (70)ను ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొంది. తీవ్రంగా గాయపడగా గుంటూరుకు ప్రత్యేక వాహనంలో తరలిస్తుండగా దాచేపల్లి సమీపానికి వెళ్లగానే మృతి చెందారు. ఏసోబు భార్య ముగ్గురు పిల్లలు సంతానం. ద్విచక్ర వాహన చోదకుడు పరమేశ్వరరెడ్డికి తీవ్రగాయాలు కావటంతో వెంటనే పిడుగురాళ్లలోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. ఎస్సై కోటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

నడింపల్లి సేవలు మరువలేనివి



నడింపల్లి నరసింహారావు పంతులు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న భాజపా అర్బన్ జిల్లా అధ్యక్షుడు అమ్మిశెట్టి ఆంజనేయులు

నగరంపాలెం(గుంటూరు), న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సమరయోధుడు నడింపల్లి నరసింహారావు పంతులు స్వాతంత్ర్య ఉద్యమంలో చేసిన సేవలు మరువలేనివని భాజపా అర్బన్ జిల్లా అధ్యక్షుడు అమ్మిశెట్టి ఆంజనేయులు తెలిపారు. స్థానిక జిన్నాటవర్ సెంటర్‌లోని నడింపల్లి నరసింహారావు పంతులు విగ్రహం వద్ద ఆయన జయంతి కార్యక్రమం భాజపా ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అమ్మిశెట్టి ఆంజనేయులు మాట్లాడుతూ నడింపల్లి నరసింహారావు పంతులు భరతమాత ఉజ్వల భవితకు ఎంతో కృషి చేసిన గొప్ప దేశభక్తుడన్నారు. నేటి తరం యువత ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీనివాసరెడ్డి, రంగా, సైదులు, నాగమల్లేశ్వరి, లక్ష్మి, అన్నపూర్ణ, రాయల్ శ్రీనివాస్, రమణ, ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

గన్నవరం నుంచి విమానాలు బయలుదేరే వేళలు



ప్రాంతం	సమయం	ఏ రోజుల్లో
హైదరాబాద్	8:05గం.	ప్రతి రోజు
హైదరాబాద్	13:20	బుధవారం మినహా
హైదరాబాద్	17:20	ప్రతి రోజు
హైదరాబాద్	17:35	ప్రతి రోజు
హైదరాబాద్	21:55	ప్రతి రోజు
విశాఖపట్నం	12:30	బుధవారం మినహా
విశాఖపట్నం	18:40	బుధవారం మాత్రమే
తిరుపతి	15:30	బుధవారం మినహా
చెన్నై	7:55	ప్రతిరోజు
చెన్నై	17:20	ప్రతి రోజు
బెంగళూరు	7:45	ప్రతి రోజు
బెంగళూరు	8:25	గురు, శుక్ర, శని, ఆది
బెంగళూరు	14:00	మంగళవారం మినహా
బెంగళూరు	20:00	ప్రతి రోజు
ఢిల్లీ	9:05	ప్రతి రోజు
ఢిల్లీ(హైదరాబాద్ మీదుగా)	17:20	ప్రతి రోజు
ఢిల్లీ	20:40	ప్రతి రోజు

- న్యూస్‌టుడే, విమానాశ్రయం (గన్నవరం)

మిర్చియార్డు సమాచారం



మిర్చియార్డు, న్యూస్‌టుడే:

యార్డులో అమ్మకానికి వచ్చిన బస్తాలు:	28,082
అమ్మకమైన బస్తాలు:	26,761
యార్డులో నిల్వలు:	6,699

నాన్‌ఏసీ రకం, కామన్ వెరైటీ

334 రకం	రూ. 3000 నుంచి 8500
నెం5	రూ. 3500 నుంచి 8700
273	రూ. 5700 నుంచి 8000
341	రూ. 3500 నుంచి 8000
సూపర్10	రూ. 5300 నుంచి 6000

నాన్‌ఏసీ రకం, స్పెషల్ వెరైటీ

తేజ:	రూ. 3800 నుంచి 10000
బాడిగ	రూ. 3200 నుంచి 10500
తాలు	రూ. 500 నుంచి 5000

ఏసీ రకం, కామన్ వెరైటీ

334	రూ. 3100 నుంచి 9500
నెం5	రూ. 3500 నుంచి 8300
273	రూ. 6000 నుంచి రూ. 7000
341	రూ. 3500 నుంచి రూ. 9000
సూపర్10	రూ. 4000 నుంచి రూ. 6600

స్పెషల్ వెరైటీ

తేజ	రూ. 3700 నుంచి రూ. 9400
బాడిగ	రూ. 4000 నుంచి రూ. 7900
తాలు	రూ. 1900 నుంచి రూ. 5000

(Dwaraka) https://t.me/telugudailynews



కొత్త సంవత్సరం పురస్కరించుకుని సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు పలువురు నేతలు, అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తన ఇంట్లో కార్యకర్తలు, అభిమానుల మధ్య వంద కేజీల భారీ కేకు కోస్తున్న సభాపతి.



నూతన సంవత్సరం పురస్కరించుకుని చిలకలూరిపేటలోని తన ఇంటిలో తెదేపా కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కేకు కోస్తున్న రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

ఈనాడు-ఈతరం క్లబ్ - ఎస్.ఆర్.ఎం. ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సంయుక్తంగా నిర్వహించే

స్మార్ట్ టెస్ట్‌లో సత్తా చూపండి!

ఈనాడు, గుంటూరు: ప్రతిభను ప్రోత్సహించే పోటీల్లో పాల్గొనడం మీకిష్టమా? విజేతలుగా నిలవాలనే ఆసక్తి మీలో ఎక్కువా? అయితే మీకోసమే ఈనాడు, ఈతరం క్లబ్ - ఎస్.ఆర్.ఎం. ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సంయుక్తంగా 'స్మార్ట్ టెస్ట్' అనే పోటీ పరీక్ష నిర్వహిస్తున్నాయి. ఇందులో పాల్గొని మీ సత్తా నిరూపించుకోవచ్చు. ఈ పోటీలో పాల్గొనడానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని సి.బి.ఎస్.ఇ. పాఠశాలల్లో 12వ తరగతి విద్యార్థులు (M.Bi.P.C), సీనియర్ ఇంటర్మీడియట్ విద్యార్థులు (M.P.C) మాత్రమే అర్హులు. పాఠశాల/కళాశాల పోటీలు తరగతి గదిలో క్లాస్‌రూమ్ టీచర్లు, లెక్చరర్ల పర్యవేక్షణలో ఉంటాయి. 45 నిమిషాలపాటు జరిగే ఈ పరీక్షలో ఆప్టిట్యూడ్ టెస్ట్ (మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ)తోపాటు ఎంపిక చేసిన అంశంపై వంద పదాలకు మించని వ్యాసం ఇంగ్లిష్‌లో రాయాలి. పరీక్ష నిర్వహించిన రోజే పాఠశాల/కళాశాల ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు మెడల్స్ అందజేయడం జరుగుతుంది. మొదటి దశలో 125 పాఠశాలలు/కళాశాలల్లో 125 మందిని విజేతలుగా ఎంపిక చేస్తాం. రెండో దశలో 125 మందిలో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు వేర్వేరుగా ముగ్గురిని రాష్ట్రస్థాయి విజేతలుగా ఎంపిక చేస్తారు. గెలుపొందిన వారికి ఎస్.ఆర్.ఎం. ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ నుంచి బహుమతులు ఉంటాయి. బహుమతి వివరాలు మొదటి బహుమతి ల్యాప్‌టాప్, రెండో బహుమతి ట్యాబ్, మూడో బహుమతి స్మార్ట్‌ఫోన్ అందజేస్తారు.

రాష్ట్రస్థాయి విజేతల వివరాలు, ఫొటోలను ఈనాడు పత్రికలో ప్రచురిస్తాం. పోటీలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ఈనాడు, ఎస్.ఆర్.ఎం. ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ వారు పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ప్రదానం చేస్తారు.

గమనిక: ఆసక్తి గల విద్యార్థులు ఆన్‌లైన్ పరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చు. విజేతలకు మొదటి బహుమతి ల్యాప్‌టాప్, రెండో బహుమతి ట్యాబ్, మూడో బహుమతి స్మార్ట్‌ఫోన్ అందజేస్తారు. వివరాలు www.eenadu.net లో త్వరలో ప్రకటిస్తాము.

స్మార్ట్ టెస్ట్ నిర్వహించే తేదీ, కళాశాలలు:
తేది: 2-1-2018
- **భావన జూనియర్ కాలేజ్, నరసరావుపేట.**
- **వాగ్దేవి జూనియర్ కాలేజ్, నరసరావుపేట.**
- **మోడరన్ జూనియర్ కాలేజ్, చిలకలూరిపేట.**
- **చైతన్య జూనియర్ కాలేజ్, గాంధీనగర్, చిలకలూరిపేట.**

వివరాలకు 8008514266 నంబరులో సంప్రదించగలరు.

21న కళాదర్బార్ అమరావతి సంస్థ వార్షికోత్సవాలు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: కళాదర్బార్ అమరావతి సంస్థ 40వ వార్షికోత్సవాల సందర్భంగా ఫిలిం అవార్డులను, కళాజ్యోతి పురస్కారాలను అందించనున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు పొత్తూరి రంగారావు తెలిపారు. గుంటూరు అరండల్‌పేట 6వ లేనులోని కళాదర్బార్ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. స్థానిక మందిరం ప్రాంగణంలో ఉన్న బళ్లారి రాఘవ ఆడిటోరియంలో ఈనెల 21న సాయంత్రం ఆరు గంటలకు వేడుకలు నిర్వహిస్తామన్నారు. ఈ వేడుకల్లో ఎన్టీ రామారావు స్మారక అవార్డును రాజేంద్రప్రసాద్, శోభన్‌బాబు అవార్డును సుమన్, దాసరి నారాయణరావు అవార్డును ఆర్.నారాయణమూర్తి, సినీ రంగంలో సేవలందించిన పలువురి పేరున శివాజీరాజా, శివారెడ్డి, మోహనకృష్ణ, రేవంత్, గీతాసింగ్, రాధిక, ప్రభ, రోజారమణి, కల్పన, విజయలక్ష్మి, మధుమణి, సన, రాధాప్రశాంతిలకు అందించనున్నట్లు చెప్పారు. అలాగే కళాజ్యోతి పురస్కారాలను మాదాల సుధాకర్, అరుణాచలం మాణిక్యవేల్, కోవెలమూడి నరేంద్ర, డాక్టర్ పి.వి.రాఘవశర్మ, మద్దాళి గిరిధర్, బూసిరెడ్డి మల్లేశ్వరరెడ్డి, రావి గోపాలకృష్ణ, కంచర్ల రవిచంద్ర, కొమ్మాలపాటి శ్రీధర్, జి.వి.ఆంజనేయులు, మట్టుపల్లి శివప్రసాద్, డాక్టర్ ఎన్.శరత్‌చంద్రకుమార్, మన్నవ సుబ్బారావు, టి.అరుణ్‌కుమార్, గంటా పున్నారావు, కె.విజయకుమార్‌లు అందుకోనున్నట్లు పేర్కొన్నారు. ఇదేవేదికపై సినీ కళాకారుల హాస్యవల్లరి, సంగీత విభావరి, మిమిక్రీ ప్రదర్శనలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సమావేశంలో బిజినేపల్లి మోహనరావు, జె.మురళీకృష్ణ, చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

4న ఆచార్యుల ఖాళీల భర్తీకి ప్రకటన



కాలమానిని ఆవిష్కరిస్తున్న ఉపకులపతి ఆచార్య రాజేంద్రప్రసాద్

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఖాళీగా ఉన్న ఆచార్యులు, సహాయాచార్యుల పోస్టుల భర్తీకి ఈ నెల 4న నోటిఫికేషన్ విడుదల చేస్తామని ఉపకులపతి ఆచార్య రాజేంద్రప్రసాద్ చెప్పారు. సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులు ఉపకులపతికి శుభాకాంక్షలు తెలిపారు. బోధన, బోధనేతర సంఘాల నేతలు రోశయ్య, సింహాచలం, ఆచార్య కోటేశ్వరరావు, ఆచార్య నూర్ బాషా అబ్దుల్, ఆచార్య రోశయ్య, వికాస అధ్యక్షులు పుల్లారావు, ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వెంకటప్పారెడ్డి, దినసరి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, ఆనంద్ కిషోర్ తదితరులు వీసీకి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో మెరుగైన ర్యాంకుల సాధన, పరిశోధనలు, ఇతర గ్రేడ్లు పెంచుకునేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఖాళీగా ఉన్న 68 సహాయాచార్యులు, 9 ఆచార్యుల పోస్టులను భర్తీ చేస్తున్నట్లు ప్రకటించారు. రెండో విడతలో 12 ఖాళీలకు నోటిఫికేషన్ విడుదల చేస్తామన్నారు. సమాజాభివృద్ధిలో ఏఎన్‌యూ పాత్ర ఉండాలని, ఈ నెల 2 నుంచి ప్రారంభమయ్యే జన్మభూమిలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సేవలందిస్తారని తెలిపారు. ఈ నెల 8 నుంచి తరగతులు ప్రారంభమవుతాయని వివరించారు. అప్పటి వరకు అధ్యాపకులు విధిగా విధులకు హాజరవ్వాలని సూచించారు. ఈ నెల 13 నుంచి 16 వరకు సంక్రాంతి సెలవులు ఇస్తున్నట్లు వెల్లడించారు.

సంయుక్త, ఉప రిజిస్ట్రార్ల నియామకం: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఉప రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న రమేష్‌బాబుకు సంయుక్త రిజిస్ట్రార్‌గా, సహాయ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహిస్తున్న చంద్రమౌళికి ఉప రిజిస్ట్రార్‌గా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు



జడ్పీ ఛైర్‌పర్సన్ జానీమూన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున సీఈవో నాగార్జునసాగర్

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలో ఎక్కడ చూసినా నూతన సంవత్సరం 2018 ఉత్సాహం కనిపించింది. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులు అధికారులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాపరిషత్తు కార్యాలయంలో సోమవారం జరిగిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీ ఛైర్‌పర్సన్ షేక్ జానీమూన్ కేకును కోసి ఉద్యోగులకు తీపి చేశారు. సీఈవో నాగార్జునసాగర్, ఇన్‌ఛార్జి డిప్యూటీ సీఈవో వసంతలక్ష్మి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఏపీ పంచాయతీ రాజ్ మంత్రాంగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు, కార్యనిర్వాహక కార్యదర్శి కూచిపూడి మోహనరావు, జిల్లా సంఘం అధ్యక్షుడు వడ్లమూడి చంద్రమోహన్, ఉద్యోగులు ఛైర్‌పర్సన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టరు హబీబ్‌బాషా, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టరు శ్రీనివాసులు, గృహనిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టరు నాగశివరావు, జిల్లా మహిళా, శిశు అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టరు సుఖజీవన్‌బాబులకు ఆయా శాఖల ఉద్యోగులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు చెప్పారు.

సమస్యల పరిష్కారానికి దశలవారీ ఆందోళన



ప్రసంగిస్తున్న హనుమంతరావు

గుంటూరు రైల్వే, న్యూస్‌టుడే: భారతీయ రైల్వేల్లో పనిచేస్తున్న రన్నింగ్ స్టాఫ్‌కు మైలేజ్ రేట్ పెంచే వరకూ దశల వారీగా ఆందోళన చేస్తామని ద.మ. రైల్వే మజ్దూర్ యూనియన్ మండల కార్యదర్శి హనుమంతరావు స్పష్టం చేశారు. గుంటూరు రైల్వే స్టేషన్ క్రూలాబీ ఎదుట రన్నింగ్ స్టాఫ్ సమస్యల పరిష్కారం కోసం సోమవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ ఏడో వేతన సవరణ సంఘం సిఫార్సులను అమలు చేసి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్నప్పటికీ ఇప్పటి వరకూ మైలేజ్ రేటు విషయం గురించి అధికారులు స్పందించకపోవడం బాధాకరంగా ఉందన్నారు. డిమాండ్లు పరిష్కరించకపోగా విధి నిర్వహణలో అదనపు భారం మోపుతుండటం దారుణమన్నారు. దీనిపై దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు సుబ్బారావు, గోపాలకృష్ణయ్య, రాజు, మంజునాథ్, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

3 days FREE DEMO
TET-PAPER-1&2
3,4,5 - 8 AM to 8 PM
OWN HOSTEL (Ladies)
Daily 2 పరీక్షలు
STUDY MATERIAL
89784 84499

D.Ed II Year
TET CRASH COURSE 30 DAYS (300 HRS)
Fee: 4,000/- Only (With Material)
FREE DEMO Jan. 4th 9am-6pm
టీచర్స్ అకాడమి

(Dwaraka) https://t.me/telugudailynews

మాచర్ల

విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ

కారంపూడి, న్యూస్‌టుడే : మండల కేంద్రం శివారు ప్రాంతంలోని కారంపూడితండా ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ చేశారు. విద్యాకమిటీ ఛైర్మన్ దీప్లానాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారని, ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాల్లో చేర్పించి విద్యా బుద్ధులు నేర్పించాలని కోరారు. కృష్ణానాయక్, ప్రసన్న, వాచ్యానాయక్ పాల్గొన్నారు.

3న ఉచిత దివ్యదర్శన యాత్ర ప్రారంభం

వెల్దుర్తి, న్యూస్‌టుడే : ఉచిత దివ్యదర్శన యాత్రను బుధవారం వెల్దుర్తిలోని తితిదే కల్యాణ మండపం వద్ద నుంచి ప్రారంభించనున్నామని, కారంపూడి ఈవో మల్లికార్జునరెడ్డి తెలిపారు. యాత్రకు వెల్దుర్తి మండలం నుంచి సుమారుగా 1000 దరఖాస్తులు వచ్చాయని, ప్రతి యాత్రకు 200 మందిని మాత్రమే ఎంపిక చేస్తామని, ప్రభుత్వం సూచించిన విధంగా 200 మందిలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు 90 శాతం, ఓసీలకు 10 శాతం అవకాశం కల్పించినట్లు చెప్పారు. ఈ యాత్రలో అవకాశం దక్కని వారెవరూ నిరాశ చెందాల్సిన అవసరం లేదని మరో విడతలో మరో 200 మందిని ఇదే ప్రాతిపదికన తీసుకెళ్లనున్నట్లు ఆయన తెలిపారు. ఎంపికైన దరఖాస్తుదారులు ఉదయం 6 గంటల కల్లా వెల్దుర్తిలోని తితిదే కల్యాణ మండపానికి రావాలని, అక్కడి నుంచి యాత్ర ప్రారంభం అవుతుందని ఆయన పేర్కొన్నారు.

అంబరాన్నంటిన సంబరాలు

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

నేతలు, అధికారుల నివాసాల్లో సందడి


వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు

రెంటచింతల : నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఏసు ప్రభువును ప్రార్థించినట్లు స్థానిక కానుకమాత చర్చి విచారణ గురువు అల్లం రాయప రెడ్డి వెల్లడించారు. ఆదివారం అర్ధరాత్రి 11.30 గంటలకు చర్చిలో ప్రారంభమైన ప్రత్యేక ప్రార్థనలు తెల్లవారుజాము రెండు వరకు నిర్వహించారు. వేలమంది విశ్వాసులు పూజలు చేశారు. నూతన ఏడాదికి స్వాగతం పలుకుతూ పాడిన పాటలు భక్తులను అలరించాయి. 12 గంటల సమయంలో చర్చి గంట మోగించారు. నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ కేకు కోశారు. బాణాసంచా పేలుళ్లతో ప్రాంగణం మార్మోగింది. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపారు. ఫాదర్ రాయప రెడ్డి నుంచి ఆశీర్వచనం పొందారు. సోమవారం ఉదయం, ఆర్‌సీఎం, లూథరన్ చర్చిలతో పాటు మండలంలోని అన్ని గ్రామాల చర్చిలలోనూ ప్రార్థన చేసి కేకు కోశారు. చర్చిలను విద్యుత్తు తోరణాలతో అలంకరించారు. లూథరన్ చర్చిలో సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

రెంటచింతల : నూతన సంవత్సర ఉత్సవాలు సోమవారం మండలంలో నిర్వహించారు. రెంటచింతలలోని వెంకటేశ్వరస్వామి, చౌడేశ్వరీమాత, శివాలయం పాలువాయి జంక్షన్‌లోని సాయిబాబా, కనక దుర్గామాత, గణపతి, సత్రశాల మల్లయ్యస్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక సుబ్బన్నతోటలో తెల్లవార్లూ అయ్యప్ప స్వామి భజన భక్తిశ్రద్ధలతో చేశారు. పాలువాయి జంక్షన్ గణపతి ఆలయంలో ప్రతి బుధవారం ఉచిత అన్నదానం ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ ధర్మకర్త పాశం లచ్చిరెడ్డి ప్రకటించారు. సత్రశాలలో మల్లయ్య స్వామి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. అన్ని పాఠశాలల్లో నూతన సంవత్సర కేకు కోశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు. అర్ధరాత్రి రెంటచింతలలో యువత నృత్యాలతో సందడి చేశారు. కేకు, ముగ్గుల రంగులు, పండ్లు, పూలు, మద్యం, మాంసం దుకాణాల ముంగిట ప్రజలు బారులు తీరారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం నేతలు పలువురు నేతలు, అధికారులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

కారంపూడి : నూతన సంవత్సర వేడుకలను సోమవారం మండలంలో గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు స్థానిక సెయింట్ జాన్స్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో విద్యార్థులకు న్యూఇయర్ ఫీస్టు నిర్వహించారు. విద్యార్థులకు పలురకాల ఆటల పోటీలు, తినుబండారాల అమ్మకాల ద్వారా వచ్చిన ₹లక్షను గుంటూరు, పొన్నూరులో అనాథల కోసం ఏర్పాటు చేసిన కార్మిల్ నిరాశ్రయుల గృహం ప్రతినిధి బ్రదర్ జాక్‌కు అందజేశారు. ఎంఈవో వీరయ్య చౌదరి నూతన సంవత్సర కేకు కోసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఫాదర్ ఏరువ భరత్‌రెడ్డి, ప్రిన్సిపల్ రేష్మి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

దుర్గి : సంబరాలు మండలంలో పలు గ్రామాల్లో సోమవారం అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా అర్ధరాత్రి 12 నుంచి నూతన సంవత్సం శుభాకాంక్షలు తెలిపేందుకు ఉత్సుకత చూపారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కె. శివన్నారాయణ, దుర్గి, మటుకూరు ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు సాయిప్రసన్న, రమణమూర్తి, మండల విద్యా వనరుల కేంద్రంలో, మండల పరిషత్ పాఠశాలలో మండల విద్యాశాఖాధికారి గాదె రామకృష్ణారావు, పోలీసు స్టేషన్‌లో ఎస్సై బత్తిన సుబ్బానాయుడు కేకులు కోశారు.


కారంపూడి : నృత్యాలు చేస్తున్న విద్యార్థులు


రెంటచింతల : ఫాతిమా పాఠశాలలో నృత్యం


దుర్గి : కస్తూర్బా గాంధీ పాఠశాలలో..


రెంటచింతల : గేయాలాపన


కారంపూడి : రూ.లక్ష చెక్కు అందిస్తున్న ఎంఈవో, ఫాదర్..


ప్రసంగిస్తున్న ఫాదర్ రాయపరెడ్డి..


దుర్గి : ఆరోగ్య కేంద్రంలో

విజేతలకు అభినందనలు


ధ్రువపత్రాలు చూపుతున్న విజేతలు

మిట్టగుడిపాడు (రెంటచింతల), న్యూస్‌టుడే : క్రీడా స్ఫూర్తితో పదిలో ఉత్తీర్ణత సాధించాలని కస్తూర్బా బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయిని అంజనీసుధ కోరారు. సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన క్రీడాకారుల అభినందన సభలో ఆమె పాల్గొన్నారు. పిడుగురాళ్లలో నిర్వహించిన జిల్లాస్థాయి ఆటల పోటీలలో 100 మీటర్ల పరుగులో జె. గౌతమి మూడోస్థానం, జావలిన్‌త్రోలో కె.కీర్తన తృతీయ స్థానం, తాడాటలో షేక్ రజియాబీ రెండో బహుమతి, 800 మీటర్ల పరుగులో ఆర్.నందిని మూడోస్థానం, 1500 మీటర్ల పరుగులో వి.వి.కుమారి తృతీయ స్థానం సాధించినందుకు అభినందించారు. విద్యార్థినులు క్రీడల్లో బహుమతులు సాధించినందుకు రెంటచింతల వ్యాపారి చిట్టిపోలు సుబ్బారావు రూ.2500 విలువ చేస కుక్కర్‌ను పాఠశాలకు విరాళంగా అందజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో పీఈటీ కల్యాణి, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

నా మొక్క.. నాదే బాధ్యత

మాచర్ల, న్యూస్‌టుడే : సహజంగా నూతన సంవత్సరం వేళ ఎవరైనా ఏం చేస్తాం.. పండ్లు, పూలదండలు, గ్రీటింగ్స్, మిఠాయిలు కొంటాం. పట్టణంలోని వాణి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు వినూత్నంగా ఆలోచించారు. వేడుకలకు డబ్బు వృథా చేయకుండా మొక్కల పెంపకానికి ప్రాధాన్యం ఇచ్చారు. ప్రతి విద్యార్థి ఒక మొక్క చొప్పున 70 మంది మొక్కలు కొన్నారు. పూలు, పండ్ల మొక్కలను పాఠశాల ఆవరణలో నాటారు. వాటి సంరక్షణ బాధ్యతను తామే చూసుకుంటామని ప్రకటించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు కేవీ రమణ, అంజనీకుమారి వారి ఆలోచనను అభినందించారు. కాలుష్యం నివారణకు దోహదంపడే పచ్చదనం పెంపునకు ప్రాధాన్యం ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేశారు.

నేతలకు శుభాకాంక్షల వెల్లువ


ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డికి కేకు తినిపిస్తున్న సోదరుడు

మాచర్ల, న్యూస్‌టుడే : నూతన సంవత్సరం సందర్భంగా రాజకీయ పార్టీల నేతలు, వివిధ శాఖల అధికారుల ఇళ్ల వద్ద సందడి నెలకొంది. వైకాపా విప్, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఇంటికి ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు తరలివచ్చారు. ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి భారీ కేకు కోశారు. తెదేపా నియోజకవర్గ బాధ్యుడు కొమ్మారెడ్డి చలమారెడ్డి, ఆయన తనయులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస రెడ్డితో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. తెదేపా నేతలు, కార్యకర్తలు, వివిధశాఖల అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. పురపాలక సంఘ ఛైర్‌పర్సన్ నెల్లూరి మంగమ్మ, ఆమె భర్త డా.పార్వతయ్య, తెదేపా నేతలు యాగంటి మల్లికార్జునరావు, విశ్రాంత ఐజీ సీవీ నరసయ్య ఇళ్ల వద్ద కూడా సందడి కనిపించింది. పూలదండలు తీసుకుని పార్టీల నేతలు బారులు తీరారు. మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ బాధ్యుడు డా.రామచంద్రారెడ్డి, భాజపా నేతల గృహాలకు శుభాకాంక్షలు చెప్పేందుకు ఆయా పార్టీల నేతలు వచ్చారు. పురపాలక సంఘంలో కమిషనర్ గిరికుమార్ నూతన సంవత్సరం వేడుకలు నిర్వహించారు. సిబ్బంది, అధికారులు ఆయనకు శుభాకాంక్షలు చెప్పారు.


ఛైర్‌పర్సన్ మంగమ్మ ఇంట్లో...


కేకు కోస్తున్న తెదేపా నేత చలమారెడ్డి

చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు


లూథరన్ చర్చిలో కేకు కోస్తున్న బిషప్ సువర్ణరావు

మాచర్ల గ్రామీణ, న్యూస్‌టుడే : నూతన సంవత్సర వేడుకలు పట్టణం, మండలంలోని పలు గ్రామాల ప్రజలు ఆనందోత్సాహాల మధ్య సోమవారం ఘనంగా జరిపారు. గతంలో చేసిన పొరపాట్లను సరిదిద్దుకుని నూతన భావాలతో జీవించినపుడే సమాజం గౌరవించేవారిగా ఉన్నత స్థానాలకు ఎదుగుతారని బెరాకా ప్రార్థన మందిర పాస్టర్ బత్తుల టైటస్ బోధించారు. ఆలయంలో జరిగిన నూతన సంవత్సర ప్రత్యేక ప్రార్థనలో ఆయన ప్రసంగించారు. ఆంధ్రా ఇవాంజిలికల్ లూథరన్ చెర్చిలో బిషప్ సువర్ణరావు నూతన సంవత్సర కేకును కోసి పంచారు. తెలుగుబాప్టిస్టు చర్చిలో కోటయ్య, పెంతుకోస్తు చర్చిలో దేవభిక్షం, ఎల్‌ఈఎఫ్ చర్చిలో విజయేంద్రరావు, ఆర్‌సీఎం చెర్చిటో ఫాదర్ పెట్ల మరియదాసు, బేతేలు ప్రార్థనా మందిరంలో జాన్‌వెస్లీ, క్రీస్తుసంఘం చెర్చిల్లో మేడియాకోబు, వేల్పులదానియేలు, సెవెంత్‌డే చర్చిలో పాస్టర్ రమేష్, దైవికకృపా మందిరంలో పాస్టర్ మన్నెయ్య, దహించు అగ్ని మందిరంలో పాస్టర్ లలితాబాయి, క్రీస్తు సువార్త మందిరంలో ఆనందరావు భక్తులకు నూతన సంవత్సర సందేశాన్ని అందించారు.

ఈనాడు దినపత్రిక కావలసిన వారు ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
89780 55644
ఈనాడు టోల్ ఫ్రీ 1800-425-8888
ప్రతిరోజు ఉదయం 9 గం. నుండి సాయంత్రం 5.30 గం.ల వరకు
మీకు ఏ ఖర్చూ లేకుండా మాట్లాడవచ్చు

(Dwaraka) https://t.me/telugudailynews

మాచర్ల

సహాయనిధి చెక్కు పంపిణీ

కారంపూడి, న్యూస్‌టుడే : మండలంలోని చింతపల్లి గ్రామానికి చెందిన బొగ్గారపు వెంకయ్య పక్షవాతానికి గురి కాగా శస్త్రచికిత్స నిమిత్తం ₹ 60 వేలను ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి అందజేశారు. నియోజకవర్గ బాధ్యుడు చిరుమామిళ్ల మధుబాబు సూచన మేరకు వెంకయ్యకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థికసాయం అందింది. సోమవారం ఈ చెక్కును ఆయన కుటుంబ సభ్యులకు మాజీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అంజయ్య, మాజీ వైస్ ఎంపీపీ పంగులూరి పుల్లయ్య అందజేశారు. కోటేశ్వరరావు, వీరయ్య, మస్తాన్‌జాని, రత్తయ్య, సురేష్ పాల్గొన్నారు.



పల్లెల్లో పట్టుకు ఆరాటం

✧ కొనసాగుతున్న వలసలు

✧ తెదేపా, వైకాపా రాజకీయం

మాచర్ల, న్యూస్‌టుడే

శాసనసభ ఎన్నికలకు మరో ఏడాదిపైగా సమయం ఉన్న నేపథ్యంలో అప్పుడే రాజకీయ పార్టీల నేతలు తమ ఆధిపత్యం కోసం పల్లెల్లో పావులు కదుపుతున్నారు. నియోజకవర్గంలో ఈ తీవ్రత ఎక్కువగా ఉంది. ప్రస్తుతం వైకాపాకు చెందిన ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఇక్కడ వరుసగా మూడుసార్లు గెలుపొంది హ్యాట్రిక్ సాధించారు. అయితే వైకాపా ఓటుబ్యాంకుకు గండి కొట్టడం ద్వారా రానున్న ఎన్నికలలో తెదేపా పట్టు సాధించాలని ప్రయత్నాలు చేస్తోంది. ఇందుకు పార్టీ నియోజకవర్గ బాధ్యుడు కొమ్మారెడ్డి చలమారెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ యాగంటి మల్లికార్జునరావుతో కలిపి తెదేపాలోకి వలసలను ప్రోత్సహిస్తున్నారు. ఇంటింటికీ తెదేపాలో భాగంగా ఇలా కదిపిన పావులు పలుచోట్ల విజయవంతం అయ్యాయి. నియోజకవర్గంలోని మాచర్ల, వెల్దుర్తి, దుర్గి, కారంపూడి, రెంటచింతల మండలాల పరిధిలో పలువురు తెదేపాలో చేరారు. 2019 ఎన్నికలను లక్ష్యంగా పెట్టుకుని నేతలు గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు.



ఇటీవల మంత్రుల సమక్షంలో తెదేపాలో చేరిన గొట్టిపాళ్ల కార్యకర్తలు (పాతచిత్రం)



ఎమ్మెల్యే సమక్షంలో గొట్టిపాళ్లకు చెందిన వారు తెదేపా నుంచి వైకాపాలోకి చేరిక (పాతచిత్రం)

నష్టం కలగకుండా..

స్థానికంగా వైకాపా గెలిచినా రాష్ట్రంలో తెదేపా అధికారంలో ఉన్న నేపథ్యంలో వైకాపా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ఎదురీదుతున్నారు. ఈ సమయంలో పార్టీ క్యాడర్ చేజారకుండా జాగ్రత్త పడుతున్నారు. తమ పార్టీ నుంచి తెదేపాలో కొందరు చేరితే.. అదే గ్రామంలో వారి ప్రత్యర్థులను వైకాపాలో చేర్చుకుంటున్నారు. ఇలా తెదేపా, వైకాపా నేతలు ఒకరికొకరు ఓటుబ్యాంకు గండి పెట్టేపనిలో నిమగ్నం అయ్యారు. ఇటీవల వెల్దుర్తి మండలం గొట్టిపాళ్లకు చెందిన పలువురు మంత్రులు పుల్లారావు, నక్కా ఆనందబాబు సమక్షంలో వైకాపా నుంచి తెదేపాలో చేరారు. ఈ గ్రామంలో పట్టు తమదేనని తెదేపా నేతలు పేర్కొన్నారు. అయితే ముచ్చటగా మూడు రోజులు కాకుండానే తెదేపా నుంచి వైకాపాలోకి ఎమ్మెల్యే సమక్షంలో పలువురిని చేర్చుకున్నారు. పార్టీకి ఒకవైపు నష్టం జరుగుతున్నా మరోవైపు దానికి ప్రత్యామ్నాయంపై వైకాపా శ్రేణులు దృష్టి పెడుతున్నాయి. వైకాపా నేతలు తమ ఓటర్లను కాపాడుకుంటూనే చేజారే ఓట్లకు ప్రత్యామ్నాయంగా తెదేపా వారికి గాలం వేస్తున్నారు. నియోజకవర్గంలో ప్రస్తుతం ఎన్నికలు లేకపోయినా ఓటుబ్యాంకు విషయంలో రాజకీయాలు చేస్తున్నారు.

పిల్లల సంరక్షణ కేంద్రానికి రూ.50 వేల వితరణ

మాచర్ల, న్యూస్‌టుడే : పట్టణంలోని శ్రీ స్వామి వివేకానంద పిల్లల సంరక్షణ కేంద్రానికి పట్టణానికి చెందిన మంజుల వెంకటేశ్వర్లు రూ. 50 వేలు వితరణగా అందజేశారు. సోమవారం నూతన సంవత్సర వేడుకలు సంరక్షణ కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన పట్టణ సీఐ సాంబశివరావు చేతుల మీదుగా నగదు నిర్వాహకుడు మెట్టు గోవిందరెడ్డికి నగదు అందజేశారు. ఆయన సేవలను కొనియాడారు.



నగదు అందిస్తున్న దాతలు

నేటి నుంచి జన్మభూమి గ్రామసభలు

కారంపూడి, న్యూస్‌టుడే : మండలంలో 2 నుంచి 11 వరకు ఐదో విడత జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహిస్తున్నారు. మంగళవారం కాచవరం, ఇనపరాజుపల్లెల్లో ఎంపీడీవో, తహశీల్దార్ బృందాలు నిర్వహిస్తాయి. గత జన్మభూమిలో పలు సమస్యల పరిష్కారానికి అర్జీలు అందించిన వారికి రేషన్ కార్డులు, గృహ నిర్మాణ అనుమతులు మంజూరు చేస్తారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించనున్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి గ్రామసభకు హాజరై అధికారులు వినతులు అందజేయాలని అధికారులు సూచించారు.

సాగరమాత ఆలయంలో నూతన సంవత్సర వేడుకలు

విజయపురిసౌత్, న్యూస్‌టుడే : మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే సాగరమాత ఆలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ దేవాలయాల్లో ఒకటైన సాగరమాత ఆలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా చేశారు. విచారణ గురువు హృదయకుమార్ భక్తులకు శుభాకాంక్షలు తెలుపుతూ కేకు కేకు కోసి పంచారు. నూతన సంవత్సరంలో అందరూ బాగుండాలని కాంక్షించారు. భక్తులను ఈ సందర్భంగా దీవించారు.

సాగర్ నీటిమట్టం 543.20 అడుగులు

విజయపురిసౌత్, న్యూస్‌టుడే : నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం సోమవారం 543.20 అడుగులకు చేరింది. ఇది 195.78 టీఎంసీలకు సమానం. సాగర్ కుడి కాలువకు 9748, ఎడమ కాలువకు 6470, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుకు 2045 క్యూసెక్కులు వదులుతున్నారు. శ్రీశైలం నుంచి సాగర్ జలాశయానికి 2711 క్యూసెక్కులు చేరుతున్నాయి. శ్రీశైలం నీటిమట్టం 870.00 అడుగుల వద్ద ఉంది. ఇది 141.66 టీఎంసీలకు సమానం. జూరాల, రోజా జలాశయాల నుంచి శ్రీశైలం జలాశయానికి వచ్చే నీటిచేరిక పూర్తిగా నిలిచింది.

వేడుకగా దైనందిని, కాలమాని ఆవిష్కరణ



కాలమాని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, మండల విద్యాశాఖాధికారి

దుర్గి : జీవితంలో దైనందిని రాయడం క్రమశిక్షణకు మారుపేరని ఎంపీపీ బీమా లక్ష్మీకుమారి అన్నారు. సోమవారం స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో యూటీఎఫ్ నూతన సంవత్సర దైనందిని, కాలమాని ఆవిష్కరణలో ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం నూతన కాలమాని, దైనందిని ఎంపీపీ, మండల విద్యాశాఖాధికారి గాదె రామకృష్ణారావు, బలుసు బ్రహ్మేశ్వరరావు, జి. అనిల్‌రెడ్డి, యూటీఎఫ్ నేతలు వై. ఏడుకొండలు, ఎ. శ్రీనివాసరావు, కె. రాధిక, డేవిడ్, కె. నారాయణ, అమర లింగేశ్వరరావు, డి. మాణిక్యరావు, రాధాకృష్ణమూర్తి ఆవిష్కరించారు.

దుర్గి : రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) 2018 సంవత్సరానికి సంబంధించిన దైనందిని, కాలమానిని సోమవారం స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో తహశీల్దార్ కె. శివన్నారాయణమూర్తి, ఎంపీపీ బీమా లక్ష్మీకుమారి, మండల విద్యాశాఖాధికారి గాదె రామకృష్ణారావు ఆవిష్కరించారు. దైనందిని ప్రతి ఒక్కరూ వినియోగిస్తే మంచి ఉపయోగం ఉంటుందని వారు పేర్కొన్నారు. జీవితంలో దైనందిని రాయడం వల్ల జరిగిన సంఘటనలు గుర్తుకు తెచ్చుకునేందుకు వీలుంటుందని చెప్పారు. కార్యక్రమంలో బలుసు బ్రహ్మేశ్వరరావు, జి. అనిల్‌రెడ్డి, ఎస్టీయూ సంఘం నేతలు జి. అనంతరామయ్య, ఎస్. మస్తాన్‌రావు, యర్రం ఏడుకొండలు, బొమ్ము నాగరాజు, వై. భవాని, హసీనా, అపర్ణ, కోటయ్య, నబీసాహెబ్ పలువురు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

కారంపూడి : ఉపాధ్యాయ సంఘాలలో ఒకటైన ఎస్టీయూ దైనందిని, క్యాలెండర్‌ను సోమవారం స్థానిక విద్యా వనరుల కేంద్రంలో ఎంఈవో వీరయ్య చౌదరి ఆవిష్కరించారు. ఈ మేరకు సంఘ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు బాబూరావు, సురేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ఎస్టీయూ ముందుండి పోరాటాలు చేసిందని చెప్పారు. కార్యక్రమంలో సంఘ జిల్లా గౌరవాధ్యక్షుడు వెంకటకోటయ్య, వసంతకుమార్, సంఘ మండల ప్రతినిధులు పాల్గొన్నారు.

రెంటచింతల : యూటీఎఫ్, ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘాల దైనందిని, కాలమానిని స్థానిక ఎంఈఓ గండ్రకోట వెంకటేశ్వరరావు, రెంటచింతల మాజీ సర్పంచి అల్లం ప్రతాపరెడ్డి వేర్వేరు కార్యక్రమాలలో సోమవారం ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల ఐక్యంగా ఉండి విద్యార్థులకు బోధించాలని వారు కోరారు. కార్యక్రమంలో ఇరు సంఘాల నేతలు ఓర్సు సాగర్‌బాబు, రాజ్‌కుమార్, చిన్నమ్మ, ఎస్. ఆదంమహబూబ్, కె. నాగేశ్వరరావు, లేళ్ల శ్రీనివాసరావుతో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కారంపూడిలో ఎస్టీయూ దైనందిని ఆవిష్కరిస్తున్న ఎంఈవో, సంఘం ప్రతినిధులు

నేటి నుంచి జన్మభూమి- మా ఊరు

మాచర్ల: 5 విడత జన్మభూమి- మా ఊరు కార్యక్రమం మంగళవారం నుంచి మాచర్లలో ప్రారంభం అవుతుందని పురపాలిక కమిషనర్ గిరికుమార్ తెలిపారు. 2వ తేది 1,2,3 వార్డులకు వీరభద్రాపురం ఎంపీపీ పాఠశాల, 3న 4,5,6 వార్డులకు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, 7వ వార్డుకు రోప్‌వే కాలనీ ఎంపీపీ పాఠశాలలో, 8,9 వార్డులకు 4న గౌడ కాలనీ, ఎంపీపీ పాఠశాలలో నిర్వహిస్తారు. 5న 10వ వార్డుకు పురపాలక సంఘ కార్యాలయం, 11, 12వ వార్డుకు ఆర్‌సీఎం పాఠశాల, 6న 13 వార్డుకు జెనిత్ పాఠశాల, 14వ వార్డుకు సరస్వతి శిశుమందిర్, 15వ వార్డుకు శ్రీ చైతన్య టెక్నో పాఠశాల, 7న 16, 17,18 వార్డులకు చర్చి ఎదురు, 8న 19వ వార్డుకు బురుజు కూడలి, 20వ వార్డుకు సాగర్ రోడ్డు ఎంపీపీ పాఠశాల, 21వ వార్డుకు చౌడమ్మ గుడి, 9న 22వ వార్డుకు పోలేరమ్మ గుడి, 23వ వార్డుకు మల్లి సీతారామిరెడ్డి ఇంటి వద్ద, 24వ వార్డుకు పీర్లచావిడి వద్ద గ్రామసభలు ఉంటాయి. 10న 25,26,27 వార్డులకు షాదీఖానా వద్ద, 28వ వార్డుకు హరిజనవాడ, ఎంపీపీ పాఠశాల, 29వ వార్డుకు అజాద్‌నగర్ ఎంపీపీ పాఠశాల వద్ద ఉంటాయి. నిర్ణయించిన షెడ్యులు ప్రకారం ఆయా వార్డుల వారు సభలకు హాజరు కావాలని ఆయన కోరారు.

సంప్రదాయాలు గుర్తు చేసేవే ముగ్గుల పోటీలు

దుర్గి, న్యూస్‌టుడే : సంప్రదాయాలను గుర్తుకు చేసేవే ముగ్గుల పోటీలు అని తహశీల్దార్ కె. శివన్నారాయణమూర్తి అన్నారు. సోమవారం స్థానిక సత్య సాయి కల్యాణ మండపంలో నిర్వహిస్తున్న జాతీయ నారాయణసేవ అన్నదాన పథకం 8వ వార్షికోత్సవం పురస్కరించుకుని సంతూర్ సోప్సు, శ్రీనిధి ఎంటర్‌ప్రైజస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సంప్రదాయ పద్ధతులను మహిళల్లో వెలికి తీసేందుకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు. అనంతరం పోటీల్లో విజేతలను కమిటీ వారు ప్రకటించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను బీమా స్వప్న, పల్చూరి శ్యామల, దార్ల శివపార్వతి సాధించారు. ఎంపీపీ బీమా లక్ష్మీకుమారి, శ్రీనిధి యజమానులు ఏచూరి రమేష్‌బాబు, శ్రీరాం వరప్రసాదు, అనంతరామయ్య, కటకం గోపాలు, కొండలు, శివరామయ్య, రంగయ్య, పలుచూరి సుబ్బారావు, పలుచూరి నాగేశ్వరరావు పర్యవేక్షించారు. న్యాయనిర్ణేతలుగా పి. పద్మ, వై. శాంతి వ్యవహరించారు.



పోటీలో మహిళలు

(Dwaraka) https://t.me/telugudailynews

CLASSIFIEDS

BUSINESS SERVICES

BUSINESS OFFER

ప్లాస్టిక్ ఇంజక్షన్ మౌల్డింగ్ మేన్యువల్ మెషిన్లు. రా మెటీరియల్ సప్లై చేసి తయారైన ప్రొడక్ట్ కొంటాం, 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్, నె॥ 20 వేలు పైగా ఆదాయం. (నో ఛార్జెస్), R.J. ఎం॥పై॥ - 82978 57211.

థర్మాకోల్ & పేపర్‌ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారీ మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్, (నో ఛార్జెస్). స్కై ఇంజినీరింగ్, విజయవాడ - 88972 67259.

EDUCATION

శ్రీ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ ఫైర్ & సేఫ్టీ, ల్యాండ్ సర్వే, JCB, ప్రొక్లెయిన్, క్రేన్, ఫోర్క్ లిఫ్ట్, వెల్డింగ్, A/C మెకానిక్, ఆపరేటర్ ట్రైనింగ్స్. కోర్సు తర్వాత జాబ్ లభించును. హాస్టల్, ఫుడ్స్ కలదు. రైల్వేస్టేషన్ రోడ్, ఆంధ్రాబ్యాంక్ ATM పైన రాజమండ్రి. ✆ 99668 41177.

SPOKEN ENGLISH

ఛాలెంజ్ ఇంగ్లీషు 50 గళ్ళలో 50 రోజులలో మాట్లాడు రేపటి నుండి 5 రోజులు ఫ్రీ క్లాసులకు హాజరుకండి. ప్రామాణిక 7/1 అరండల్‌పేట, గుంటూరు. ✆ 94405 39029.

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర॥ 79953 92747, 96030 55647.

DENTAL

గుంటూరులో ప్రముఖ డెంటల్ క్లినిక్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన డెంటల్ అసిస్టెంట్ కావలెను. Cont: 99166 63228.

WEIGHT LOSS CENTERS

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. Ph: 9652980056

MARRIAGE SERVICES

ఆర్యవైశ్య 29 సం॥/ 5.5/ B.Com./ ప్రయివేట్ జాబ్ నెలకు 20 వేలకు పైగా జీతం. ఆస్తి కోటి రూ. పైన ఉంది. ఎరుపు, ఉద్యోగం తిరుపతిలో. సొంత ఊరు గుంటూరు జిల్లా. డిగ్రీ, వైశ్య యువతులు సంప్ర॥ S.V. మ్యారేజి లింక్స్, తిరుపతి. ✆ 83318 57429, 73305 41676 (W)/ 0877- 2222365.

PEOPLE CARE

OLD AGE HOME

అనురాగ్ ఓల్డేజి హోమ్ & కేర్ సెంటర్ పట్టాభిపురం, గుంటూరు వృద్ధులను, మంచంపై ఉన్న వృద్ధులను చేర్చుకోబడును. వివరాలకు ✆ 90590 36856

విజయ్ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/ అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99121 73322, 99124 53322.

REAL ESTATE

FLAT FOR SALE

గుంటూరు శ్యామలానగర్‌లో Park Ville Projects వారి లక్ష్మీనిలయం అపార్ట్‌మెంట్ నందు 2 & 3 BHK గ్రేటెడ్ కమ్యూనిటీలో 120 ఫ్లాట్స్ కలవు. ✆ 99633 88996.

LAND FOR SALE

ప్రకాశం జిల్లా ఒంగోలు - నంద్యాల రోడ్‌లో ఒంగోలుకు 62 k.m, దొనకొండకు 34 k.m దూరంలో ఉద్యానవన పంటలను సేంద్రీ - సహజ పద్ధతిలో సాగుచేయుటకు అనువుగా తయారు చేసి, గోవులను, కషాయములకు కావలసిన మొక్కలను పెంచుతూ 10 బోర్లు కల్గిన ఏక ప్రదేశముగానున్న 50 ఎకరాల భూమి అమ్మకంనకు కలదు. ✆ 9949163768.

PLOT FOR SALE

రాజధానికి అత్యంత దగ్గరలో ఉత్తరవాహినిగా ప్రవహిస్తున్న కృష్ణా నదికి, వైకుంఠపురం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయానికి అత్యంత సమీపంలో అమరావతి నుండి విజయవాడ వెళ్ళు మెయిన్ రోడ్‌ను ఆనుకొని పెద మద్దూరులో అత్యంత విలువైన ఓపెన్ ప్లాట్స్ చ.గ కేవలం రూ 4500/- మాత్రమే. సంప్ర: 99599 53069.

WANTED

Sports Academy నిమిత్తము పలకలూరు రోడ్డు, రింగురోడ్డు, అమరావతి రోడ్డు పరిసర ప్రాంతములో 4ఎకరములు లీజుకు కావలెను. ✆ 91007 71634, 99485 25695.

గోరంట్ల మరియు ఇన్నర్ రింగ్ రోడ్డు ఏరియాల్లో రేకుల షెడ్ 25 లక్షలలోపు గల పాత ఇల్లు, పక్కా రిజిస్ట్రేషన్ గలవి అమ్మదలచిన వారు సంప్ర॥ 70757 55859.

TO-LET

Tenali Rl Peta 2BHK First Floor, SIngle Bed Room Ground Floor. Individual House for Rent. Near TDP Office. ✆ 94902 72349.

విద్యానగర్ 3/8లైన్ నేతాజి రోడ్ ఇండిపెండెంట్ హౌస్ 3BHK అద్దెకు ఇవ్వబడును. ✆ 94916 69641.

గుంటూరు విద్యానగర్ 3/1 దీపికా నిలయం డోర్‌నెం. 4-5-27/6 ఇండిపెండెంట్ హౌస్ అప్‌స్టేర్ డబుల్ బెడ్‌రూం అద్దెకు ఇవ్వబడును. అన్ని వసతులు కలవు. ✆ 94410 77420.

Rs. 370/- + GST 5%
is all you pay for your
Powerful 5 Line
Classified Ad
(3Ads Package Rs. 930/- + GST 5%)

JOBS

Wanted Male Store Keeper Qualification B.Com with MS-Office Knowledges Age below 45 Place of work Palakalur Salary 10000/-. Master Minds 3/11, Brodipeta, Guntur. Cell: 89784 80429.

Wanted Male Hr Executive Qualification MBA(HR)/ MHRM or any Qualification with Relivent Experience MS Office Knowledge is must. Working Place Guntur. Salary will be Good. Master Minds 3/11, Brodipeta, Guntur. Cell: 89784 80429.

Wanted Receptionist & Steno for Office work Knowledge in M.S.Office is Required. Contact. 92464 81556.

Wanted IT Trainees, Data Analysts for Software Co. Qlf: Degree with Comp. Training will be given, Not a Consultancy. Ph: 77994 20765.

హైద్రాబాద్‌లో 5 స్టార్ హోటల్స్‌కి సర్వీస్ బాయ్స్, హెల్పర్స్, సె॥గార్డ్స్ కావలెను. జీతం: 13200-15000. రూం+ భోజనం ఫ్రీ. ✆ 9550284808, 9885311366

సువర్ణకుటీర్ డవలపర్స్ బ్రైలి నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, మేనేజర్స్ కావలెను. అర్హత: 7th-డిగ్రీ. జీతం: 7,000-22,000 (9/3 అరండల్‌పేట) 87123 77377, 83330 00222.

ప్రముఖ హోర్డింగ్ సంస్థకు ఆయా జిల్లాలలో వర్క్ సూపర్ వైజర్లు కావలెను. (ఇంటర్/ITI Civil). అనుభవము బట్టి జీతము. ✆ 99634 71011. మెయిల్: kalyaniadsresumes.1986@gmail.com

గుంటూరు ప్రముఖ సంస్థలో పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జి కలిగిన రిసెప్షనిస్ట్, టెలీకాలర్ మరియు అనుభవం కలిగిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 94907 89174, 93980 65629.

ఐనవోలు, పుల్లడిగుంట, గుంటూరు నందు 12 గం॥డ్యూటీ చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ జీ: 10 వేలు, సూపర్ వైజర్స్ జీ: 12 వేలు ESI, PF అదనం. అ: 10 లేదా ఇంటర్. ✆ 99515 99512/13.

గుంటూరు నల్లపాడు రోడ్డులో ఐరన్ షాపులో పనిచేయుటకు అనుభవం గల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ & వంటవచ్చిన భార్యభర్తలు గల వాచ్‌మెన్ & సీనియర్ కార్ డ్రైవర్ కావలెను. వసతి సౌకర్యం. ✆ 81255 52525.

గుంటూరు టౌన్ లారీ ట్రాన్స్‌పోర్టు ఆఫీసులో సా॥ 5 - రా॥ 12 గం॥ వరకు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ✆ 94901 21790.

శ్రీ మణికంఠ ఇండస్ట్రీస్‌లో కొరల్ డ్రా, DTP వర్క్‌లో అనుభవం గలవారు కావలెను. Sal: 10,000/- 86086 21520.

ఖాదీ గ్రామోద్యోగ్ (KVIC, Govt. of India) ఆధ్వర్యంలో పని చేయుటకు సేల్స్ ఆఫీసర్స్ మరియు ఏజెన్సీ నిర్వహించు నైపుణ్యం కలిగిన వ్యక్తులు కావలెను. ✆ 95335 55588

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం.లు వృద్ధులకు సేవచేయడాన్కి, పిల్లలను చూస్కోవడాన్కి 100 మంది ఆడ/ మగవారు కావలెను. జీతం:10 వేలు. భోజనం+వసతి ఫ్రీ. ✆ 7032025222

Gunturలో Master Minds విద్యాసంస్థ నందు పనిచేయుటకు Male Marketing Executives కావలెను. Working Period Jan-18 to June-2018, Qualification Inter/ Degree, Two Wheeler Must. Salary 10000/- to 12000/-+ Petrol Allowance. Cell. 91107 76118.

గుంటూరులోని Master Minds హాస్టల్స్ నందు పనిచేయుటకు Male Hostel Incharges మరియు Asst Hostel Incharges కావలెను. Salary మరియు Food and Accomidation కల్పించబడును. Master Minds 3/11, Brodipeta, Guntur. Cell: 89784 80429.

Night Driverలు కావలెను. మరియు కార్పెంటర్‌లు కావలెను. Master Minds 3/11, Brodipeta, Guntur. Cell: 70131 39681.

గుంటూరులోని Master Minds నందు పనిచేయుటకు స్త్రీ అభ్యర్థులు కావలెను. Qualification: 10th/ Inter/Degree. Age: 22 Plus Salary మరియు Food and Accomidation కల్పించబడును Residentialగా ఉండవలెను. Master Minds 3/11, Brodipeta, Guntur. Cell: 92487 33329.

గుంటూరు నవభారత్‌నగర్ గ్రాయతిబోటిక్ నందు పనిచేయుటకు అనుభవం కల్గిన సేల్స్‌గర్ల్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 95058 77888.

ప్రముఖ చిట్‌ఫండ్ కంపెనీ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన ఆఫీస్ స్టాఫ్, BDMS, మార్కెటింగ్ అసిస్టెంట్స్ కావలెను. Ph No: 91333 20420, నరసరావుపేట ఇంటర్వ్యూ తేది: 3-1-18.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో
మీ అవసరాలు తీర్చే
ఏకైక మార్గం..
ఈనాడు లో
ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541
9849910581

సత్తెనపల్లిని ఆదర్శంగా నిలుపుదాం

సభాపతి కోడెల శివప్రసాదరావు



కేకు కోస్తున్న సభాపతి డాక్టర్ కోడెల

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : అన్ని రంగాల్లో దేశానికి సత్తెనపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలిపేందుకు నూతన సంవత్సరంలో కంకణం కట్టుకుని పనిచేద్దామని శాసనసభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన మాట్లాడారు. గడచిన మూడున్నరేళ్లలో రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేయడంతోపాటు దేశం మెచ్చే సామాజిక కార్యక్రమాల్ని చేపట్టామన్నారు. ఇటీవల రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ రాజధాని పర్యటనకు వచ్చిన సమయంలో సత్తెనపల్లిలో యజ్ఞంలా చేపట్టిన వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం విషయం తెలుసుకుని ఆశ్చర్యపోయారన్నారు. స్వచ్ఛత, స్వర్గపురి, నీరు-చెట్టు, భూగర్భ జలాల పరిరక్షణకు ప్రజలందరి సహకారంతో చేసిన కృషికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు లభించిందన్నారు.

అపోహను తొలగించాం: గతంలో ఇక్కడ గెలిచిన ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండరన్న భావన ప్రజల్లో ఉండేదని, నేడు దాన్ని పూర్తిగా తొలగించామన్నారు. వారంలో ఐదు రోజులు ప్రజలకు అందుబాటులో ఉండటంతోపాటు గడచిన మూడున్నరేళ్లలో ఒక్కో గ్రామానికి పది నుంచి 30 సార్లు పర్యటించి అక్కడి సమస్యల్ని పరిష్కరించామన్నారు. స్వర్గపురి కార్యక్రమానికి వైకాపాకు చెందిన నేతలు కూడా సహకరించే పరిస్థితిని తెచ్చామన్నారు. చిన్నపాటి ఆందోళన కూడా లేకుండా ప్రధాన రహదారిని విస్తరించడం తన జీవితంలో మరచిపోలేనిదని దీనికి స్వచ్ఛందంగా సహకరించిన వ్యాపారులను అన్నివిధాలా ఆదుకునే బాధ్యత తనకు ఉందన్నారు. తొలుత నూతన సంవత్సర కేకును కోసి పార్టీ శ్రేణులు, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. డ్వామా పీడీ పి.శ్రీనివాస్, డీఎఫ్ఓ మోహనరావు, డీఎస్పీ కాలేషావలి, సీఐలు సభాపతిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. తెదేపా నేత డాక్టర్ కోడెల శివరాం, పురపాలక సంఘం ఛైర్మన్ యెల్లినేడి రామస్వామి, ఎంపీపీలు బొర్రా కోటేశ్వరరావు, నర్రా సంధ్యారాణి, తోట లక్ష్మీ, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు గద్దె అనురాధ, తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమానికి హాజరైన తెదేపా నేతలు

పేద విద్యార్థులకు చేయూత అభినందనీయం



డైరీని ఆవిష్కరిస్తున్న మన్నవ సుబ్బారావు, సంఘ నేతలు

పట్టాభిపురం(గుంటూరు), న్యూస్‌టుడే: కులమతాలకు అతీతంగా పేద విద్యార్థులకు చేయూత అందించేందుకు ముందుకురావడం అభినందనీయమని మిర్చియార్డు ఛైర్మన్ మన్నవ సుబ్బారావు పేర్కొన్నారు. పేద విద్యార్థుల చదువులు ఆర్థిక స్థోమత లేక మధ్యలో ఆగిపోరాదనే ఉద్దేశంతో స్వచ్ఛంద సేవా సంస్థను ఏర్పాటుచేసిన కాకతీయ మిర్చి సంక్షేమ సంఘ నాయకులను అభినందించారు. పట్టాభిపురంలోని ఎస్.గ్రాండ్ హోటల్‌లో నూతన సంవత్సరం డైరీని ఆయన సోమవారం ఆవిష్కరించారు. మన్నవ మాట్లాడుతూ ఎంతో మంది విద్యార్థుల చదువులు పేదరికం కారణంగా మధ్యలో ఆగిపోతున్నాయన్నారు. అటువంటి వారిని కులమతాలకు అతీతంగా ఆదుకునేందుకు స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇంటర్మీడియట్ నుంచి డిగ్రీ చదువుకునే విద్యార్థుల్లో అయిదుగురికి ఏటా ఆర్థిక సహాయం చేసేందుకు కాకతీయ మిర్చి సంక్షేమ సంఘ నాయకులు ముందుకు వచ్చారన్నారు. సంఘ నాయకులు ధనేకుల సాంబశివరావు, కనకమేడల వేణుగోపాలరావు, యెలినీడి శ్రీనివాసరావులు మాట్లాడుతూ అయిదుగురు విద్యార్థుల చదువులకయ్యే ఖర్చును సంఘం భరిస్తుందని తెలిపారు. అదేవిధంగా సామాజిక కార్యక్రమాల్లో భాగంగా శివారు ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు, క్రీడల్లో ప్రతిభ కనపరిచిన క్రీడాకారులను ప్రోత్సహిస్తామని వివరించారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు కర్లపూడి వెంకటేశ్వరరావు, యలమంచలి పుల్లారావు, సునీల్, శ్రీనివాసరావు, కృష్ణారావు, రామారావు, లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

రాష్ట్ర ఐక్య వేదిక అధ్యక్షుడు పాతపాటి

నారాయణపురం (దాచేపల్లి), న్యూస్‌టుడే : రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని రాష్ట్ర రజక సంఘాల ఐక్య వేదిక అధ్యక్షుడు పాతపాటి అంజిబాబు ప్రభుత్వాన్ని కోరారు. రజకుల ఆత్మగౌరవయాత్రలో భాగంగా ఆయన సోమవారం రాత్రి దాచేపల్లి వచ్చారు. ఈ సందర్భంగా స్థానిక నారాయణపురం బంగ్లాలో విలేకర్లతో మాట్లాడారు. రజకుల వృత్తి చెరువులు, కుంటలు, దోబీఘాట్ల ఆక్రమణలను అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని విన్నవించారు. రజక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలని కోరారు. బ్యాంకుల గ్యారంటీ లేకుండా నేరుగా రుణాలు ఇవ్వాలని, జిల్లాల వారీగా సంక్షేమ సంఘాలను నియమించి కలెక్టర్ అధ్యక్షతన సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇస్త్రీ పెట్టెపై ఆధారపడి జీవించే కార్మికులకు చౌక ధరల దుకాణాల ద్వారా బొగ్గును పూర్తి రాయితీపై అందించాలని చెప్పారు. గీత, చేనేత కార్మికుల తరహాలోనే 50 ఏళ్లకే పింఛను ఇవ్వాలని, రజక వృత్తిని కార్మిక చట్టం పరిధిలోకి తీసుకు రావాలని కోరారు. అనంతరం నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఆయన చేతుల మీదుగా కేకు కోసి పంచారు. నేతలు కంభంపాటి కోటేశ్వరరావు, మల్లికార్జునరావు, మాదారపు అనిల్‌కుమార్, అశోక్‌కుమార్, కోటిపల్లి రవితేజ, బండి గోపి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అంజిబాబు

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 91, రిటైల్ ధర - 106, చికెన్ విత్ స్కిన్ - 148, చికెన్ స్కిన్‌లెస్ - 175.

కృష్ణా జిల్లాలో: బ్రాయిలర్ ఫారం ధర - 91, రిటైల్ ధర -106, చికెన్ విత్ స్కిన్ -148, చికెన్ స్కిన్‌లెస్ - 175.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం ధర -94, 102, 113, చికెన్ విత్ స్కిన్- 182, చికెన్ స్కిన్‌లెస్- 192.

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.72 పై॥.

★ నెక్ విజయవాడ ఆఫీస్: Ph: 0866 - 6582559.

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

నేరం తగ్గాలి.. భద్రత పెరగాలి



2017 చరిత్ర పుటల్లోకి వెళ్లిపోయింది. ఆ ఏడాదిలో బాపట్ల సబ్ డివిజన్ పరిధిలో కొంతమేర నేరాలు తగ్గినా బాలికల అపహరణ, అత్యాచారాల కేసులు మాత్రం ఆందోళన పుట్టించాయి. ఈ ఏడాది శాంతిభద్రతలు మరింత మెరుగవ్వాలని.. పోలీసులు అందుకు గట్టి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, బాపట్ల

- **గతేడాది ఆందోళన కలిగించిన అపహరణ, అత్యాచారం, మోసాల కేసులు**
- **22 శాతం తగ్గాయంటున్న పోలీసు శాఖ**
- **బాపట్ల సబ్‌డివిజన్ పరిధిలో పరిస్థితి ఇదీ**

గతేడాది భట్టిప్రోలులో కొల్లురుకు చెందిన బాలికను ఆటో డ్రైవర్ నాగరాజు ఆపహరించిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. కేసు నమోదైన 70 రోజుల తర్వాత జమ్మూ, కశ్మీర్ సరిహద్దుల్లో బాలికను పోలీసులు గుర్తించి సంరక్షణలోకి తీసుకొని తల్లిదండ్రులకు అప్పగించారు. హత్య కేసులు వెంటనే ఛేదించారు. పోలీసు రికార్డుల ప్రకారం 2016లో మొత్తం 1355 కేసులు నమోదుకాగా 2017లో 1058 నమోదయ్యాయి. మొత్తమ్మీద 22 శాతం నేరాలు తగ్గాయి. బాపట్ల సబ్ డివిజన్ డెల్టా, తీర ప్రాంతంలో విస్తరించి కీలకమైన ప్రాంతంగా ఉంది. బాపట్ల, రేపల్లె నియోజకవర్గాలు పూర్తిగా, పొన్నూరు, ప్రత్తిపాడు, వేమూరు నియోజకవర్గాల్లో కొంతప్రాంతం దీని పరిధిలో ఉంది. బాపట్ల, రేపల్లె, పొన్నూరు ప్రధాన పట్టణాలు. ఇక్కడ నేరాల రేటు పరిశీలిస్తే 2016తో పోలిస్తే 2017లో ఐదు శాతం మేర తగ్గాయి. 216 జాతీయ రహదారి, జీబీసీ రహదారి, బాపట్ల-పెదనందిపాడు ఆర్ అంబీ రహదారుల్లో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. అధిక లోడు, నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతున్న వారిపై నమోదు చేసిన కేసుల సంఖ్య బాగా పెరిగింది. వరకట్న హత్య కేసులు మూడు నమోదయ్యాయి. నగరం మండలం ఈదుపల్లిలో వేధింపులకు గురి చేస్తున్నాడని సొంత అన్న పిట్టు రామస్వామిరెడ్డిని తమ్ముడు మోహనరెడ్డి, తల్లి వెంకటేశ్వరమ్మ కలిసి హతమార్చిన ఘటన సంచలనం కలిగించింది.

గత రెండేళ్లలో డివిజన్‌లో నమోదైన కేసుల సంఖ్య ఇలా..

నేరాలు	2016	2017
ఆస్తి నేరాలు	129	137
హత్యలు	21	17
అపహరణలు	06	17
అత్యాచార ఘటనలు	19	28
దాడులు	332	340
గృహహింస	94	103
రోడ్డు ప్రమాదాలు	301	253
వరకట్న హత్యలు	02	03
మహిళలపై దాడులు, అసభ్య ప్రవర్తన	94	95
జూదం	498	732
కోళ్ల పందేలు	169	302
ఎంవీ యాక్ట్	32,005	21,214
మద్యం తాగి వాహనాలు నడిపిన కేసులు	158	372

15 శాతం తగ్గిన రికవరీ..


ఏడాది మొత్తం 137 ఆస్తి నేరాలు నమోదు కాగా 53 కేసులు పరిష్కరించారు. రూ. 81.04 లక్షల విలువైన వస్తువులు చోరీకి గురికాగా కేవలం రూ. 31.94 లక్షలను (39 శాతం) మాత్రమే రికవరీ చేయగలిగారు. గతంతో పోల్చుకుంటే రికవరీ శాతం 15 తగ్గింది. 17 హత్య కేసుల్లో 14 కేసుల దర్యాప్తు పూర్తి చేసి నిందితులను అరెస్టు చేసి కోర్టు ముందు హాజరుపరచారు. రోడ్డు ప్రమాదాల్లో 108 మంది మరణించగా, 145 మంది తీవ్రంగా గాయపడ్డారు. రోడ్డు ప్రమాదాల్లో హోంగార్డులు సుబ్బారెడ్డి, సాంబశివారెడ్డి మృతి చెందారు. అక్టోబరు 23న గూడవల్లి సమీపంలో పాంచాళవరం రోడ్డు సమీపంలో నవంబరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మహిళా కూలీలు భానువిజయ, శోభారాణి దుర్మరణం పాలయ్యారు. వాహనాలను నిర్లక్ష్యంగా నడపం వల్లే ప్రమాద ఘటనలు ఎక్కువగా చోటు చేసుకొంటున్నాయి. 2016 కన్నా ఆత్మహత్యాయత్నాలు, ఆత్మహత్యలు ఎక్కువగా జరిగాయి.



ర్యాప్ నిందితుల అరెస్టును చూపుతున్న డీఎస్పీ(పాతచిత్రం)

జోరుగా గుట్కా విక్రయాలు

మహిళలపై దాడులు పెరిగాయి. గృహహింస నేరాలు, దొమ్మీలు ఎక్కువయ్యాయి. బాలికలను అపహరించడం, అత్యాచారం చేయటం వంటి నేరాలు పెరగటం ఆందోళనకరమైన విషయం. అయితే, ఈ కేసుల్లో 99 శాతం మంది నిందితులను పోలీసులు అరెస్టు చేసి కటకటాల వెనక్కి పంపించారు. పొన్నూరు ప్రాంతంలో మట్కా ఎక్కువగా జరుగుతోంది. నిషేధిత గుట్కా వ్యాపారం జోరుగా సాగుతోంది. పోలీసులు అడపాదడపా దాడులు చేసి గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని విక్రయిస్తున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. క్రికెట్ బెట్టింగ్ కేసులు అధికారికంగా మూడు మాత్రమే నమోదైనా అనధికారంగా పెద్ద ఎత్తున బెట్టింగ్ జరుగుతోంది.



గత ఏడాది జరిగిన రోడ్డు ప్రమాద దృశ్యాలు (దాచిన చిత్రాలు)

సత్ఫలితాలనిస్తున్న ఎల్‌హెచ్‌ఎంఎస్..

2017లో తాగి నడిపిన వారికి ఎక్కువగా శిక్షలు పడటం విశేషం. రూ. 7.44 లక్షల జరిమానా వసూలు చేశారు. చోరీల నివారణకు లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్(ఎల్‌హెచ్‌ఎంఎస్) విధానం కొత్తగా ప్రవేశపెట్టారు. ఇప్పటివరకు 382 గృహాలను ఈ యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొన్నారు. ఊరికి వెళ్తున్న సమయంలో ఇంట్లో ఎవరూ లేని సందర్భంలో చోరీల నివారణకు పోలీసులు సీసీ కెమేరాలు అమర్చుతున్నారు. సూర్యలంకలో కార్తీక మాసం సందర్భంగా లక్షల మంది భక్తులు తరలివచ్చినా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసుశాఖ చేపట్టిన చర్యలు, బందోబస్తు విజయవంతం అయ్యాయి.

విజయాలు ఇవీ..

వివాహేతర సంబంధం నేపథ్యంలో అక్టోబరు 19న కర్లపాలెంలో జరిగిన పార్సిల్ బాంబు పేలుడు ఘటనను పోలీసులు ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని 24 గంటల్లో ఛేదించి ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. మోటారు వాహనాల దొంగల ముఠాను అరెస్టు చేసి రూ. 4.50 లక్షల విలువైన 9 మోటారు సైకిళ్లు, ఓ ఆటోను చందోలు పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. వెదుళ్లపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో కడప వ్యాపారులకు తక్కువ ధరకు బంగారం విక్రయిస్తామని నమ్మించి మోసం చేసిన ర్యాప్ కేసులో ఏడుగురు నిందితులను అరెస్టు చేసి రూ. 7.60 లక్షలు స్వాధీనం చేసుకోవటం పోలీసులు సాధించిన విజయాలకు కొన్ని ఉదాహరణలుగా నిలిచాయి.

కొత్త ఏడాదిలో అత్యాధునిక క్యాన్సర్ వార్డు

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: సర్వజనాసుపత్రిలో నూతన సంవత్సర కానుకగా అత్యాధునిక క్యాన్సర్ విభాగం రానున్నట్లు సూపరింటెండెంట్ రాజునాయుడు తెలిపారు. గుంటూరు సర్వజనాసుపత్రిలోని రేడియోథెరపీ విభాగంలో సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రాజునాయుడు మాట్లాడుతూ నాట్కో ట్రస్టు సాయంతో నిర్మిస్తున్న వార్డు నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని మెడికల్ అంకాలజీ, సర్జికల్ అంకాలజీ, న్యూక్లియర్ మెడిసిన్ వంటి విభాగాలకు అవసరమైన మేర 100 పడకలతో వార్డును ఏర్పాటు చేస్తున్నారన్నారు. నూతనంగా నిర్మిస్తున్న వార్డులో అత్యంత ఆధునికమైన లీనియర్ యాక్సిలేటర్ యంత్రాన్ని రూ. 12.5 కోట్లతో కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే అనుమతి మంజూరు చేసిందన్నారు. ఈ యంత్రం సాయంతో ఆరోగ్యవంతమైన కణాలు అంతగా ప్రభావితం కాకుండా కేవలం క్యాన్సర్ కణాలనే గురి చూసుకుని కచ్చితంగా వాటిపైనే తీవ్రమైన రేడియేషన్‌తో దాడి చేయవచ్చన్నారు. దీనివల్ల రోగులకు మేలు జరగడమే గాకుండా, నూతనంగా పీజీ వైద్య విద్య కోర్సు ప్రారంభించడానికి అనుమతి సాధించవచ్చన్నారు. అంతకుముందు కేక్‌ను కోసి అందరికీ పంపిణీ చేశారు. అదేవిధంగా వివిధ విభాగాల బోధన నిపుణులు, సిబ్బంది సూపరింటెండెంట్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆచార్యులు ఏడుకొండలరావు, పార్వతీశం, సహాయ ఆచార్యులు సతీష్, కిశోర్, డిప్యూటీ ఆర్‌ఎంవో ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



కేక్ కోస్తున్న సూపరింటెండెంట్ రాజునాయుడు

ఆర్‌బీఐ లక్ష్యాల సాధనలో ప్రథమస్థానం

- 2017లో రైతులకు రూ.200 కోట్ల పంట రుణాల పంపిణీ
- జీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ ముమ్మనేని వెంకటసుబ్బయ్య

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఆర్‌బీఐ లక్ష్యాలకు అనుగుణంగా నిరర్థక ఆస్తులు తగ్గించటం (ఎన్‌పీఏ), నికర లాభం పెంచటం, కాపిటల్ రిస్క్ ఎడిస్కసేరేషియా (సీఆర్ఏ) లక్ష్యాలను అధిగమించి రాష్ట్రంలోని 13 జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల్లో గుంటూరు డీసీసీబీ ప్రథమ స్థానంలో నిలిచిందని ఆ బ్యాంకు జిల్లా ఛైర్మన్ ముమ్మనేని వెంకటసుబ్బయ్య తెలిపారు. గుంటూరు నగరం బ్రాడీపేటలోని బ్యాంకు పరిపాలన భవన్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో డిసెంబరు 31వ తేదీ నాటికి ఎన్‌పీఏ కేవలం ఒక శాతం లోపే ఉండటంతో పాటు నికర లాభం రూ. 4.50 కోట్లు సాధించటం, సీఆర్ఏ 14 శాతం మాత్రమే ఉందన్నారు. 13 డీసీసీబీల్లో గుంటూరు డీసీసీబీ ఆర్‌బీఐ లక్ష్యాలను సాధించి ప్రథమ స్థానంలో నిలిచేందుకు పాలకవర్గం సభ్యులు, అధికారులు, ఉద్యోగులు, రైతులు సహకరించారని కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు ఖరీఫ్, రబీ సీజన్లలో లక్ష్యానికి మించి అదనంగా రూ. 95 కోట్లు, వ్యవసాయ ఖర్చులకు రూ. 75 కోట్లు, పురపాలక సంఘాలు, సీఆర్‌డీఏ పరిధిలో స్థిరాస్తి అభివృద్ధి కోసం రూ. 28 కోట్ల రుణాలను పంపిణీ చేశామన్నారు. వాణిజ్య పంటలు పండించే రైతులకు సెక్టార్ ఓవర్ డ్రాఫ్ట్‌లో రూ. 14 కోట్లు, వ్యవసాయేతర గోదాముల నిర్మాణాలకు రూ. 64 కోట్లు, బంగారు ఆభరణాలపై రూ. 34 కోట్ల రుణాలు, 44 మంది విద్యార్థులకు రూ. 6.50 కోట్ల విద్యా రుణాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో నిరుపేదలకు రూ. 2.40 కోట్లు, గొర్రెల కాపరులకు రూ. 3.50 కోట్ల రుణాలను అందజేశామని వెల్లడించారు. 2017-18 ఆర్థిక సంవత్సరం మార్చి 31వ తేదీతో ముగిసే నాటికి పూర్తి స్థాయిలో రైతులకు రుణాలను పంపిణీ చేస్తామన్నారు. తమ పాలకవర్గం బాధ్యతలు చేపట్టే నాటికి రూ. 950 కోట్ల రుణాలు ఉండగా ప్రస్తుతం రూ. 1600 కోట్ల టర్నోవరుకు చేరిందని వివరించారు. జిల్లాలో రైతులు, సన్న, చిన్నకారు రైతుల అభివృద్ధే లక్ష్యంగా పాలకవర్గం పని చేస్తుందని చెప్పారు. సమావేశంలో పాలకవర్గ సభ్యుడు వలరాజు, జీడీసీసీబీ సీఈవో సుబ్రహ్మణ్యేశ్వరావు పాల్గొన్నారు. నూతన సంవత్సరం 2018ని పురస్కరించుకుని సీఈవో, బ్యాంకు అధికారులు, ఉద్యోగులు ఛైర్మన్ వెంకటసుబ్బయ్యను కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.



మాట్లాడుతున్న ముమ్మనేని వెంకటసుబ్బయ్య

Office of the Commissioner and Director of Agricultural Marketing
Government of Andhra Pradesh, Guntur, Amaravati
E-PROCUREMENT TENDER NOTICE
E-procurement T.No.SE(AM)/AP/GNT/Ep/29/2017-18, Dated : 01-01-2018
Online Tenders are invited by Superintending Engineer(AM), Guntur, Amaravati from the Registered Contractors for the works in various Market Yards of **Krishna & Guntur Districts** in Andhra Pradesh of costing **Rs.8,03,26,192/-** Approximately. E-procurement site open **Date: 03-01-2018 @ 4.00 P.M.** Any other information can be had from the **www.apeprocurement.gov.in** or from the office of the Superintending Engineer (AM), Guntur, Amaravati.
Superintending Engineer(AM)
O/o the Commissioner and Director of Agri Marketing, Govt of A.P. Guntur, Amaravati

(Dwaraka) https://t.me/telugudailynews



దేశ సేవ.. ఒక వరం

దేశానికి సేవ చేసే ఉద్యోగం ఒక వరమని కడప స్టెప్ సీఈవో మమత పేర్కొన్నారు. ఈనెల 3 నుంచి 9వ తేదీ వరకు స్థానిక మున్సిపల్ స్టేడియంలో ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ జరగనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా ప్రభుత్వ యంత్రాంగం చేపట్టిందని... ఏడు జిల్లాల నుంచి వచ్చే అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేశామన్నారు. ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నేపథ్యంలో స్టెప్ సీఈవోతో 'న్యూస్‌టుడే' ముఖాముఖీ నిర్వహించింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.

3 నుంచి ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ ప్రారంభం

'న్యూస్‌టుడే' ముఖాముఖీలో స్టెప్ సీఈవో మమత

కడప, న్యూస్‌టుడే

ప్రశ్న: ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ వివరాలు తెలియజేయండి.

జవాబు: ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ ఈనెల 3 నుంచి 9వ తేదీ వరకు కడప మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్నాయి. సోల్జర్ టెక్నికల్, సోల్జర్ జనరల్ డ్యూటీ, సోల్జర్ ట్రేడ్స్‌మెన్ విభాగాలకు సంబంధించి ఎంపికలను నిర్వహించనున్నారు. జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు పలు ప్రభుత్వశాఖలు కలిసి ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీని విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లను చేయడం జరిగింది.



ప్రశ్న: ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీకి ఎంతమంది రానున్నారు. అభ్యర్థులకు ఇబ్బందులు లేకుండా ఎటువంటి చర్యలు తీసుకున్నారు.

జవాబు : కడప, అనంతపురం, చిత్తూరు, కర్నూలు, ప్రకాశం, నెల్లూరు, గుంటూరు జిల్లాల నుంచి ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీకి అభ్యర్థులు రానున్నారు. మొత్తం మీద పై తెలిపిన ఏడు జిల్లాల నుంచి 30 వేల మంది అభ్యర్థులు ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీలో పాల్గొంటారని అంచనా వేశాం. అభ్యర్థులకు ఇబ్బందులు లేకుండా సమన్వయంతో అన్ని ఏర్పాట్లను చేశాం.

ప్రశ్న: ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీకి సంబంధించి ఎన్ని శాఖలు సమన్వయంతో పని చేయనున్నాయి.

జవాబు: ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీని విజయవంతం చేసేందుకు జిల్లా కలెక్టరు ఆధ్వర్యంలో పదహేనుకు పైగా ప్రభుత్వశాఖలు సమన్వయంగా పని చేయనున్నాయి. జిల్లా యువజన సర్వీసులశాఖతోపాటు పోలీసు, డీఆర్‌డీఏ, డ్వామా, కార్పొరేషన్, రెవెన్యూ, మెప్మా, డీఎంహెచ్ఓ, రిమ్స్, ట్రాన్స్‌కో, ఆర్అండ్‌బీ, ఐఅండ్‌పీఆర్, డీఈవో, డీఎస్‌పీ, జిల్లా సైనిక సంక్షేమ శాఖ, ఎస్సీ కార్పొరేషన్ తదితర ప్రభుత్వ శాఖలు ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీని విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. ప్రతిరోజు అర్ధరాత్రి తర్వాత ఆర్మీ ఎంపికలు జరగనున్న నేపథ్యంలో అభ్యర్థులకు ఇబ్బందులు లేకుండా తగిన లైటింగ్ ఏర్పాట్లను చేయడంతోపాటు నీటివసతి, వైద్యుల ఏర్పాటు తదితరాలను అందుబాటులో ఉంచనున్నాం. ముఖ్యంగా అభ్యర్థులకు ఇబ్బందులు లేకుండా పోలీసు వ్యవస్థ సెక్యూరిటీ ఏర్పాట్లను చేసింది.

ప్రశ్న: ఎంపికలకు సంబంధించిన షెడ్యూలు ఏంటి. ఎంపిక విధానం ఎలా ఉంటుంది.

జవాబు: ఈనెల 3 నుంచి 6వ తేదీ వరకు సోల్జర్ జనరల్ డ్యూటీ ఎంపికలు జరుగుతాయి. అందులో భాగంగా 3వ తేదీన అనంతపురం, ప్రకాశం జిల్లాలు, 4న చిత్తూరు, కడప జిల్లాలు, 5న కర్నూలు, నెల్లూరు జిల్లాలు, 6న గుంటూరు జిల్లా అభ్యర్థులు సోల్జర్ జనరల్ డ్యూటీ ఎంపికల్లో పాల్గొంటారు. అలాగే ఈనెల 6వ తేదీన సోల్జర్ టెక్నికల్‌కు సంబంధించి గుంటూరు, అనంతపురం జిల్లాలు, 7న చిత్తూరు, కడప, కర్నూలు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల అభ్యర్థులు పోటీపడనున్నారు. ఈనెల 8, 9 తేదీల్లో సోల్జర్ ట్రేడ్స్‌మెన్ ఉద్యోగాలకు ఎంపికలు జరుగుతాయి. సోల్జర్ ట్రేడ్స్‌మెన్‌కు సంబంధించి ఈనెల 8వ తేదీన అనంతపురం, చిత్తూరు, కడప, గుంటూరు జిల్లాల అభ్యర్థులు, 9వ తేదీన కర్నూలు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల అభ్యర్థులు పోటీపడనున్నారు. ఇక ఆర్మీ ఎంపిక విధానానికి సంబంధించి ఎంపికలకు అర్హత సాధించిన అభ్యర్థులకు అడ్మిట్ కార్డులను ఆర్మీ రిక్రూట్‌మెంట్ అధికారి ఇదివరకే పంపించారు. అభ్యర్థులకు ఫిజికల్ ఫిట్‌నెస్(ఎత్తు, బరువు, ఛాతి కొలతల పాటు 1.6 కిలోమీటర్ల పరుగు పోటీ, పుల్ అప్స్) పరీక్షలు ఉంటాయి. అనంతరం రాతపరీక్షలు, ఆపై మెడికల్ పరీక్షలు నిర్వహించి అభ్యర్థుల ఎంపిక జరుగుతుంది.

ప్రశ్న: ఎంపికలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అర్హతలుండాలి.

జవాబు: ఎంపికలకు హాజరయ్యే అభ్యర్థులు ఆర్మీ రిక్రూట్‌మెంట్ అధికారి సూచించిన మేరకు విద్యార్హతలు ఉండాలి. సోల్జర్ టెక్నికల్ ఉద్యోగాలకు 165 సెం.మీ ఎత్తు, 50 కిలోల బరువు, ఛాతి 77-82 సెం.మీ, సోల్జర్ జనరల్ డ్యూటీ ఉద్యోగాలకు సంబంధించి 166 సెం.మీ ఎత్తు, 50 కిలోల బరువు, 77-82 సెం.మీ ఛాతి, సోల్జర్ ట్రేడ్స్‌మెన్‌కు సంబంధించి 166 సెం.మీ ఎత్తు, 48 కిలోల బరువు, 76-81 సెం.మీ ఛాతి ఉండాలి. అభ్యర్థుల శరీర భాగాలకు ఎటువంటి పచ్చబొట్లు ఉండకూడదు. అభ్యర్థులు పెళ్లి కాని వారై ఉండాలి. 1.6 కిలోమీటర్ల పరుగుపందెంను 5 నిమిషాల 30 సెకన్లలోపు పూర్తి చేయాలి. పుల్‌అప్స్ కనీసం 6 తీయాలి. 9 అడుగుల కందకం దూకడం, ఒక కడ్డీపై నిలబడి చేతులు బ్యాలెన్స్‌గా నడవాలి. అభ్యర్థుల కాండక్ట్ సర్టిఫికెట్, కారెక్టర్ సర్టిఫికెట్ 6 నెలలకు మించకుండా ఉండాలి. 12 ఫొటోలు తీసుకురావాలి.

ప్రశ్న: ఆర్మీ ఎంపికలకు వచ్చే కడప జిల్లా అభ్యర్థులకు జిల్లా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ఏమైనా శిక్షణ ఇచ్చారా.

జవాబు: రాష్ట్ర యువజన సర్వీసులశాఖ ఆదేశాల మేరకు అన్ని జిల్లాల్లో ఆయా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో అభ్యర్థులకు శిక్షణ ఇచ్చాం. కడప జిల్లాపరంగా చూస్తే శిక్షణకు సంబంధించి అభ్యర్థులకు ఫిజికల్ ఫిట్‌నెస్ పరీక్షలను నిర్వహించాం. అందులో అర్హత సాధించిన వారిని గుర్తించాం. అనంతరం రాష్ట్రయువజన సర్వీసుల శాఖ ఆదేశాల మేరకు స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా అర్హత సాధించిన 164 మంది అభ్యర్థులకు శిక్షణ ఇవ్వడం జరిగింది.

ప్రశ్న: అభ్యర్థులకు మీరిచ్చే సూచనలు...

జవాబు: దేశానికి సేవ చేసే ఉద్యోగం లభించడం ఒక వరం. అందుకే ఆర్మీ ఎంపికలకు సంబంధించి అధిక సంఖ్యలో పాల్గొని ఎక్కువమంది ఆర్మీకి ఎంపిక కావాలని ఆకాంక్షిస్తున్నాం. ముఖ్యంగా ఎంపికలకు హాజరయ్యే అభ్యర్థులు వారి స్వశక్తినే నమ్ముకుని ఎంపికల్లో సత్తా చాటి ఆర్మీ ఉద్యోగం పొందాలి. దళారుల మాటలు నమ్మవద్దు. ఎంపికల్లో సత్తాచాటిన వారే ఉద్యోగాలు పొందుతారు. ఎటువంటి పైరవీలు, మోసాలు జరగవనే విషయాన్ని అభ్యర్థులు గ్రహించి దళారులను దరిచేరకుండా చూసుకోవాలి. ఒకవేళ దళారులు ఇదివరకే మొత్తం తీసుకుని ఉంటే వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలి.

కావాలి.. కాస్త అభయం

వరకట్న హత్యలు.. లైంగిక వేధింపులపై ఆందోళన

కొత్త ఏడాదిలోనైనా అడ్డుకట్ట పడాలంటున్న మహిళలు


మాచర్ల గ్రామీణ, న్యూస్‌టుడే

కళాశాలకు వెళ్లే క్రమంలో యువకుల వేధింపుల తాళలేక వెల్దుర్తి బాలిక ఆత్మహత్య

అదనపు కట్నం కోసం భర్త చేతిలో బలైన పిడుగురాళ్ల యువతి

భర్త వేధింపులు తీవ్రం కావడంతో బిడ్డలతో కలిసి యడ్లపాడులో నేలబావిలోకి దూకిన వివాహిత

ఆస్తి కోసం చిలకలూరిపేట శివార్లలో దారుణ హత్యకు గురైన వృద్ధురాలు



జిల్లాలో ఈతరహా సంఘటనలు రోజుకొకటి చోటుచేసుకోవడంపై మహిళల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ముప్పు ఏ రూపంలో, ఎప్పుడు, ఎలా పొంచి ఉందో అర్థంకాని పరిస్థితి. వయసుతో నిమిత్తం లేకుండా పసిమొగ్గల నుంచి పండు ముసలి వరకు ఏదొకరూపంలో వేధింపులు ఎదురవుతున్నాయి. దాడులకు తెగబడటంతో కొందరు బాధితులవుతున్నారు. కొన్ని సంఘటనల్లో మృత్యువుకు చేరువవుతున్నారు. బాధితులకు అండగా చట్టాలు ఉన్నా వాటిని చిత్తశుద్ధితో అమలు చేయకపోవడం, అవగాహన లేమితో నేరాలకు అడ్డూఅదుపు లేకుండా పోతుంది. మహిళలపై దాడులకు సంబంధించి కొన్నయితే పోలీసు దస్త్రాల్లో ఎక్కకపోవడం గమనార్హం. స్టేషన్ గడప తొక్కకుండానే నయనోభయానో ఒప్పించి కొన్నింటిని కనుమరుగు చేస్తున్నారు. నూతన ఏడాదిలోనైనా ఈ నేరాలకు అడ్డుకట్ట వేసి తమ రక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లాలోని సామాన్య మహిళలు కోరుతున్నారు.

వరకట్న వేధింపులకు అడ్డుకట్ట పడేనా?

వరకట్న వేధింపుల కేసులో జిల్లాలో అంతకంతకూ పెరుగుతున్నాయి. యడ్లపాడులో వరకట్న వేధింపులు తాళలేక పిల్లలతో కలిసి వివాహిత నేల బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. వినుకొండలో అదనపు కట్నం కోసం భార్యని కిరాతకంగా నరికి చంపారు. బాధితులు చట్టాలపై అవగాహన లేకపోవడం ఒక కారణమైతే, కొన్ని సందర్భాల్లో ఫిర్యాదు చేయడానికి వచ్చినా గాని పోలీసులు గాని, ఐసీడీఎస్ అధికారులు గాని పట్టించుకోవపోవడంతో దారుణాలు జరుగుతున్నాయి. ఈ ఏడాదిలోనైనా నేరాలకు అడ్డుకట్ట పడేలా అధికార యంత్రాంగం ముందుగానే స్పందించాలని మహిళలు కోరుతున్నారు.

బాలికలకు భరోసా ఇచ్చేనా?


జిల్లాలోని పాఠశాలకు, కళాశాలలకు వెళ్తున్న బాలికలపై దాడులు చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తుంది. మాచర్లకు చెందిన బాలిక రోజూ ఆటోలో బడికి వెళ్లి వచ్చేది. ఓ రోజు బాలిక పొద్దుపోయినా ఇంటికి చేరలేదు. అనుమానం వచ్చి కుటుంబసభ్యులు వెదికినా ఆచూకీ కనిపించలేదు. రోజూ ఆటోలో బాలికను బడికి తీసుకెళ్లే ఆటోడ్రైవర్ తన స్నేహితులతో కలిసి ఆ బాలికను శివారు ప్రాంతానికి తీసుకెళ్లి అఘాయిత్యానికి పాల్పడ్డాడు. భట్టిప్రోలుకు చెందిన బాలికను ఏకంగా దేశ సరిహద్దులకు తరలించాడు ఓ ఆటోడ్రైవరు. ఒకటేమిటి బాలికలపై వేధింపులపై నిత్యం ప్రతి స్టేషన్‌లో కేసులు నమోదవుతున్నాయి. బాలికలపై వేధింపులు పట్టణ ప్రాంతాలకే పరిమితం కాలేదు. గ్రామీణ ప్రాంతాలకు సైతం ఇవి పాకుతుండటం ఆందోళన కలిగించే విషయం. ప్రత్యేక బృందాలను నియమించి వేధింపులకు అడ్డుకట్ట వేయాలని విద్యార్థినుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

లైంగిక వేధింపులు ఆగేదెన్నడూ?

మాచర్ల ప్రాంతంలో ఓ వివాహితను కొందరు వ్యక్తులు సామూహికంగా అత్యాచారం చేసి చెట్టుకు ఉరివేసుకొని చనిపోయినట్లు చిత్రీకరించారు. ఈ కేసులో ఒత్తిడులు రావడం.. ఆరోపణలు రావడంతో కేసును సీఐడీకి సైతం అప్పగించారు. వివాహితపై అత్యాచారం జరిగి ఏళ్లు గడుస్తున్నా ఇంతవరకు కేసు పరిష్కరించిన దాఖలాలేదు. రేపల్లెకు చెందిన బాలికపై అత్యాచారం చేసి దారుణంగా హతమార్చారు. చీకటి పడిన తరువాత బయట తిరిగే పరిస్థితులు లేవని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి అడ్డుకట్ట పడాలంటే వేధింపులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షిస్తేనే అడ్డుకట్ట పడుతుందని పలువురు బాధితులు చెబుతున్నారు.



మలి వయసులోనూ తప్పని కష్టాలు



ఆస్తి కోసం వృద్ధ మహిళలను ఇంటినుంచి గెంటేయడం వంటి ఘటనలు జిల్లాలో చోటుచేసుకుంటున్నాయి. ప్రతి సోమవారం కలెక్టరేట్‌కు ప్రజావాణికి వచ్చే అర్జీల్లో పాతిక శాతం ఈతరహా ఫిర్యాదులే ఎక్కువగా ఉంటున్నాయి. ఆస్తి కోసం దారుణం వేధిస్తున్నారంటూ నరసరావుపేట ఆర్డీవో కేంద్రానికి వచ్చే వారు అంతకంతకూ ఎక్కువవుతున్నారు. ఏ ఆసరా లేని తమకు వేధింపుల నుంచి రక్షణ కల్పించాలని వృద్ధులు వేడుకుంటున్నారు. నూతన సంవత్సరంలోనైనా మా బాధలు తొలగించాలని కోరుకుంటున్నారు.



అవగాహన అవసరం



ప్రస్తుత సమాజంలో చాలా చోట్ల మహిళలకు రక్షణ కరవవుతోంది. సాంకేతికంగా మహిళలు అన్ని రంగాల్లో దూసుకెళ్తున్నా దాడులు.. వేధింపుల వంటి ఘటనలు జరగడం బాధాకరం. మహిళలకు ఉన్న హక్కులు, చట్టాలపై అవగాహన పెంచుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది.

- పి.రాజేశ్వరి, ఫ్రెండ్స్ సేవాసమితి అధ్యక్షురాలు, మాచర్ల

తల్లిదండ్రులూ బాధ్యత తీసుకోవాలి



ప్రస్తుతం యువత చరవాణి, సామాజిక మాధ్యమాల మోజులో పడి పెడదోవ పడుతున్నారు. వాటికి సాధ్యమైనంత వరకు దూరంగా ఉంటూ అవసరమైన మేరకే వినియోగించుకోవాలి. తమ పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారు.. ఏమి చేస్తున్నారు.. వారి కార్యకలాపాలపై తల్లిదండ్రులు ఓ కన్నేసి ఉంచాలి. పోలీసుస్టేషన్ల వరకు రాకుండా తల్లిదండ్రులే కౌన్సిలింగ్ చేస్తే చాలా వరకు మార్పు వస్తుంది. మహిళలు, యువతులు, బాలికలపై వేధింపుల విషయంలో కఠినంగా వ్యవహరించి చట్టాలను అమలు చేస్తాం. **- సాంబశివరావు, అర్బన్ సీఐ, మాచర్ల**

కొండంత ప్రోత్సాహం



రాయితీపై అందించే ఏరియేటర్లు

ఆక్వా సాగుకు ప్రభుత్వ రాయితీలు

నిజాంపట్నం, న్యూస్‌టుడే

ఆక్వా రంగం ద్వారా ప్రభుత్వానికి ఏటా రూ.16 వేల కోట్లు ఆదాయం వస్తోంది. ఈ రంగాన్ని మరింత ప్రోత్సహిస్తే ప్రభుత్వ ఆదాయం పెరగడమే గాకుండా ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆక్వా రంగం అభివృద్ధికి పెద్దఎత్తున రాయితీలు అందిస్తోంది. చేపల వేట చేసే కార్మికులకు పథకాలు చేరువ చేయడంతో పాటు సాగుదారులకు అనేక రాయితీలతో కూడిన పథకాలు అమలు చేస్తోంది. చేపల, రొయ్యల చెరువుల్లో వినియోగించేందుకు ఏరియేటర్లు, మోటార్లకు సోలార్ విద్యుత్తు పంపుసెట్లను దాదాపు ఉచితంగా అందిస్తున్నారు. చేపల పట్టే వలలను 50 శాతం రాయితీపై ఇస్తున్నారు. ఇవి వినియోగించుకుంటే నిజంగా మత్స్య పరిశ్రమకు మంచి రోజులు వచ్చినట్లేనని తీర ప్రాంత వాసులు చెబుతున్నారు. జిల్లాలో మత్స్యశాఖ గణాంకాలు ప్రకారం 35 వేల మంది మత్స్యకారులున్నారు. వారిలో పరిశ్రమపై ఆధారపడిన వారు 20 వేలు ఉంటే 10 వేల మంది ఆక్వాసాగుపై ఆధారపడ్డారు. మిగిలిన 5 వేల మంది వివిధ రంగాల్లో స్థిరపడ్డారు.

యాభై శాతం రాయితీపై వలలు

డీప్ ఫిషింగ్‌వలల ఖరీదు రూ.లక్ష కాగా రూ. 50 వేలు లబ్ధిదారుడు చెల్లిస్తే మరో రూ. 50వేలు ప్రభుత్వమే చెల్లిస్తుంది. డీప్ సీ బోట్లు దీని ఖరీదు రూ. 80 లక్షలు. అయితే రూ.40 లక్షలు లబ్ధిదారుడు భరిస్తే మిగిలిన రూ.40 లక్షలు మత్స్యశాఖ ద్వారా ప్రభుత్వం చెల్లిస్తుంది. మత్స్యకారులకు ప్రతి లీటరు డీజిల్ పైన రూ.6.03 పైసలు రాయితీ ఇస్తోంది. పెద్దబోట్లకు నెలకు మూడు వేల లీటర్లు, ఫైబరు బోట్లకు 300 లీటర్లు ఆప్కాబ్ డీజిల్ బంకు ద్వారా సరఫరా చేస్తున్నారు. రావాల్సిన రాయితీలు మాత్రం మత్స్యశాఖ చెల్లిస్తుంది. గతంలో ప్రమాద బీమా అనగా సముద్రంలో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు చనిపోతే రూ.2.5 లక్షలు ప్రభుత్వం ఇచ్చేది. కాని దాన్ని పూర్తిగా రద్దు చేసి ప్రధానమంత్రి, చంద్రన్న బీమ అమలు చేస్తున్నారు. దానివల్ల వారికి అనుకోని ప్రమాదం జరిగి మృతి చెందితే రూ.5 లక్షల పరిహారం చెల్లించనున్నారు. చేపల వేట నిషేధ సమయంలో(ఏప్రిల్15 నుంచి జూన్ 15 మధ్య కాలం) ప్రభుత్వం చేపల వేట నిషేధ సమయంలో ఒక్కో మత్స్య కార్మికునికి గతంలో 40 కేజీల బియ్యం ఇచ్చేవారు. తెదేపా అధికారంలోకి వచ్చాక ఒక్కో వ్యక్తి జీవన భృతికి రూ.4 వేలు ఇస్తున్నారు. జిల్లాలో మత్స్య పరిశ్రమపై ఆధారపడి 15 వేల మంది ఉండగా నిజాంపట్నం మండలంలోనే 3165 మంది లబ్ధి పొందుతున్నారు. మత్స్యమిత్ర పథకంలో మహిళా మత్స్యకారులకు గ్రూపులు ఏర్పాటు చేసుకుని ఒక్కో గ్రూపుకి రూ.లక్ష రుణం ఇస్తున్నారు.



రాయితీపై అందిస్తున్న అధునాతన వలలు

అధునాతన సోలార్ పంపుసెట్లు

మత్స్యపరిశ్రమకు అనుబంధమైన ఆక్వాసాగు రైతులకు ప్రభుత్వం చేయూతనందిస్తోంది. సోలార్ పంపుసెట్లు రూ. 5 లక్షల విలువ చేసేవి రూ.25 వేలు లబ్ధిదారుడు చెల్లిస్తే నెడ్‌క్యాప్ రూ.4.75 లక్షలు చెల్లిస్తోంది. అధికారికంగా అన్ని అనుమతులున్న రైతులకు మాత్రమే వీటిని అందిస్తారు. సోలార్ బల్బులు రూ.18 వేలు విలువ చేసేవి యాభై శాతం రాయితీపై అందిస్తోంది. ఆక్వాసాగు రైతులకు రూ.36 వేలు విలువ చేసే ఏరియేటర్లు 4 పరికరాలు యాభై శాతం రైతు చెల్లిస్తే మరో యాభై శాతం ప్రభుత్వమే భరిస్తుంది. చేపలు, రొయ్యలు సాగు చేసే వారికి రాయితీలు కొండంత ప్రోత్సాహాన్ని ఇస్తాయని ఆక్వా రైతులు చెబుతున్నారు.



కొండవీడు బడి.. స్వచ్ఛత ఒడి

కార్పొరేట్ పాఠశాలకు దీటుగా సౌకర్యాలు కల్పించడంతో స్వచ్ఛ విద్యాలయ పురస్కార జాబితాలో యడ్లపాడు మండలం కొండవీడు పాఠశాల జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వ్యక్తిగత, పాఠశాల పరిసరాల పరిశుభ్రతను పాటించే విధంగా ఉపాధ్యాయులను, విద్యార్థులను సమన్వయం చేసుకుంటూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నారు.

కార్పొరేట్‌కు దీటుగా సౌకర్యాల కల్పన

ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు ఆదర్శ సేవలు

యడ్లపాడు, న్యూస్‌టుడే

పాఠశాల ప్రాంగణమంతా ఆకర్షణీయమైన రంగులతో తీర్చిదిద్దారు. మరుగుదొడ్లు, మూత్రశాలలు, చేతులు శుభ్రం చేసుకునే వాష్‌బేషిన్లు, షాంపులు, సబ్బులు, తుడుచుకునే టవల్స్ ఇలా ప్రతిఒక్కటీ విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. తరగతి భవనాల చుట్టూ రంగురంగుల పూలమొక్కలు, నీడనిచ్చే మొక్కలతో పచ్చదనాన్ని పరిచారు. ఎక్కడా మురుగు నిలబడకుండా ప్రత్యేక పైపులైన్లను ఏర్పాటు చేశారు. చేతులు శుభ్రం చేసుకున్న నీరు భూమిలోకి ఇంకిపోయేలా ఇంకుడుగుంతను ఏర్పాటు చేశారు. ఎక్కడా నీటి ఇబ్బందులు లేకుండా మోటారు, ట్యాంకు, కుళాయిలు ఏర్పాటు చేశారు. ప్రార్థన సమయానికి అవసరమైన కళావేదికను, క్రీడా కోర్టులను రూపొందించారు. ఎక్కడా చెత్తాచెదారాన్ని వేయకుండా ప్రత్యేక డస్ట్‌బిన్‌లను ఉంచారు. ఎత్తుపల్లాలుగా ఉన్న ప్రాంగణాన్ని చదును చేసి సిమెంట్‌తో ఫ్లోరింగ్ చేశారు. వాటిపై కూడా కళాత్మకంగా రంగులు అద్దారు. క్రీడా శిక్షణకు ఆట వస్తువులు, షటిల్, ఖోఖో, కబడ్డీ, బాల్‌బాడ్మింటన్ కోర్టుల ఏర్పాటు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం వేదిక, పాఠశాల ప్రవేశానికి రెండోవైపు ద్వారా ఏర్పాటు చేశారు. శుద్ధ జలం అందించేందుకు ఆక్వాగార్డును ఏర్పాటు చేశారు.



పరిశుభ్రంగా బాలికల మరుగుదొడ్లు



క్రీడల్లో శిక్షణ

కృత్యాధార బోధనకు ప్రాధాన్యం

విద్యార్థి పుస్తకాలను బట్టీపట్టడం కాకుండా ప్రతి పాఠాన్ని కృత్యాల ద్వారా బోధించడం ఇక్కడి ఉపాధ్యాయుల ప్రత్యేకతగా చెప్పవచ్చు. ఆరు, ఏడు తరగతుల విద్యార్థుల తరగతి గదుల్లో రన్నింగ్ బ్లాక్‌బోర్డులను వేయించారు. ఉపాధ్యాయుల తమ సొంత నిధులతో బోధనోపకరణాలను సమకూర్చి వాటిద్వారా బోధన చేస్తున్నారు. బొమ్మలు, సీడీలతో కంప్యూటర్ తర్ఫీదునిస్తున్నారు. మానసిక ఒత్తిడి రాకుండా ఉండేందుకు క్రీడలు, నృత్యాలపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. విద్యార్థుల్లో భయం, బిడియం పోగొట్టేందుకు ప్రతిరోజు జరిగే ప్రార్థన సమయంలో రోజుకో విద్యార్థి చొప్పున దినపత్రిక సమాచారం చదవడం మొదలు పద్యం, పలు భాషల్లోని పదాలు, నీతికథలు చెప్పిస్తున్నారు. విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు రావడం, విద్యార్థి ఆహార్యం ఎలా ఉండాలో, సమాజంలో ఎలా మెలగాలో ప్రాథమిక కస్థాయి నుంచే తర్ఫీదునిస్తున్నారు.

సొంత నిధులు రూ.4 లక్షలు వెచ్చింపు

: పాఠశాల బాధ్యతలు స్వీకరించిన తొలిలోనే ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు గ్రామస్థులను, విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి పాఠశాల అభివృద్ధికి స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎవరూ సహకరించకపోయినా తన లక్ష్యాన్ని వీడలేదు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో వచ్చిన రూ.50 వేలు పాఠశాల మౌలిక వసతులకు వినియోగించారు. అవి చాలకపోవడంతో తన స్నేహితుల వద్ద వడ్డీకి మరో రూ.3.50 లక్షలు తెచ్చి కొండవీడు పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా బాధ్యతలు చేపట్టిన మూడు నెలల్లోనే పూర్తి రూపురేఖలు మార్చేశారు. ఒక్కసారిగా వచ్చిన మార్పుతో శ్రీనివాసరావు పట్టుదలను గ్రామస్థులు అభినందిస్తున్నారు. పాఠశాల సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ పిల్లి స్టీఫెన్‌కరుణాకర్ ప్రశంసించి రూ.2 లక్షల నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.



తల్లిదండ్రుల సహకారం అవసరం



ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు చొరవతో పాఠశాలకు పూర్తిస్థాయిలో మౌలిక వసతులు సమకూర్చుకున్నాం. స్వచ్ఛ పాఠశాలగా తీర్చిదిద్దుకున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించేందుకు, పాఠశాలను మరింత అభివృద్ధి చేసేందుకు తల్లిదండ్రులు, గ్రామస్థుల సహకారం అవసరం

- కె.ఝాన్సీరాణి, జె.కవిత, ఉపాధ్యాయినులు



అబాకస్‌పై తర్ఫీదునిస్తున్న ఉపాధ్యాయురాలు

స్కౌట్స్ అమలు చేస్తే మేలు



విద్యార్థుల్లో సేవాభావం, క్రమశిక్షణ పెంపొందించడానికి స్కౌట్స్ అండ్ గైడ్స్ పాఠశాలకు చాలా అవసరం. స్కౌట్స్ పాఠశాలకు తీసుకువచ్చేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి.

- చింతయ్య, నరేంద్రకుమార్, ఉపాధ్యాయులు

TENTH Social Studies

Globalisation

2 Marks Questions

Q: Why do Government try to attract more foreign investment?

A: More foreign investment helps in increasing the economic activities. This helps in employment generation. So the Government try to attract more foreign investment.

Q: Where do MNC's setup offices and factories for production? Give reason.

A: MNC's establish offices and factories for production near the markets or places where skilled and unskilled labours are available or where factors of production is available.

Q: What are the various ways in which countries can be linked?

A: The various ways in which countries can be linked are

★ The movement of goods, services, investment and technology.

★ The movement of people between countries in search of better income, better jobs, better education.

Q: The impact of globalisation has not been Uniform. Explain the statement.

A: ★ It is benifitted to rich persons in the urban areas.

★ Some large Indian companies emerged as MNCs.

★ Thousands of small producers closed their units and met losses.

★ Many employees lost their employment and workers saw their rights erode.

Q: Why do developed countries want developing countries to liberalise their trade and investment? What do you think should the developing countries in return?

A: ★ Developed countries want developing countries to liberalise their foreign trade and foreign investment.

★ So that MNC's owned by these developed countries can expand into developing countries.

★ Developed countries with huge wealth, which is greater than the budgets of many developing countries can influence the world trade balance.

Q: Appreciate the role of WTO in promoting Globalisation.

A: W.T.O. is playing a crucial role in promoting globalisation. It promotes global business and international trade. It is the process of rapid integration of the countries. It provides a global platform to the countries for smoother solution for their problems and to establish greater free trade agreements on goods, services and technology.

Q: MNCs provide better quality products. Do you agree?

A: MNCs setup offices and factories for production in regions where they can get cheap labour and other resources.

★ The production process is divided into small parts and spread out across the globe.

★ This is done so that the cost of production is low and the MNC's can earn greater Profits giving quality products.

Q: What is the difference between foreign trade and foreign investment?

A: **Foreign trade:** It is any kind of trade (exports & imports) with other countries of the world.

Foreign investment: Private capital investment by firms of one country into those of another country is called foreign investment.

Q: Nearly all major multi nationals are American, Japanese or European such as Nike, Coca-Cola, Pepsi, Honda, Nokia. Can you guess why?

A: To start a MNC, enormous wealth is required. Only developed countries like the above can start MNC's as their wealth sometimes exceeds the entire budget of the developing countries. They are financially strong. So most of the MNC's are from America, Europe and Japan.

Q: What are the problems being faced by the small producers and workers by the impact of Globalisation? (2 Marks)

A: The MNC place orders for production with small producers. The products produced are sold by the MNCs under their own brand names. The MNC's have tremendous power to determine manufacturing conditions for the local producers. The History has shown the most of the local producers have failed to compete with the MNC's. So, either they have sold their units to the MNC's or have been wiped off.

For Tenth study material, Question papers please visit...
www.eenadupratibha.net

What was the previous name of WTO?



Writer:
K. Srinivasa Rao
Subject Expert

4 Marks Questions

Q: How has liberalisation of trade and investment policies helped the globalisation process?

A: ★ Liberalisation of trade and investment helped the Globalisation process.

★ Its policies removed many barriers and restrictions in Industrialisation.

★ Establishment of MNCs accelerated the globalisation.

★ Quality of goods increased

★ Goods and services availability is greatly increased throughout the world.

★ Due to liberalisation of trade and investment policies transport system developed well.

★ Mobile Phones, internet and computer facilities developed well.

★ We can access any information with low cost internet facilities within seconds.

Q: What were the reasons for putting barriers to foreign trade and investment by the Indian Government? Why did it wish to remove these barriers?

A: ★ To protect the producers within the country from foreign competition.

★ Industries were just coming up, with foreign competition they may not survive.

★ Foreign investment may be influence our economy.

★ Our goods quality is less than compare to foreign goods.

★ Around 1991, Indian government decided that the time had come for foreign competition.

★ It believed that competition would improve our goods quality.

★ Foreign technology help for us.

★ So it wished to removed these barriers.

Q: Globalisation will continue in the future. Can you imagine what the world would be like twenty years from now? Give reasons for your answer.

A: After 20 years the world would undergo a positive change with the features of the following.

★ Improved quality of products

★ More access to information technology

★ Healthy competition

★ Better living standards

★ Increased volume of output, income and employment.

The above changes are going to happen because-

★ Human resources are plenty.

★ Enterpreneurship will grow.

★ Domestic markets of all major countries will experience growth.

★ All major countries will have a broad resource and Industrial base.

Q: Elsewhere we read what may be development for one may be destructive for others. The setting of SEZs has been opposed by some people in India. Find out who are these people why are they opposing it.

A: ★ What may be development for one may be destructive for others.

★ The setting of Special Economic zones has been opposed by some people.

★ SEZs need not pay taxes for first five years

★ SEZs have flexible labour laws.

★ They have world class facilities

★ People are against SEZs as many companies which setup SEZs are not functioning well.

★ They were provided exemptions at the expense of other companies.

Q: How is information technology connected with globalisation? Would globalisation have been possible without the expansion of IT?

A: Information and communication technology has played a major role in spreading out production of service across countries.

★ The development in IT in the areas of computers Tele communications, internet have been changing rapidly.

★ Internet also allows us to send instant e -mail and talk across the world at negligible costs.

★ With the help of IT, Globalisation able to integrate of one's country's economy with world economy.

★ Globalisation would not have been possible without expansion of IT.

Q: Supposing you find two people arguing: One is saying that globalisation has hurt our country's development. The other is telling globalisation is helping India develop. How would you respond to these arguments?

A: **Positive Impact**

1) Increases in the volume of trade in goods and services.

2) Inflow of private foreign capital and export orientation of the economy.

3) Increases the volume of out put, income and employment

Negative impact

1) It may not help in achieving sustainable growth

2) It may lead to aggravation of income inequalities within countries.

3) Whatever may be the negative impacts of the globalisation I feel that it has now become a process which is catching the fancy of more and more nations. Hence we must become ready to accept globalisation with grace and also maximise economic gains from the world market.

1 Mark Questions

Q: What is Globalisation?

A: Globalisation is a major change that occurred across the globe in the late 20th century. This has political, cultural as well as economic dimensions.

Q: What is Arab spring?

A: Tunisia, Egypt were influenced by each other's revolutions and uprooting of dictators. This was called Arab spring in the media.

Q: Would you say Ford motors is an MNC? Why?

A: Yes, we can say Ford motors is an MNC, because its production units have spread over 26 countries of the world. This is the most important feature of an MNC.

Q: What was the previous name of WTO?

A: The previous name of WTO was GATT (General Agreement on Trade and Tariff)

Q: When was the W.T.O established?

A: The W.T.O was established on 01.01.1995

Q: How many countries are currently the members of the W.T.O.?

A: The W.T.O has 159 member countries as on 2.3.2013

Q: What is tariff?

A: A tax on a duty on imports which can be levied on physical units is called tariff.

Q: What is Privatisation?

A: Privatisation means encouraging private sector and discouraging public sector.

Q: Where is the Headquarters of W.T.O?

A: It is in Geneva - Switzerland.

Q: What is meant by MNC?

A: An MNC is a Multi National Corporation, owns and controls production in more than one nation.

Q: What is liberalisation?

A: Removing barriers or restrictions set by the Government is known as liberalisation.

Q: Why was World Trade Organisation setup?

A: The World Trade Organisation was setup to liberalise international trade.

Q: Define Economic reforms of New Economic Policy 1991.

A: The Economic Reforms of NEP 1991 was called liberalisation of trade and business.

Q: Expand I.B.R.D. and S.E.Z and IMF.

A: I.B.R.D: International Bank for Reconstruction and Development.

S.E.Z: Special Economic Zone

IMF: International Monetary Fund

Q: What is outsourcing?

A: Outsourcing means going out to a source outside the company to buy regular service.

Q: State the new strategies of New Economic Policy.

A: 1) Liberalisation

2) Privatisation

3) Globalisation

Q: Write any two impacts of liberalisation and globalisation in India?

A: 1) There are better services in communication sector.

2) Many food processing companies have taken over the market.

(Dwaraka) https://t.me/telugudailynews

ఏపీ టెట్

శిశువికాసం, పెడగాజి

ప్రతిభ

కార్యక్రమయుత అభ్యసనంలోని పరిమితి ఏది?



రచయిత
- కోటపాటి హరిబాబు
విషయ నిపుణులు

★ అభ్యాసకుడు ఆలోచిస్తాడు, వివేచన చేస్తాడు. మొత్తాలను గ్రహించిన తర్వాత పరస్పర సంబంధాన్ని గుర్తించగలడు. సమస్యా పరిష్కార శక్తిని అంతర్గతంగా కలిగి ఉంటాడు అని తెలిపిన సిద్ధాంతం ఏది?

1) శిక్షణా సిద్ధాంతం 2) అనుకరణ సిద్ధాంతం
3) అంతర్ దృష్టి సిద్ధాంతం 4) సాంఘిక సిద్ధాంతం

జవాబు: 3

1. బి.ఎఫ్. స్కిన్నర్ అభ్యసనా సిద్ధాంతానికి సంబంధించి సత్యవాక్యాన్ని గుర్తించండి.
1) స్కిన్నర్ అభ్యసనా సిద్ధాంతం క్రియాశీలక నిబంధనం
2) ఒక జీవన వ్యవస్థతో వెలిపరిచే ఎలాంటి ప్రతిస్పందన అయినా అది పరికరాత్మక నిబంధనమే
3) పునర్బలనంతో బలపడిందే పరికరాత్మక నిబంధనం
4) పైవన్నీ

2. 'The Work of Digestive Glands' గ్రంథ రచయిత ఎవరు?
1) బి.ఎఫ్. స్కిన్నర్ 2) కోహిలర్
3) పావ్‌లోవ్ 4) థార్న్ డైక్

3. స్కిన్నర్ 'కార్యక్రమయుత అభ్యసనం'లో ఏ అంశానికి ప్రాధాన్యం లేదు?
1) బోధనాంశాలను క్లిష్టతర అంశాల ఆధారంగా అమర్చాలి
2) అభ్యాసకుడు క్రియాశీలకంగా ఉండటం జరుగుతుంది.
3) స్వీయ అభ్యసనం జరుగుతుంది
4) అభ్యసనాంశంలో బోధకుడికి అధిక ప్రాధాన్యం ఉంటుంది

4. 'అభిలషణీయమైన ప్రవర్తనను విద్యార్థుల నుంచి గుర్తించిన తర్వాత ఉపాధ్యాయుడు బహుమతి ఇవ్వడంతో ఆ ప్రవర్తన పునర్బలనం చెందేలా చేయొచ్చు' అని వివరించే అభ్యసనా సిద్ధాంతం ఏది?
1) S - R Type 2) R - Type
3) S - Type 4) R - S Type

5. నిబంధిత ప్రతిస్పందన బలపడేలా చేయడమనే ప్రక్రియ శాస్త్రీయ నిబంధనానికి ప్రధానమైంది. అయితే ఏ నియమం ఈ ప్రక్రియకు దోహదపడుతుంది?
1) పునర్బలన నియమం 2) విలుప్తీకరణం
3) అయత్నసిద్ధ స్వాస్థ్యం 4) సాధారణీకరణం

6. రాజు అనే బాలుడు ఒక మూర్తిమత్వ శోధికలోని ప్రశ్నల్లో ప్రతి 8 ప్రశ్నలు పూరించిన తర్వాత ప్రయోక్త రాజుకు మంచి బహుమతి ఇస్తున్నాడు. అయితే స్కిన్నర్ ప్రకారం ఇది ఏ రకమైన పునర్బలనం అవుతుంది?
1) స్థిరకాల పునర్బలనం 2) స్థిర నిష్పత్తి పునర్బలనం
3) చరశీల పునర్బలనం 4) నిరంతర పునర్బలనం

7. బాలుడు ఒక ప్రశ్నావళిలోని ప్రశ్నలను పూరించే సందర్భంలో ఉపాధ్యాయుడు ప్రతి 45 నిమిషాలకు ఒకసారి బాలుడిచ్చే సమాధానాలకు పొగడ్తను అందిస్తున్నాడు. అయితే ఈ ఉపాధ్యాయుడు అనుసరిస్తున్న స్కిన్నర్ సిద్ధాంతంలోని పునర్బలనం ఏది?
1) స్థిరకాల పునర్బలనం
2) స్థిరనిష్పత్తి పునర్బలనం
3) చరశీల పునర్బలనం 4) నిరంతర పునర్బలనం

8. పరికరాత్మక అభ్యసనంలో ఎలుక 'మీటను నొక్కడం' అనే చర్య దేనికి సంబంధించింది?
1) అసహజ ఉద్దీపన 2) నిర్నిబంధ ప్రతిస్పందన
3) అసహజ ప్రతిస్పందన 4) నిర్నిబంధిత ఉద్దీపన

9. పావ్‌లోవ్ నియమానికి సంబంధించి సత్యవాక్యాన్ని గుర్తించండి.
1) ఇందులో సాధారణంగా వదలబడిన ప్రతిస్పందనలు ఉంటాయి
2) ప్రతిస్పందన ఉంటేనే పునర్బలనం ఇవ్వబడుతుంది
3) జీవి ఎల్లప్పుడూ క్రియాత్మకంగా ఉంటుంది
4) జీవి ఎల్లప్పుడూ నిష్క్రియాత్మకంగా ఉంటుంది

10. కింద పేర్కొన్న వాక్యాల్లో ఏది సత్యం?
1) S-Type నిబంధనంలో కంటే R-Type నిబంధనంలో జీవి క్రియాత్మకం
2) R-Type నిబంధనంలో కంటే S-Type నిబంధనంలో జీవి క్రియాత్మకం
3) S-Type నిబంధనంలో కంటే R-Type నిబంధనంలో జీవి నిష్క్రియాత్మకం
4) S-Type, R-Type రెండు నిబంధనల్లో జీవి నిష్క్రియాత్మకం

11. Learning by doing అనే ప్రక్రియను ఇనుమడింపజేసుకున్న అభ్యసనా సిద్ధాంతమేది?
1) శాస్త్రీయ నిబంధనం 2) పరికరాత్మక అభ్యసనం
3) పరిశీలనాత్మక అభ్యసనం 4) బోధనా సిద్ధాంతం

12. ఒక ఉపాధ్యాయుడు తన పర్యవేక్షణలో ఒక విద్యార్థికి ఒక ప్రకల్పనను కల్పించి, ఆ విద్యార్థి చూపించే ప్రతిస్పందనలకు సరైన కాలంలో పునర్బలనం ఇవ్వలేదు. స్కిన్నర్ ప్రకారం దీన్ని ఏ పునర్బలనంగా పేర్కొనవచ్చు?
1) స్థిరకాల పునర్బలనం 2) స్థిరనిష్పత్తి పునర్బలనం
3) చరశీల పునర్బలనం 4) నిరంతర పునర్బలనం

13. ఒక ఉపాధ్యాయుడు సౌర కుటుంబం అనే పాఠ్యాంశాన్ని కృత్యాధార పద్ధతిలో బోధిస్తున్నాడు. ఈ బోధనకు ప్రేరేపితమైన విద్యార్థులు ఉపాధ్యాయుడు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తున్నారు. విద్యార్థులకు వెంటనే పొగడ్త కల్పిస్తున్నట్లయితే ఇది స్కిన్నర్ ఏ పునర్బలనానికి చెందింది?
1) స్థిరకాల పునర్బలనం 2) స్థిరనిష్పత్తి పునర్బలనం
3) చరశీల పునర్బలనం 4) నిరంతర పునర్బలనం

14. పావ్‌లోవ్ నియమానికి చెందనిది ఏది?
1) పునర్బలన నియమం 2) ఆకృతీకరించడం
3) విరమణ 4) ఉద్దీపనా-సామాన్యీకరణం

15. కార్యక్రమయుత అభ్యసనంలో ఉన్న పరిమితి ఏది?
1) విద్యార్థి తన సందేహ భావనలను వ్యక్తపరచడం తక్కువ
2) సందేహ నివృత్తి జరగకపోవచ్చు
3) 1, 2
4) జీవి క్రియాత్మకంగా ఉంటుంది

16. ఏవాద అభ్యసనం అనేది పరిశీలించదగిన ప్రవర్తనలపై ఆధారపడి ఉంటుంది?
1) ప్రవర్తనా వాదం 2) నిర్మాణాత్మక వాదం
3) కార్యాత్మక వాదం 4) సంజ్ఞానాత్మకవాదం

17. విద్యార్థులందరూ పాఠశాల ఆటస్థలంలో ఆడుకుంటున్న సమయంలో ఒక విద్యార్థి 'పాము' అని అరవగా విద్యార్థులందరూ ఆ అరుపు విని పామును చూడకపోయినా పరిగెత్తారు. ఇందులో పాము అనేది?
1) నిబంధిత ఉద్దీపన 2) నిర్నిబంధిత ఉద్దీపన
3) నిబంధిత ప్రతిస్పందన 4) ఏదీకాదు

18. సంప్రదాయక నిబంధనంలో పసుపు వ్యానుకు బాలుడిని అలవాటు చేయగా, తర్వాతి రోజుల్లో ఆ బాలుడు ఏ పసుపు రంగు వ్యానును చూసినా అదేవిధంగా ప్రతిస్పందించడం అనేది?
1) ఉద్దీపన - విభేదీకరణం 2) ఉద్దీపన - విచక్షణ
3) ఉద్దీపన - సాధారణీకరణం 4) ఉద్దీపన - గుర్తింపు

19. శాస్త్రీయ నిబంధన ప్రక్రియలో అసహజ ప్రతిస్పందన క్రమంగా క్షీణించడానికి కారణం కిందివాటిలో...
1) సహజ ఉద్దీపన లేకపోవడం
2) ఉన్నత క్రమ నిబంధిత ఉద్దీపన లేకపోవడం
3) సహజ ఉద్దీపన పునర్బలనం కావడం
4) ఉద్దీపనాక్రమం ఉన్నత క్రమంగా ఉండటం

20. హరి అనే అధ్యాపకుడు కాబోయే ఉపాధ్యాయులకు 'మనోవిజ్ఞాన శాస్త్రాన్ని చక్కగా నేర్చుకుంటే ఏ విద్యార్థి ప్రవర్తనైనా అర్థం చేసుకోవచ్చు తద్వారా కీర్తిప్రతిష్ఠలు వస్తాయి' అని బోధించి ఆ శాస్త్రంపై భయాన్ని పోగొట్టడం పావ్‌లోవ్ ఏ నియమాన్ని తెలుపుతుంది?
1) అయత్నసిద్ధ స్వాస్థ్యం 2) విరమణ
3) సామాన్యీకరణం 4) పునర్బలన నియమం

21. సహకార చింతనంతో ప్రభావితమైన ఒక వ్యక్తి పునర్బలనాన్ని ఆచరించకుండా సంతృప్తి కోసం ఇతరుల ప్రవర్తనాంశాలను పునరుత్పాదన చేయడం అనేది పరిశీలన ప్రకారం ఏ పునర్బలనం అవుతుంది?
1) స్వీయ పునర్బలనం 2) ప్రత్యక్ష పునర్బలనం
3) పరోక్ష పునర్బలనం 4) ప్రతికూల పునర్బలనం

22. సంసర్గవాద సిద్ధాంత ముఖ్య లక్షణం ఏది?
1) ప్రవర్తనా ప్రక్రియను అలవాటు చేయడం
2) ప్రవర్తనా ప్రక్రియ నిబంధనం
3) జ్ఞాన నిర్మాణాత్మకం 4) ఆలోచనా ప్రక్రియ

23. కోహిలర్ అంతర్‌దృష్టి అభ్యసన సిద్ధాంతానికి సంబంధించి అసత్య వాక్యాన్ని గుర్తించండి.
1) జీవికి జ్ఞానం స్వభావసిద్ధంగా కలుగుతుంది
2) అభ్యసనం యాంత్రికంగా జరుగుతుంది
3) ఆలోచనలు జ్ఞానాత్మక స్థాయిలో ఏర్పడే నిర్మాణాలు
4) అభ్యసనం అకస్మాత్తుగా జరుగుతుంది

24. కింది భావనల్లో ఏది నిర్మాణాత్మకవాదానికి చెందింది?
1) విషయాంశాలను బట్టీ విధానంతో నేర్చి అవసరమైనప్పుడు పునఃస్మరణ చేయడం
2) పిల్లలు క్రియాశీలకంగా ఉంటూ ప్రపంచంపై తమ స్వీయ అవగాహన పెంచుకోవడం
3) ఉపాధ్యాయుడు నిరంతరం క్రియాత్మకంగా ఉండటం
4) అభ్యసనానికి అనుకరణను ఆపాదించడం

25. 'హింసాత్మక సన్నివేశాలు చూసిన పిల్లలు అదే రకమైన ప్రవర్తనలను అలవరచుకుంటారు' అనే అంశానికి అధిక ప్రాధాన్యం ఇచ్చిన శాస్త్రవేత్త ఎవరు?
1) థార్న్ డైక్ 2) ఆల్బర్ట్ బండూరా
3) పావ్‌లోవ్ 4) స్కిన్నర్

26. 'The Gestalt Psychology' గ్రంథ రచయిత ఎవరు?
1) కోహిలర్ 2) థార్న్ డైక్
3) బండూరా 4) స్కిన్నర్

27. సాంఘిక సాంస్కృతిక అభ్యసన సిద్ధాంతం ఏ అంశాన్ని వివరించింది?
1) విద్యావిధానంలో వైయక్తిక నియోజనాలకు అవకాశం ఇవ్వడం.
2) విద్యార్థికి మొదట సహకారం అందించి, ఆ తర్వాత సహకారాన్ని ఆపివేయడం.
3) విద్యార్థులు తన కంటే అల్ప ప్రజ్ఞ ఉన్నవారి నుంచి నేర్చుకోవడం.
4) అభ్యసనాన్ని భాగస్వామ్యయుతంగా పొందడం

28. దొంగతనం చేసిన ఒక బాలుడిని గమనించిన మరొక బాలుడు కూడా దొంగతనం చేసి ఆ సందర్భంలో పట్టుబడి, శిక్షకు గురయ్యాడు. తర్వాత ఆ పనిచేయడానికి ఆసక్తి చూపలేదు. అయితే ఇక్కడ పునరావృతం కాకుండా నిరుత్సాహపరిచే పర్యవసానాలను ఏమంటారు?
1) అనుకూల పునర్బలనం 2) ప్రతికూల పునర్బలనం
3) విరమణ 4) 1, 2

29. నిర్మాణాత్మక విద్యావిధానంలో అభ్యసన పరిస్థితి కల్పించడంలో ఉపాధ్యాయుడి పాత్ర ఏది?
1) నియమ నిబంధనలను అమలుపరచడం
2) జ్ఞానాన్ని ఒకరి నుంచి మరొకరికి ప్రసారం చేయడం
3) విలువలను సృష్టించడం
4) అభ్యసనానికి వీలు కల్పించడం

30. 'Social Learning and Personality Development, Aggression : A Social Learning Analysis' గ్రంథ రచయిత?
1) బండూరా 2) వైగాట్ స్కీ
3) కోహిలర్ 4) బ్రూనర్

31. వైగాట్ స్కీ ఏ అంశాన్ని పేర్కొన్నారు?
1) భాష సముపార్జనలో పాఠశాల పాత్ర ముఖ్యం
2) భాష సముపార్జన అంశం సంజ్ఞానాత్మక సామర్థ్యాల సముపార్జనకు దారితీస్తుంది
3) సంజ్ఞానాత్మక జ్ఞానం భాషా జ్ఞానాన్ని పెంపొందిస్తుంది
4) వైగాట్ స్కీకి, భాషకు సంబంధం లేదు

32. రాజు అనే బాలుడు తన స్నేహితుడు మొదటి ర్యాంక్ సాధించినందుకు ఉపాధ్యాయుడు మెచ్చుకోవడాన్నే గమనించి తద్వారా విద్యను అభ్యసించడంలో ఎన్నో విషయాలు నేర్చుకుంటే దీన్ని ఏ అభ్యసనంగా చెప్పవచ్చు?
1) గెస్టాల్ట్ అధ్యయనం
2) పరికరాత్మక అధ్యయనం
3) సాంప్రదాయ నిబంధన
4) నమూనా అభ్యసనం

33. వైగాట్ స్కీ ప్రకారం పూర్వపాఠశాల దశలో పిల్లలు వారి చింతన, ప్రవర్తనలకు మార్గదర్శకంగా ఏ భాషను ఉపయోగిస్తారు?
1) అంతరంగిక భాష 2) అహంకేంద్ర భాష
3) సామాజిక భాష 4) వ్యక్తిగత భాష

34. ఏ విషయాన్నైనా విశ్లేషణ దృష్టితో కాకుండా సంశ్లేషణ దృష్టితో చూసి అర్థవంతంగా అభ్యసించవచ్చనే అంశాన్ని ఏ సిద్ధాంతం ప్రబోధిస్తుంది?
1) పరిశీలనాభ్యసనం 2) శాస్త్రీయ నిబంధనం
3) అంతర్‌దృష్టి అభ్యసనం 4) కార్యసాధక నిబంధనం

35. వైగాట్ స్కీ ప్రకారం ZPD గా వ్యవహరించేది?
1) సమవయస్కులు 2) సాంకేతిక పరిజ్ఞానం
3) ఉపాధ్యాయులు 4) పైవన్నీ

36. తరగతి గదిలో పిల్లలు పాఠ్యాంశాన్ని అభ్యసించడంలో కింది అంశాల్లో ఏది అంతర్‌దృష్టి అభ్యసనానికి సంబంధించింది?
1) నిదానంగా అభ్యసించడం
2) అర్థవంతంగా అభ్యసించడం
3) బట్టీ పద్ధతిలో చదవడం 4) ఏదీకాదు

37. సమస్యా పరిష్కార పద్ధతి, అన్వేషణ పద్ధతి అనేవి ఏ అభ్యసనా సిద్ధాంతాన్ని ప్రోత్సహిస్తాయి?
1) శాస్త్రీయ నిబంధనం 2) యత్నదోష అభ్యసనం
3) అంతర్‌దృష్టి అభ్యసనం 4) పరిశీలనాభ్యసనం

38. కిందివాటిలో సరికాని జత ఏది?
1) మానవతావాదం - కార్ల్‌రోజర్స్
2) నిర్మాణాత్మకవాదం - పావ్‌లోవ్
3) సంజ్ఞానాత్మకవాదం - జీన్ పియాజె
4) సంసర్గవాదం - జె.బి. వాట్సన్

39. అంతర్ దృష్టికి సంబంధించి సరిపోని వాక్యమేది?
1) మెరుపులాంటి అభ్యసనం
2) సంశ్లేషణాత్మక అభ్యసనం
3) విశ్లేషణాత్మక అభ్యసనం
4) అభ్యసనం అవగాహనపై ఆధారపడుతుంది

40. వైగాట్‌స్కీ ప్రకారం...
1) వికాసం కల్పించుకున్న తర్వాత అభ్యాసం దాన్ని అనుసరిస్తుంది.
2) ముందుగా అభ్యసనం చోటు చేసుకున్న అనంతరం వికాస ప్రక్రియ దాన్ని అనుసరిస్తుంది
3) వికాసానికి, అభ్యసనానికి సంబంధం లేదు.
4) అభ్యసనం, వికాసం ఒకేసారి జరుగుతాయి.

జవాబులు

1-4	12-3	23-2	34-3
2-3	13-4	24-2	35-4
3-4	14-2	25-2	36-2
4-2	15-3	26-1	37-3
5-1	16-1	27-4	38-2
6-2	17-1	28-2	39-3
7-1	18-3	29-4	40-2
8-3	19-1	30-1	
9-4	20-2	31-2	
10-1	21-1	32-4	
11-2	22-2	33-4	

(Dwaraka) https://t.me/telugudailynews

నేడు ప్రైవేటు ఆసుపత్రుల బంద్

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: వైద్య విద్య నియంత్రణకు ఏర్పాటైన భారతీయ వైద్య మండలి(ఎంసీఐ) స్థానంలో జాతీయ వైద్య మండలి(ఎన్ఎంసీ)ని నెలకొల్పాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా బ్లాక్‌డేని పాటిస్తున్నట్లు భారత వైద్య సంఘం నగర శాఖ అధ్యక్షుడు వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా నగరంలోని ప్రైవేట్ ఆసుపత్రులన్నీ మంగళవారం ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు మూసివేస్తున్నట్లు తెలిపారు. అత్యవసర వైద్య సేవలు మినహా అన్నింటినీ నిలిపివేస్తున్నట్లు తెలిపారు. జాతీయ కార్యవర్గం పిలుపు మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి సాధారణ వైద్య సేవలు కోసం గుంటూరు వరకు రావద్దని ఆయన సూచించారు. వైద్య కళాశాలల జూనియర్ వైద్యులు తమ ఆందోళనకు మద్దతు తెలిపారన్నారు. ఈ సందర్భంగా గుంటూరు సర్వజనాసుపత్రిలో ఉదయం 6 నుంచి 9 గంటల వరకు పెద్ద ఎత్తున నిర్వహించే నిరసన కార్యక్రమంలో వైద్యులందరూ పాల్గొనాలని కోరారు.

ఏపీటీఎఫ్ దైనందిని, కాలమానిని ఆవిష్కరణ



కాలమానిని ఆవిష్కరిస్తున్న మంత్రి ఆనందబాబు

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ రూపొందించిన దైనందిని, కాలమానిని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు గుంటూరులోని ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ డైరీ ఉపాధ్యాయులకు దిక్సూచిలా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.బసవలింగారావు, సయ్యద్ చాంద్‌భాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎండీ ఉస్మాన్, జిల్లా ఉపాధ్యక్షులు వంగర లక్ష్మీకాంత్, నాగశివన్నారాయణ, ఖలీద్, మక్కెన శ్రీనివాసరావు, కృష్ణారావు, సాల్మన్, సిద్ధిక్, మురళి, నగరశాఖ అధ్యక్షులు బాలకుమార్ పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: మంగళవారం గోంగూర దానంచేస్తే ఆర్థిక విషయాలు అనుకూలిస్తాయా?, వాస్తుదోషాలు ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: అమ్మో! ఒకటో తారీఖు (శ్రీకాంత్, రాశి).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'బెండకాయ కొబ్బరి వేపుడు', మీ చేతి వంట 'మలైకోఫ్తా క్రరీ', 'ఆలూకార్న్ సూప్', జస్ట్ ఎ మినిట్ 'గుమ్మడి పరోటా' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ: (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు(విధి-2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: జబర్దస్త్ (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్) 06-30: తేనె మనసులు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: సై సై సయ్యారే: దర్శకేంద్రుడి పాటల సందడి..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 పిట్టగోడ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పోవే..పోరా రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి 07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 అల్లరే అల్లరి
08:30 సరదాగా కాసేపు
09:00 పటాస్
09:30 మహాతల్లి
09:45 ఫ్రూట్స్
10:00 నా షో నా ఇష్టం రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస: సాఫ్ట్ స్కిల్స్ ఎవరికి ఎంత అవసరం - పార్ట్ 1 (ఉ. 6:00, రా. 11:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 6:00, రా. 10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 6:30, రా. 10:00)
- ★ అమృతం: వండర్ వెజిటబుల్స్ (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 1:00, రా. 8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ. 1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: మహిళల్లో గుండె జబ్బులా? ఎలా అడ్డుకుందాం? (ఉ. 9:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: స్త్రీలలో మూత్రనాళ సమస్యలా? ఎటువంటి జాగ్రత్తలు అవసరం? (మ. 2:00, రా. 7:00)
- ★ అంతరంగం: కొత్త సంవత్సరంలో తీసుకునే సంకల్పాలను..మీరు మధ్యలోనే వదిలేయకుండా ఉండాలంటే ఏంచేయాలి? (ఉ. 10:00)
- ★ అంతరంగం: మీ పిల్లల ఫోన్లను చెక్ చేయాలనుకుంటున్నారా? మరి వారిని ఎలా మ్యానేజ్ చేయాలి? (మ. 2:30, రా. 9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. నూతన సంవత్సరం - ఆరోగ్య సంకల్పాలు, 2. పూర్ణాయుషుకు పోషకాహారం, 3. లాలాజలం..ఓ దివ్యౌషధం (ఉ. 10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. రక్తంలో పూడికలు ఏర్పడడానికి కారణాలు, 2. మనం హోటళ్ళో తినగా మిగిలిన ఆహారాన్ని ప్యాక్ చేసి ఇంటికి తీసుకొని వెళ్లడం మంచిదేనా?, 3. శరీరంలో వాపుల వెనుక దాగున్న వాస్తవాలు (మ. 3:00, రా. 9:00)
- ★ డా. ఈటీవి: గుండె ఆరోగ్యం (ఉ. 11:00)
- ★ డా. ఈటీవి: చర్మ సంరక్షణ (ఉ. 11:15)
- ★ డా. ఈటీవి: మధుమేహం (మ. 3:30, రా. 7:30)
- ★ డా. ఈటీవి: ENT (మ. 3:45, రా. 7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్ 7-00: సన్‌రైజ్ సినిమా: దొంగపెళ్ళి (శోభన్‌బాబు, విజయశాంతి) 10-00: మార్నింగ్ షో: బాలమిత్రుల కథ (మాస్టర్‌దేవానంద్, మాస్టర్ సురేంద్ర) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: ఘటోత్కచుడు (ఆలీ, రోజా) సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో: హృదయం (మురళి, హీరా) రాత్రి: 7-00: ఫస్ట్‌షో: బాగ్దాద్ గజదొంగ (ఎన్టీఆర్, జయలలిత) 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోడిగుడ్డు శెనగల ఛాట్ & గోధుమగడ్డి బాదం పాన్‌కేక్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (పంజాబీ క్యూసైన్) - చోలే ఆలూ ఔర్ గోబీ కా టిక్కీ ఛాట్, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - కర్డ్ అండ్ ఓట్స్ సెరియల్, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - స్పినాచ్ ఎగ్ పొంగణాలు, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - మటన్ దమ్ బిర్యానీ & కార్జం వేపుడు, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - అవలక్కి ఎర్రియప్ప, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - అరవి కబాబ్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - గుమ్మడికాయ హల్వా, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - గుమ్మడికాయ గింజలతో సూప్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పారిస్ క్యూసైన్) - పార్సీ ఫ్రైడ్ చికెన్ & చికెన్ క్రరీ విత్ పొటాటోస్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఇండియన్ కేక్, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ - స్టఫ్‌డ్ ఎగ్ విత్ చికెన్ & చాక్లెట్ ఎక్లైర్స్, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - పెరుగు మర్చి మటన్ బిర్యానీ & కాజు మటన్ ఫ్రై, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - ఉల్లి పునుగులు, మ.2.45, రా.10.30: ఎట్‌హోమ్ - మ్యాంగో స్క్వాష్ & క్లాసీ రంచ్ డ్రెస్సింగ్, మ.3.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ లక్ష్మీనారాయణ దేవాలయం, మధురవాడ, విశాఖపట్నం, 5-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ గోదారంగనాథస్వామి ఆలయం, ఎదులాబాద్, మేడ్చల్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ఈటీవీ న్యూస్, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 02-01-2018

SVBC: **ఉదయం:** 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం నిత్యపూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (అష్టాదళ పాదపద్మారాధన సేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - ఆంజనేయ స్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారికల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ +ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 భగవద్గీత - బాలవికాసం, 03-30 అద్భుత ఆలయాలు - మురుడేశ్వర్ (రిపీట్), **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 విలువలు - విజ్ఞానం, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + స్పెషల్ న్యూస్ + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు - భక్తిచైతన్యం, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - గుహ్య అగస్త్యేశ్వరస్వామి ఆలయం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాలకృష్ణమాచార్యులు.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీ లలితాసహస్రం, 06-30 హనుమాన్ చాలీసా, 07-00 అర్చన, 07-30 శ్రీ కనకధారస్తోత్రం 08-00 పుణ్యక్షేత్రం, 08-30 ఆరుద్ర దర్శనం (లైవ్), 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీ కనకధారస్తోత్రం, 05-30 హనుమాన్ చాలీసా, 06-00 శ్రీ లలితాసహస్రం, **రాత్రి:** 07-00 భక్తి విశేషాలు, 07-30 అమృత కలశం 08-00 ఆరుద్ర దర్శన మహోత్సవం 08-30 శ్రీమద్భగవద్గీత, 09-00 దుర్గాసప్తశతి 09-30 మహా భారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తి విశేషాలు, 11-00 గోదామృతం.

జీ తెలుగు: **ఉదయం:** 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: చందమామ, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 రారండోయ్ వేడుకచేద్దాం, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 కళ్యాణ వైభోగం రిపీట్, **సాయంత్రం:** 04-00 డ్రామా జూనియర్స్ రిపీట్, 05-00 జై కృష్ణ ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 ఎవరే నువ్వు మోహిని 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్).

మా: **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: పోకిరి, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లి కూతురు, 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: లీడర్, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 స్టార్ మా పరివార్ అవార్డ్స్.

జెమిని: **ఉదయం:** 06-00 టెలీషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: నేనున్నాను, 11-30 నాగిని 2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 షిరిడి సాయి, 03-00 సినిమా: శంభో శివ శంభో, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 జూలకటక, 10-30 సినిమా: మిస్టర్ పర్‌ఫెక్ట్.

HBO: **ఉదయం:** 06-00 స్నిచ్, 07-54 రాక్ ఆఫ్ ఏజెస్, 09-53 టీనేజ్ మ్యుటెంట్ నింజా టర్టిల్స్: ఔట్ ఆఫ్ ది షాడోస్, 11-52 300: రైజ్ ఆఫ్ యాన్ అంపైర్, **మధ్యాహ్నం:** 01-24 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్‌మ్యాన్: డాన్ ఆఫ్ జస్టిస్.

అన్నదాతలో... రేపు ఉదయం 6.30 గం.లకు
1. అరటి గెలల దిగుబడి, నాణ్యత పెంచే అంశాలు
2. కలుపు మందుల వాడకంలో జాగ్రత్తలు
3. దమ్ములో వరిని నేరుగా విత్తే విధానం
ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు



జైకిసాన్‌లో... నేటి సాయంత్రం 6.30 గంటలకు
1. సేంద్రియ సాగులో సత్ఫలితాలు సాధిస్తున్న గ్రామాలు-ఆశాజనక ఫలితాలు
2. కొనుగోలు కేంద్రాల్లో హమాలీల దందా నష్టపోతున్న వేరుశనగ రైతులు
జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

మాగాణి మినుము, పెసరలో యాజమాన్యం



వరి మాగాణుల్లో అపరాలను సార్వా, దాళ్వా వరి తర్వాత సాగు చేస్తారు. మాగాణి మినుము, పెసర సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని కృష్ణా జిల్లా ఘంటసాల వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ జె.పద్మావతి, డాక్టర్ కె.నాగేంద్రరావు, డాక్టర్ కె.శ్రీనివాసరావు, బి.హరిరామ్‌కుమార్ తెలిపారు. వరి మాగాణుల్లో పెసర కంటే మినుమును ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. ఈ పద్ధతిలో వరి కోయడానికి రెండు, మూడు రోజుల ముందు మినుము లేదా పెసర విత్తనాన్ని వెదజల్లుతారు. ఈ విధంగా చల్లిన విత్తనం మొలిచి వరికోసిన తర్వాత భూమిలో మిగిలిన తేమను, భూసారాన్ని వినియోగించుకుని పంట చేతికి వస్తుంది. ఈ సాగులో దుక్కి తయారీ, ఎరువులు వేయడం, కలుపు తీయడం ఉండదు. వరి మాగాణులకు అనువైన మినుము, పెసర రకాలను ఎంచుకోవడం, ఈ పంటలకు సూచించిన సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులను సాధించవచ్చు.

విత్తన మోతాదు: మాగాణి మినుముల్లో ఎకరానికి 16-18 కిలోలు, పెసరలో ఎకరానికి 18-12 కిలోల విత్తనాన్ని ఒక చదరపు మీటరుకు సుమారుగా 35 మొక్కలు ఉండే విధంగా వెదజల్లితే మంచి దిగుబడులు సాధించవచ్చు. కనుక సిఫార్సుకు మించకుండా విత్తనం చల్లడం, పొలంలో సరైన సాంద్రతలో మొక్కలు ఉండటట్లు చల్లితే మంచి ఫలితాలు వస్తాయి. వరి పొలంలో నుంచి నీరు తీసిన తర్వాత రోజు విత్తనం చల్లి, వరి పైరును రెండురోజుల తర్వాత కోయాలి. అలాగాక విత్తనం చల్లినవెంటనే వరికోసిన పొలాల్లో పంట చివరిదశలో బెట్టకు గురయ్యే ప్రమాదం ఉంది.

విత్తనశుద్ధి: కిలో విత్తనానికి మాంకోజబ్ లేదా కార్బండజమ్ 2.5 గ్రాములు + ఇమిడాక్లోప్రిడ్ 5 మి.లీ. పైరు విత్తడానికి 24 నుంచి 48 గంటల ముందు పట్టించి ఆరబెట్టి విత్తడం ద్వారా.. తొలి దశల్లో వచ్చే తెగుళ్లు, రసంపీల్చే పురుగులను నివారించవచ్చు. రైజోబియం కల్చరు 20 గ్రాములు కిలో విత్తనానికి విత్తే గంట ముందు పట్టించి విత్తితే.. నత్రజని స్థిరీకరణ బాగా జరిగి, అధిక దిగుబడి వస్తుంది.

–న్యూస్‌టుడే, ఘంటసాల (కృష్ణాజిల్లా)

కొబ్బరిలో కొమ్ముపురుగు



కొమ్ముపురుగు



పురుగు కత్తిరించిన ఆకులు

అన్ని ప్రాంతాల్లో కొబ్బరిని కొమ్ము పురుగు ఆశించి నష్టం చేస్తోంది. దీని నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్యానశాఖ అధికారి కోటేశ్వరరావు తెలిపారు.

లక్షణాలు: విప్పారిన ముదురు ఆకులపై 'వి' ఆకారంలో కత్తిరించినట్లు ఉంటుంది.

★ కొబ్బరి చెట్టు మొవ్వులో పురుగు తొలిచిన రంధ్రం, పురుగు వదిలిన పిప్పి ఉంటుంది. కొమ్ము పురుగు కొబ్బరి లేత మొవ్వు భాగాన్ని తొలవటం వల్ల విప్పారని లేత ఆకులు నష్టపోయి కొబ్బరి దిగుబడులు తగ్గుతాయి. చిన్న మొక్కలను ఈ పురుగు ఆశిస్తే మొవ్వు కుళ్లిపోయే ప్రమాదం ఉంది.

★ ఈ పురుగు ప్రత్యక్షంగా చేసే నష్టమే కాకుండా ఒక చెట్టు నుంచి మరొక చెట్టుకు తిరుగుతున్నప్పుడు మొవ్వుకుళ్లు తెగులును కూడా వ్యాప్తి చేస్తుంది. కొమ్ము పురుగు నష్టపరిచిన మొవ్వు భాగం నుంచి వచ్చే పులిసిన వాసనకు కొబ్బరిలో కాండం తొలిచే ఎర్రముక్కు పురుగు ఆశించే ప్రమాదం ఉంది.

నివారణ చర్యలు: కొబ్బరి తోటల్లో పడిపోయినచెట్లను తొలగించి మొదలు (భూమిలో ఉన్నభాగం) తవ్వించి తగులబెట్టాలి. తోటలో పశువుల ఎరువు కుప్పలు ఉంచరాదు. దగ్గరలోని పశువుల ఎరువుల కుప్పలను మూడు నెలలకొకసారి తిరగేస్తూ కార్బరిల్(50 శాతం) 3 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి. మూడు నెలలకొకసారి కొబ్బరి చెట్ల మొవ్వు ఆకుల వలయాలలో వేపపిండి లేదా వేపగింజల పొడి 100 గ్రాములను 150 గ్రాముల ఇసుకలో కలిపి వేయాలి.

– న్యూస్‌టుడే, చిత్తూరు (వ్యవసాయం)

(Dwaraka) https://t.me/telugudailynews

ప్రసవానికి వచ్చిన గర్భిణి మృతి



మృతి చెందిన సోని

పిడుగురాళ్ల గ్రామీణ, న్యూస్‌టుడే : వైద్యుల నిర్లక్ష్యమో లేక పల్నాడులో సరైన వసతులు లేని వైద్యశాలలు అందుబాటులో లేకపోవడమో గాని మొత్తానికి ఓ నిండు గర్భిణి బిడ్డకు జన్మ ఇవ్వకుండానే మృతి చెందిన సంఘటన నూతన ఏడాదిరోజునే చోటు చేసుకుంది. ఎస్సై హరిబాబు వివరాల మేరకు.. మాచర్ల 24వ వార్డుకు చెందిన షేక్ సుభాని, బేగం కుమార్తె సోని (23) గురజాలకు చెందిన నాగులుకు ఇచ్చి వివాహం చేశారు. గర్భిణి అయిన ఆమె కాన్పు కోసం మాచర్ల వచ్చింది. ఈ క్రమంలో సోమవారం నొప్పులు రావడంతో మాచర్ల పట్టణంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చేర్పించారు. అయితే వారు పరీక్షల అనంతరం శస్త్రచికిత్స చేద్దామని నిర్ణయించుకునే సమయంలో ఆమె పరిస్థితి విషమంగా ఉందని పిడుగురాళ్ల పంపారు. రాత్రి 10 గంటలకు పిడుగురాళ్ల వచ్చిన వారు ఓ ప్రైవేటు వైద్యశాలకు వెళ్లగా గర్భిణిని పరిశీలించిన వైద్యులు ఆమె మృతి చెందిదని తెలపడంతో వారు దిగ్భ్రాంతికి గురయ్యారు. వైద్యశాల వద్ద మృతురాలి బంధువులు గుమిగూడగా పిడుగురాళ్ల ఎస్సై అక్కడకు చేరుకుని వివరాలు తెలుసుకున్నారు. మృతదేహాన్ని తీసుకుని వారు మాచర్ల బయలుదేరారు.

ఇక్కడ అన్నీ ఉచితమే..

❖ త్వరలో ప్రభుత్వ వైద్యశాలల్లో నేత్ర వైద్యపరీక్షలు

❖ అపోలో వైద్య నిపుణుల పర్యవేక్షణ

పేద రోగులకు శుభవార్త. ప్రైవేటు నేత్ర వైద్యశాలలకు వెళ్లి రూ.వేలల్లో ఖర్చు చేసి పరీక్షలు చేయించుకునే స్థోమత లేని వారికి ప్రభుత్వం ప్రత్యేక వెసులుబాటు కల్పించింది. ప్రభుత్వ వైద్యశాలల్లోనే ఉచితంగా అత్యాధునిక పరికరాలతో పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు వైద్య శాఖ అధికారులు తెలిపారు.



ప్రభుత్వ వైద్యశాలలో నేత్ర పరీక్షలకు కేటాయించిన గది

పొన్నూరు, న్యూస్‌టుడే

గుంటూరు, కృష్ణా జిల్లాల్లో ఉచితంగా నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించేందుకు 2016 మార్చిలో ప్రతి నియోజకవర్గంలో విజన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అవసరమైన పరికరాలు సమకూర్చలేదు. కేవలం ట్రైల్‌బాక్సు, అప్తాల్ మాస్కోస్కోప్, డోలోమీటర్ పరికరాలతో వైద్యులు పరీక్షలు చేస్తున్నారు.

❖ అత్యాధునిక పరికరాలతో పరీక్షలు చేయడం లేదని ప్రభుత్వం గుర్తించింది. నూతన పద్ధతుల్లో తనిఖీలు చేసేలా ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. ఫండస్ కెమెరా, ఆటోరిఫ్రటోమీటర్, కంప్యూటర్‌తో పాటు పరికరాలు ఏర్పాటు చేయనున్నారని వైద్యులు తెలిపారు. పరీక్షలు నిర్వహించే బాధ్యతను ప్రభుత్వ వైద్యులతో పాటు అపోలో వైద్యశాలకు అప్పగించినట్లు వైద్యశాఖ అధికారులు చెప్పారు.

ఫండస్ కెమెరా

కంటికి సంబంధించిన అన్ని వ్యాధులకు సంబంధించిన చిత్రాలను (ఫోటోలను) తీసి వాటిని అపోలో నేత్ర వైద్యులకు అంతర్జాలం ద్వారా పంపిస్తారు. వారి సూచనల మేరకు రోగికి అందించాల్సిన చికిత్సను తెలియజేస్తారు.

ఆటోరిఫ్రటోమీటర్

కంటి లోపల ఉన్న దృష్టి లోపాన్ని కనుగొంటుంది. దీనికి అనుగుణంగా కళ్ల అద్దాలను ఎంపిక చేసే ప్రక్రియకు ఈ పరికరాన్ని వినియోగించనున్నారు.



నేత్ర పరీక్షలు చేస్తున్న వైద్యుడు రాజ్‌కుమార్

❖ వైద్యశాలలో నేత్ర వైద్యులు పరీక్షించిన తర్వాత టెలీఆప్తమాలజీ ద్వారా అపోలో వైద్యులు సైతం రోగిని పరీక్షించే వెసులుబాటును అందుబాటులోకి తీసుకొచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. పరీక్షలు నిర్వహించిన అనంతరం ఉచితంగా చికిత్స చేయనున్నారు. కళ్లజోళ్లు అవసరమైన వారికి ఉచితంగానే అందజేస్తామని అధికారులు తెలిపారు. ఈ ప్రక్రియ త్వరలో ప్రారంభం కానుందన్నారు.

సేవలు అందే వైద్యశాలలు

కృష్ణా జిల్లాలో.. : అవనిగడ్డ, పామర్రు, ఉయ్యూరు, మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట సామాజిక ఆరోగ్య కేంద్రాలు

గుంటూరు జిల్లాలో.. : అమరావతి, పొన్నూరు, వేమూరు, రేపల్లె, ప్రత్తిపాడు, చిలకలూరిపేట, సత్తెనపల్లి, వినుకొండ, గురజాల, మాచర్ల వైద్యశాలు

గదులు కేటాయించాలని ఆదేశాలు

సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో నేత్ర పరీక్షలు నిర్వహించేందుకు గదులు కేటాయించాలని వైద్య శాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. వాటిలో అవసరమైన వసతుల ఏర్పాటుకు అపోలో వైద్యశాల ప్రతినిధులు చర్యలు తీసుకుంటున్నారు. గదుల్లో మరమ్మతులు, ఇతర అవసరాలకు హెచ్‌డీఎస్ నిధుల నుంచి ఖర్చు చేసేందుకు అవకాశమిస్తూ వైద్య విధాన పరిషత్ సంయుక్త కమిషనర్ మార్గదర్శకాలు జారీ చేశారు.

అత్యాధునిక పరికరాలతో వైద్య పరీక్షలు..

త్వరలో ప్రభుత్వ వైద్యశాలల్లో అత్యాధునిక పరికరాలతో నేత్ర పరీక్షలు నిర్వహించడానికి సన్నాహాలు ప్రారంభమయ్యాయి. అపోలో వైద్య నిపుణులు టెలీఆప్తమాలజీ ద్వారా పరీక్షలు నిర్వహించనున్నారు. దీని వల్ల పేద రోగులకు ఎంతో వెసులుబాటు కలగనుంది.

– రాజ్‌కుమార్, నేత్ర వైద్యుడు

గొట్టిపాడులో ఉద్రిక్తత

★ రెండు సామాజిక వర్గాల మధ్య ఘర్షణ

★ రాళ్లు, కర్రలతో దాడులు, పలువురికి గాయాలు

★ గ్రామంలో 144 సెక్షన్ విధింపు

గొట్టిపాడు (ప్రత్తిపాడు), న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఆదివారం అర్ధరాత్రి జరిగిన సంఘటన, సోమవారం ఇరు సామాజిక వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదానికి దారి తీసింది. దీంతో ఇరువర్గాలు గుంపులు, గుంపులుగా చేరి కర్రలు, రాళ్లతో ఒకరికపై ఒకరు దాడి చేసుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... గొట్టిపాడు గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి ఓ సామాజిక వర్గానికి చెందిన యువకులు ద్విచక్ర వాహనంపై చక్కెర్లు కొడుతున్నారు. ఈ సమయంలో ఓ ద్విచక్ర వాహనం ఉన్న ఇద్దరు యువకులు జారీ పడ్డారు. పక్కనే ముగ్గులు వేస్తున్న మరో సామాజిక వర్గానికి చెందిన ఓ మహిళ, ఆమె కుమార్తె భయాందోళనకు గురై, పక్కనే ఉన్న కాల్వ పక్కన జారి పడటంతో గాయాలయ్యాయి. మరోవైపు వాహనం పైనుంచి పడిన యువకులకు బలమైన గాయాలు తగిలాయి. ఇంతలో మహిళ కుటుంబ సభ్యులు యువకులను గట్టిగా మందలించారు. ఆడవారిపై దురుసుగా ప్రవర్తించడం ఏంటని ప్రశ్నించారు. వెంటనే ఆ యువకులు వెళ్లిపోయారు. కొద్ది సేపటికి తమ సామాజిక వర్గానికి చెందిన యువకులను పెద్ద సంఖ్యలో తీసుకొచ్చి, మహిళ ఇంటిపై దాడి చేయడంతో వివాదం తలెత్తింది. సమాచారం అందుకున్న ఎస్సై భార్గవ్ వెంటనే అక్కడికి చేరుకొని, స్థానిక పెద్దలతో చర్చించి పరిస్థితిని చక్కదిద్దారు. కాగా, సోమవారం ఉదయం మహిళకు సంబంధించిన సామాజిక వర్గం, నిన్న రాత్రి తమవారి ఇంటిపై ఎవరు గొడవకు వచ్చారంటూ, యువకుల సామాజిక వర్గానికి చెందిన వారిపై దాడికి పాల్పడ్డారు. దీంతో వివాదం మళ్లీ రాజుకుంది. ఈ నేపథ్యంలో మధ్యాహ్నం ఇరు సామాజిక వర్గాలు కర్రలు, రాళ్లతో ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. సమచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని ఇరువర్గాలను చెదరగొట్టడానికి ప్రయత్నించారు.



ఆందోళనకారులను అదుపు చేస్తున్న పోలీసు బలగాలు

పోలీసుల తీరుకు నిరసన : అప్పటికీ ఇరు వర్గాలు పట్టు విడవకుండా బాహాబాహికి తలపడటంతో, పరిస్థితి అదుపు తప్పుతుందని గ్రహించిన పోలీసు అధికారులు పెద్ద సంఖ్యలో పోలీసు బలగాలను రప్పించారు. అనంతరం వారు ఇరు వర్గాలపై లాఠీఛార్జి చేశారు. దీనిపై మండిపడిన ఓ సామాజిక వర్గం మా ఇళ్లలోకి పోలీసులు చొరబడి కొట్టడానికి ఎవరు అధికారం ఇచ్చారంటూ ఎదురుదాడికి దిగింది. ఇంతలో అక్కడికి చేరుకున్న అడిషినల్ ఎస్పీ వైటీ నాయుడు, గుంటూరు ఉత్తర డీఎస్పీ కె.శ్రీనివాసరావు, దక్షిణ మండల డీఎస్పీ మూర్తి, ఎస్సీ, ఎస్టీ సెల్ డీఎస్పీ సీతారామయ్య ఇరు వర్గాలను శాంతింపచేయడానికి ప్రయత్నించారు. తదుపరి తహసీల్దారు ప్రసాదరావు సూచనల మేరకు 144 సెక్షన్ విధించారు. ప్రస్తుతం పోలీసులు గ్రామంలో పికెట్ నిర్వహిస్తున్నారు.

పెద ఇటికంపాడులో ఉద్రిక్తత

పొన్నూరు, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పొన్నూరు మండలపరిధిలోని పెద ఇటికంపాడు గ్రామంలో రెండు వర్గాలకు చెందిన వారి మధ్య ఆదివారం అర్ధరాత్రి ఏర్పడిన చిన్నపాటి ఘర్షణ ఉద్రిక్తతకు దారితీసింది. పెద్దలు జోక్యం చేసుకోవడంతో వివాదం సద్దుమణిగినా. . కొద్దిసేపటి తర్వాత ఆ గ్రామంలోని ఓ నాయకుని విగ్రహంపై బురద చల్లారని ఓ వర్గానికి చెందిన వ్యక్తులు గ్రామీణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమ ప్రార్థనామందిరంపై కొందరు వ్యక్తులు రాళ్ళు విసరడంతో కిటికీ అద్దాలు పగిలాయని మరో వర్గ పెద్దలు కూడా ఫిర్యాదు చేశారు. వీటిని పరిశీలించిన పోలీసు అధికారులు సోమవారం కేసులు నమోదు చేశారు. ఓ వర్గంపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు సీఐ బాల సుబ్రమణ్యం తెలిపారు. విషయం తెలుసుకున్న బాపట్ల డీఎస్పీ గంగాధరం సోమవారం సాయంత్రం గ్రామానికి వెళ్ళి ఇరువర్గాలతో చర్చలు జరిపారు. కేసును త్వరితగతిన విచారించి అసలు వివాదానికి కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. గ్రామంలో మరో సంఘటన చోటుచేసుకోకుండా ఇరు వర్గాలతో కలిసి ఓ శాంతి కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం గ్రామంలో పోలీసులు పికెట్ ఏర్పాటు చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆర్టీసీని ప్రగతి పథంలో నడపాలి




ఆర్ఎంకు శుభాకాంక్షలు చెబుతున్న ఉద్యోగులు

గుంటూరువారితోట, న్యూస్‌టుడే: ఆర్టీసీని ప్రగతి పథంలో నడపాలని గుంటూరు ఆర్ఎం జ్ఞానంగారి శ్రీహరి అన్నారు. ఎన్టీఆర్ బస్టాండ్‌లోని ఆర్ఎం కార్యాలయంలో సోమవారం సమీక్ష సమావేశం జరిగింది. ఆర్ఎం మాట్లాడుతూ సంస్థ మనుగడకు అందరూ కృషి చేయాలన్నారు. ఈ నూతన సంవత్సరంలో ప్రమాదాల పట్ల బాధ్యతాయుతమైన పనితీరు కలిగి ఉండాలని పేర్కొన్నారు. అధికారులు ప్రమాదాలపై డ్రైవర్లకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రమాదాల ఛాయచిత్రాలను విధిగా వారికి చూపించాలని కోరారు. ఏ ఒక్కరూ డ్రైవింగ్‌లో నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. కంటికి సరిపడా నిద్ర, దురలవాట్లకు దూరంగా ఉండాలని డ్రైవర్లకు హితవు పలికారు. సంస్థలోని మార్కెటింగ్ పథకాలను గ్రామ, మండల, నియోజకవర్గాల్లో ప్రజల వద్దకు తీసుకెళ్లాలని కోరారు. ఏయే పథకాల ద్వారా ప్రయాణ ఛార్జీల్లో డబ్బులు ఆదా అవుతాయనేది తప్పనిసరిగా వారికి తెలియజేయాలని అన్నారు. అనంతరం ఆర్ఎంకు పలువురు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఉప సహాయ సీటీఎంలు, సీఎంఈలు వాణిశ్రీ, సత్యనారాయణ, శరత్‌బాబు, గంగాధర్, డిపోల డీఎంలు ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఆయన సభాపతి కోడెల శివప్రసాద్, మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, నక్కా ఆనంద్‌బాబు, జిల్లా పాలనాధికారి శశిధర్, గ్రామీణ ఎస్పీ వెంకటఅప్పలనాయుడుని మర్యాదపూర్వకంగా కలిసి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

(Dwaraka) https://t.me/telugudailynews

హాయ్! బుజ్జీ!!



ఈ పిట్టలు అపార్టుమెంట్లు కట్టేస్తాయ్!

పక్షి గూళ్లు చూసే ఉంటారు... ఏ చూరుకో చెట్లపైనో కనిపిస్తుంటాయి... గుప్పెడంతే ఉంటాయా గూళ్లు... అయితే ఓ రకమైన పక్షులు న్నాయి... అవి ఏకంగా అపార్టుమెంట్లు కట్టేస్తాయి... ఆశ్చర్యపరిచే ఆ సంగతులేంటో చదివేయండి మరి!

ఓ పది, ఇరవై కుటుంబాలతో మనం అపార్టుమెంట్లు కట్టుకుంటాం. ఒకే పెద్ద భవంతిలో వాటాల్ని పంచుకుంటాం. గదులు కేటాయించుకుంటాం. ఇలా చేసేది మనమేనా? సోషల్ వీవర్ పక్షులూ చేసేస్తాయి. అయితే అపార్టుమెంట్లు అనగానే మనలా ఇసుక, సిమెంటుతో కట్టినవి కాదండోయ్... చెట్లపైన చిన్న చిన్న కర్రలు... గడ్డి ఆకులు వంటి వాటితోనే. అయితే మిగతా పక్షి గూళ్లలా ఇవి చిన్నగా ఉండవు. భారీ పరిమాణంలో ఉంటాయి. లోపల అంతరాలు అంతరాలుగా వందల సంఖ్యలో గదులుంటాయి. ఒక్కమాటలో చెప్పాలంటే బోలెడు పక్షులు కలిసి ఒకే పెద్ద పక్షి గూడుని నిర్మించుకుంటాయన్నమాట.

■ ఈ గూళ్ల కొలతలు వింటే అయ్య బాబోయ్ అనేస్తారు. ఇరవై అడుగుల వెడల్పు, పది అడుగుల ఎత్తు, వెయ్యి కిలోల బరువుతో ఉంటాయివి. 100 జంటల పక్షులుండేంత పరిమాణం ఈ గూళ్లది.



“■ ఆశ్చర్య పరిచే సంగతి తెలుసా? చెట్లు, విద్యుత్తు స్తంభాలపై కట్టుకునే ఈ గూళ్లు గాలి వానకో, వాన నీటికో అంత సులువుగా కూలిపోవట. ఏకంగా ఏళ్లకు ఏళ్లు దృఢంగా స్థిరంగా ఉంటాయట.”

ఈ గూళ్లతో ఏకంగా చెట్టే పడిపోగలదు.

■ అద్భుతమైన ఈ గూటికి... ఎండిపోయిన చెట్ల కొమ్మలే సిమెంట్. మనం ఇంటిని అలంకరించుకున్నట్టే ఈ పక్షులు కూడా గూటి లోపల నిర్మాణానికి గడ్డి, దూది, ఆకులు, ఈకల్ని వాడేస్తాయి. పది అంగుళాల పొడవుతో మూడు అంగుళాల వెడల్పుతో ద్వారమూ నిర్మించుకుంటాయి. వీటికి ఎంత తెలివంటే... పాముల్లాంటి శత్రువులు లోపలికి చొరబడకుండా ముళ్లతో ప్రత్యేకఏర్పాటు చేసుకుంటాయి.


■ అంతేకాదూ... ఈ గూళ్ల మధ్యలో హాలు లాంటి విశాలమైన గది దాని చుట్టూ బోలెడు బుల్లి గదులు ఉంటాయి. వీటి ప్రత్యేకతలు ఏమిటంటే... గూడు మధ్యలోని పెద్ద గది ఉష్ణాన్ని నిలిపి ఉంచుకుంటూ రాత్రుల్లో వెచ్చగా ఉంటుంది. పగటిపూట బయట వాతవరణ ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుందిగా... దానికి తగ్గట్టు చుట్టూ ఉన్న గదులు పగటిపూట 7 నుంచి 8 డిగ్రీల సెల్సియస్‌తో చల్లగా ఉంటాయట. ఏమైనా భలే ఏర్పాటులెండి.

■ వీటిని చూస్తే మనకే కాదూ ఇతర జాతి పక్షులకూ ముచ్చటేస్తుందేమో... అందుకే పిగ్మీ ఫాల్కన్, రెడ్ హెడ్డెడ్ ఫించెస్ వంటి పక్షులూ ఈ గూళ్లను ఎంచక్కా వాడేసుకుంటాయి.

■ ఐదున్నర అంగుళాల పొడవు, 26 నుంచి 32 గ్రాముల బరువుండే ఈ పక్షుల చిరునామా ఆఫ్రికా.

■ ఈ చిట్టిపొట్టి పిట్టలు... కీటకాలు, పురుగులు, విత్తనాల్లాంటివి తిని పొట్ట నింపుకొంటాయి. ఇవి నీటిని తాగవట. పదార్థాల నుంచే అవసరమయ్యే తేమను గ్రహిస్తాయట.

అంకెల్లో బొమ్మ



ఆణిముత్యం

మౌనంగా ఉండటం అంటే మనం ఇంకో మార్గం ద్వారా మన వాదనను కొనసాగించడమే


– చేగువేరా

నేర్చుకుందాం!

Lose = కోల్పోవడం

Loose = వదులుగా ఉన్న


దారేది?



బావిలో నీరు వేడిగా ఉంటుందేం?

ప్రశ్న: **బావిలో నీరు చలికాలంలో వేడిగా, వేసవి కాలంలో చల్లగా ఎందుకుంటుంది?**


జవాబు: నీటికున్న ఉష్ణ వాహకత్వ లక్షణం వల్ల ఈ తేడా వస్తుంది. నీటి ఉష్ణవాహకత చాలా తక్కువ. వేసవికాలంలో పగలు చాలా వేడిగా ఉంటుంది. అయినా ఆ వేడిని నీరు గ్రహించి వేడిగా కావడానికి సాయంత్రం వరకూ పడుతుంది. అందుకే వేసవి కాలంలో పగలు బావి నీళ్లు చల్లగా ఉంటాయి. రాత్రి పూట కాస్త వెచ్చగా అనిపిస్తాయి. అదే విధంగా చలికాలంలో పగటిపూట ఉన్న చల్లదనాన్ని మెల్లగా పొందుతాయి. కానీ పగటి పూట ఉన్న ఎంతోకొంత ఎండ వల్ల వచ్చిన వేడిని గ్రహించడానికి సాయంత్రం వరకూ పడుతుంది. ఆ వేడి మరుసటి రోజు పగటి పూట వరకూ అంతో ఇంతో ఉంటుంది. చలికాలంలో రాత్రి పూట బయట ఉన్న చలి వల్ల, బావి నీటికున్న అధమ ఉష్ణ వాహకత్వం వల్ల తన దగ్గరున్న వేడిని అంత తొందరగా కోల్పోదు. అందువల్ల పగటి పూట బావి నీరు కొంత వెచ్చగా అనిపిస్తుంది. ఒక్కోసారి మనం బయట ఉన్న లోహ పదార్థాల్ని తాకి, బావిలో నీటిని తాకితే అవి వెచ్చగా, లోహపు వస్తువులు చల్లగా అనిపిస్తాయి. అందుకు కారణం లోహపు వస్తువు వేడిగా ఉందని, బావిలో నీరు చల్లగా ఉందని భావించకూడదు. మన శరీరం నుంచి వేడిని స్వీకరించేతత్వం లోహపు వస్తువులకు ఎక్కువగా ఉండటం వల్ల అవి చల్లగా, నీటికి ఆ తత్వం తక్కువగా ఉండటం వల్ల సాధారణంగా అలా అనిపిస్తాయి.



– **ప్రొ॥ ఎ.రామచంద్రయ్య,** నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

సబ్జెక్ట్ ల్యాబ్ ఇంగ్లిష్


ఆంగ్ల అచ్చులైన **a, e, i, o, u** లను బొమ్మల ఆధారంగా సరైన చోట నింపితే పదాలు అర్థవంతమవుతాయి.



జర్మనీ రాజధాని?

స్కూల్ సవాల్

1. మన దేశంలో 'సిటీ ఆఫ్ సెవెన్ ఐలాండ్స్' అని ఏ నగరాన్ని పిలుస్తారు?
2. 'రాజతరంగిణి' రాసిందెవరు?
3. జర్మనీ రాజధాని ఏది?



దారిశెట్టి సాన్వి, కృష్ణవేణి పాఠశాల, సిర్పూర్ కాగజ్‌నగర్

ఇంగ్లిష్ ల్యాబ్ - జవాబులు: 1-A 2-I 3-O 4-E 5-E 6-A 7-U 8-I

జవాబులు: స్కూల్ సవాల్: 1. ముంబయి 2. కల్హణుడు 3. బెర్లిన్

(Dwaraka) https://t.me/telugudailynews

ఈ-ఆఫీస్‌కు.. కంప్యూటర్లు ఇస్తారా!

సంఘాల ఆర్థిక సహకారం కోరుతున్న జిల్లా విద్యాశాఖ

ఈనాడు, గుంటూరు

కాగితరహిత పాలనే ధ్యేయంగా ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. తొలి దశలో జిల్లా అధిపతుల కార్యాలయాల నుంచి కమిషనరేట్లు, సంచాలకుల కార్యాలయాలకు వెళ్లే ప్రతి దస్త్రం ఈ-ఆఫీస్ విధానంలోనే పంపాలని, మాన్యువల్‌గా దస్త్రాలు పంపొద్దని ప్రభుత్వం నుంచి ఆదేశాలు ఉన్నాయి. దీంతో గుంటూరు జిల్లాలో ప్రతి జిల్లా కార్యాలయాన్ని ఈ-ఆఫీస్ దిశగా ఏర్పాట్లు చేసుకోవాలని పాలనాధికారి కోన శశిధర్ గత కొద్ది రోజుల నుంచి ఆయా శాఖాధిపతులకు సూచిస్తూ ఎప్పటికప్పుడు పురోగతి తెలుసుకుంటున్నారు. ప్రస్తుతం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఈ-ఆఫీస్ విధానానికి అవసరమైన కంప్యూటర్లను ఎలా సమకూర్చుకోవాలనే దానిపై యంత్రాంగం మల్లగుల్లాలు పడుతోంది. ఇటీవల సంఘాలతో సమావేశమైనప్పుడు జిల్లా విద్యాశాఖ అధికారులు ఈ-ఆఫీస్ విధానానికి అవసరమైన కంప్యూటర్ల అంశంపై వారి ముందు చర్చకు పెట్టినట్లు తెలిసింది. దీనికి ఓ సంఘం నేత స్పందించి వాటిని తామే సమకూర్చిపెడతామని ప్రతిపాదించగా మరో సంఘం నేత అభ్యంతరం తెలిపారు. 'ఇది ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే ప్రక్రియ. దీనికి తమ నుంచి సహకారం కోరటం ఏమిటి? అవసరమైన కంప్యూటర్లకు జిల్లా పాలనాధికారి ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి ఆ మేరకు సమకూర్చుకోవచ్చు కదా' అని తన అభిప్రాయాన్ని తెలిపారు. అయినా జిల్లా విద్యాశాఖ మాత్రం ఈ విషయంలో ఎవరు ఎన్ని చెప్పినా సంఘాల నుంచి వాటిని స్వీకరించటానికి సిద్ధపడటం గమనార్హం. ఈ మేరకు ఇప్పటికే రెండు కంప్యూటర్లను ఓ సంఘం కొనుగోలు చేసి జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి పట్టుకురావటం చర్చనీయాంశమవుతోంది. సత్తెనపల్లి డివిజన్‌కు చెందిన కొందరు ప్రధానోపాధ్యాయులు, గుంటూరు డివిజన్‌కు చెందిన మరికొందరు ఈ రెండు కంప్యూటర్లను కొత్తవి కొనుగోలు చేసి జిల్లా విద్యాశాఖకు అందజేశారు.



వారి లాబీయింగ్‌కు తలొగ్గాల్సిందే!: అసలే ఉపాధ్యాయులకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవటంలో సంఘాల నేతల జోక్యం ఎక్కువగా ఉంటుందని, దీంతో తాము కొన్ని సందర్భాల్లో ఏం చేయలేని పరిస్థితి ఉంటుందని చెబుతున్నారు. ఒకవైపు అధికారులు ఇలా అంటూనే మరోవైపు అదే సంఘాల నుంచి కంప్యూటర్లను ఆశించటం ప్రశ్నార్థకమవుతోంది. ఇలా సంఘాల నుంచి సహకారం కోరుకున్నప్పుడు తప్పనిసరిగా వారు చెప్పే ఆయా పనులకు జిల్లా విద్యాశాఖ తలొగ్గాల్సి ఉంటుందనే అభిప్రాయం ఉపాధ్యాయుల నుంచే కాదు.. కొందరు అధికారుల నుంచి వ్యక్తమవుతోంది. ఇప్పటికే ఏదైనా ఉపాధ్యాయుడు సకాలంలో పాఠశాలకు వెళ్లకపోయినా. . పాఠ్యాంశాలు బోధించకపోయినా గ్రామస్థులు ఫిర్యాదులు చేస్తే మెమో ఇస్తేనే అది తగదని, ఎవరో చెబితే మీరు మెమో ఎలా ఇస్తారా అంటూ జిల్లా విద్యాశాఖ కార్యాలయాలకు వచ్చి రాద్ధాంతం చేస్తున్నారని అధికారులు వాపోతున్నారు. ఇలాంటి పరిస్థితులు నెలకొంటే మళ్లీ వారి సహకారం కోరుకోవటం జిల్లా విద్యాశాఖకు తగదని అంటున్నారు. 'ప్రస్తుతం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కంప్యూటర్ విభాగంలో సరిపడా కంప్యూటర్లు ఉన్నాయి. అయితే అవి సర్వశిక్ష అభియాన్ సమకూర్చిందని, వాటిని తిరిగి ఆ సంస్థ స్వాధీనం చేసుకోవాలనే యోచనలో ఉందని, అందుకే తామిప్పుడు హడావుడిగా ఈ-ఆఫీస్ కోసం కంప్యూటర్లు సమకూర్చుకోవాల్సి వస్తోందని' చెబుతున్నారు. అయితే సర్వశిక్ష అభియాన్ కూడా ప్రభుత్వ శాఖ కావటంతో అవసరమైతే జిల్లా పాలనాధికారితో లేఖ రాయిస్తే వాటిని సంబంధిత అధికారులు పట్టుకెళ్లరంటున్నారు.

డీసీఈబీ నుంచి రూ.లక్ష అడ్వాన్స్?: ఇప్పటికే జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు (డీసీఈబీ) నుంచి ఈ కంప్యూటర్ల కొనుగోలు పేరిట రూ.లక్ష అడ్వాన్స్ తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ మొత్తాన్ని ఏ అవసరాలకు వినియోగించారనేది తేలాల్సి ఉంది. డీసీఈబీ అనేది పూర్తిగా జిల్లా విద్యాశాఖ పర్యవేక్షణలో ఉంటుంది. దీనికి కార్యదర్శి ఉన్నా ఆయన కూడా ఓ ప్రధానోపాధ్యాయుడు కావటంతో జిల్లా విద్యాశాఖ చెప్పినట్లు నడుచుకోవాల్సిందేనని, దీంతో డీసీఈబీ నిధులు ఆయా అవసరాల పేరుతో దారి మళ్లుతున్నాయనే విమర్శలు ఉన్నాయి. విద్యార్థుల నుంచి వసూలు చేసే పరీక్షల ఫీజులు మొత్తం డీసీఈబీకి జమ అవుతాయి. వాస్తవానికి ఈ నిధులను తిరిగి విద్యార్థుల సంక్షేమానికి ఖర్చు పెట్టాలి. కానీ జిల్లాలో అలా జరగటం లేదు. జిల్లాలో సైన్సు ఎగ్జిబిషన్లు, ఉన్నతాధికారుల పర్యటనల సమయంలో కార్లు సమకూర్చినందుకు, వారికి హోటళ్ల బిల్లులు చెల్లించటానికి, జిల్లా విద్యాశాఖకు సంబంధించిన కోర్టు కేసులపై వాదోపవాదనలు చేసే న్యాయవాదులు, అప్పీళ్లకు హాజరయ్యే అధికారుల టీఏ, డీఏలకు ఈ డీసీఈబీ నిధులను హారతి కర్పూరంలా కరిగించేస్తున్నారు. జిల్లా డీసీఈబీకి రూ.70 లక్షల దాకా నిధులు ఉండాలి. కానీ అవి ఇప్పుడు ఆ స్థాయిలో లేవని చాలా వరకు ఖర్చయిపోయాయని అధికారులు అంటున్నారు. ఒకవైపు కంప్యూటర్ల కొనుగోళ్లకు డీసీఈబీ నుంచి నిధులు తీసుకుని మరోవైపు సంఘాల నుంచి కంప్యూటర్లు కోరటం ప్రశ్నార్థకమవుతోంది.

సామగ్రి తీసుకోవటం కొత్తేమీ కాదు!: జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఉపాధ్యాయ సంఘాల నుంచే కాదు.. ప్రైవేటు పాఠశాలలను సైతం వదలటం లేదు. ఆ మధ్య ఓ అధికారి తన ఛాంబర్‌లో ఒక ఏసీ, మరో అధికారి తన ఛాంబర్‌లోకి కూలర్ సౌకర్యం కల్పించుకున్నారు. అవి ప్రైవేటు పాఠశాలలు, కొందరు సర్కారీ ఉపాధ్యాయుల ఆర్థిక సహకారంతో సమకూర్చుకున్నవే. అయినా ఓ అధికారి అది తనను చూసి ఇచ్చారని దాన్ని ఇంటికి పట్టుకెళ్లిపోయారు. జిల్లా విద్యాశాఖకు ఇలా ప్రైవేటు వ్యక్తుల నుంచి సమకూరుతున్న వాటికి లెక్కాపత్రం ఉండటం లేదు. అవి తమ సొంతమంటూ ఇళ్లకు పట్టుకెళ్లిపోతున్నారు. అదే ప్రభుత్వం సమకూరిస్తే వాటిని అధికారులు ఇళ్లకు పట్టుకుపోయే సాహసం చేయరు. వాస్తవానికి జిల్లా కార్యాలయంలో డీఈఓకు మినహా ఎవరికీ ఏసీ సౌకర్యం కల్పించకూడదు. అయితే డీఈఓ కార్యాలయంలో ఆ పరిస్థితి లేదు. ఎవరికి వారు ఆయా సౌకర్యాలు కల్పించుకుని విద్యుత్తును బాగా దుర్వినియోగం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

సీఎంకు శుభాకాంక్షలు

గుంటూరు నేరవార్తలు: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును సోమవారం గుంటూరు గ్రామీణ జిల్లా ఎస్పీ వెంకట అప్పలనాయుడు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గుంటూరు రేంజ్ డీఐజీ గోపాల్‌రావును కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

16 మంది ఎస్సైల బదిలీ

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : జిల్లాలోని 16 మంది ఎస్సైలను బదిలీ చేస్తూ గ్రామీణ ఎస్పీ వెంకట అప్పలనాయుడు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. గత కొంత కాలంగా వీఆర్‌లో ఉన్న వారికి పోస్టింగ్ వేశారు. సుదీర్ఘకాలంగా ఒకే చోట పనిచేస్తున్న వారికి స్థాన చలనం కలిగించారు. వారిని వెంటనే కేటాయించిన ప్రాంతాల్లో బాధ్యతలు స్వీకరించాలని ఆదేశించారు. గ్రామీణ పరిధిలో బదిలీ అయిన వారి వివరాలు ఇలా..

పేరు	ప్రస్తుతం	పోస్టింగ్
ఎన్.కోటేశ్వరరావు	వీఆర్	మాచర్ల పట్టణం
ఎ.గోపీకృష్ణ	వీఆర్	నర్సరావుపేట 1వ పట్టణం
కె.వెంకటాద్రినాయుడు	వీఆర్	నరసరావుపేట 2వ పట్టణం
కె.వెంకటేశ్వర్లు	వీఆర్	వినుకొండ
కె.శ్రీనివాసరెడ్డి	బాపట్ల పట్టణం	కొల్లిపర
ఎస్.ఉజ్వలకుమార్	నరసరావుపేట ట్రాఫిక్	తెనాలి గ్రామీణం
కె.శ్రీనివాసరావు	వినుకొండ	తుళ్లూరు

'మనోవికాసం' కలుగదేమి?

మొదటిపేజీ తరువాయి

కల్పించారు. మధ్యాహ్నం కోడిగుడ్డుతో కూడిన పోషకాహారం పెడతారు. పక్షం రోజులకొకసారి కేంద్రాన్ని వైద్యుడు సందర్శించి ఫిజియోథెరపీ చేయిస్తారు. అయితే డీఆర్‌డీఏకు ఈ పద్దు కింద రెండేళ్ల నుంచి ప్రత్యేక బడ్జెట్ ఇవ్వకపోవడంతో చివరకు ఆయా కేంద్రాలు మూతపడ్డాయి.

పోషకాహార కేంద్రాల మూత: పేదరికంతో ఇబ్బంది పడుతున్న మండలాలను గుర్తించి గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించేందుకు జిల్లాలో అయిదు మండలాల్లో పోషకాహార కేంద్రాలను పేదరిక నిర్మూలన సంస్థ ఏర్పాటు చేసింది. మధ్యాహ్నం, సాయంత్రం రెండు పూటలా భోజన వసతి కల్పించింది. ప్రతి కేంద్రానికి రూ.1.50 లక్షల విలువైన వంట సామగ్రి ఇతర పరికరాలు అందజేసింది. నిధుల కొరతవల్ల రెండేళ్ల క్రితం అవి మూతపడినా వాటికి అందజేసిన సామగ్రిని ఇప్పటి వరకు స్వాధీనం చేసుకోకుండా ఎక్కడికక్కడే వదిలేశారు. మండలానికి 10 వంతున ఐదు మండలాల్లోని 50 కేంద్రాల్లో సుమారు రూ.50 లక్షల విలువైన సామగ్రిని పరుల పాల్జేశారు. సొంత డబ్బు రూ.100 జేబులో నుంచి తీసి వస్తువు కొనుగోలు చేస్తే దాని భద్రతకు ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటాం. అటువంటిది ప్రభుత్వ సొమ్ము రూ.లక్షలు పోసి కొనుగోలు చేసిన పరికరాలను గాలికొదిలేయడంపట్ల తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి.

అద్దె బకాయి చెల్లించరూ..

నెలకు రూ.1300 అద్దె ఇస్తామని చెప్పి రెండేళ్ల నుంచి ఇవ్వడం లేదు. వినుకొండ వెళ్లి అడిగితే అధికారులు కోప్పడుతున్నారు. ఖాళీ చేయకుండా వస్తువులు ఇక్కడే వదిలేశారు. వాటిని బయట పడేద్దామంటే ప్రభుత్వ సొమ్ము కదా అనే ఆలోచనతో ఆగుతున్నాం. ఇల్లు ఖాళీ లేక పక్కన రేకుల్లో ఉంటున్నాను. వానొస్తే ఇబ్బంది పడుతున్నాం. మా మొర ఆలకించి బకాయి సొమ్ము చెల్లించాలని కోరుతున్నాను. **- లాలయ్య, ఎస్సీ కాలనీ, గోనుగుంట్లవారిపాలెం.**

బడ్జెట్ రాగానే సర్దుబాటు

మనోవికాస కేంద్రాలకు అద్దె బకాయిలు చెల్లించాలని ఎక్కడికక్కడ మండల సమాఖ్యలకు చెప్పాం. ఉన్న వస్తువులను భద్రపరచమని చెప్పాం. బడ్జెట్ రాగానే వారికి సర్దుబాటు చేస్తాం. ఆ బాధ్యత వారు నిర్వర్తించాలి. స్థానికంగా వారే సమాధానం చెప్పాలి.

- సాంబశివరావు, ప్రతినిధి, డీఆర్‌డీఏ.

ప్రకృతి సేద్యంతోనే భవిత

మొదటిపేజీ తరువాయి

మార్చనుంది. ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన పెరగడంతో రసాయన రహిత పదార్థాలు కొనుగోలు చేయడానికి మొగ్గుచూపుతున్నారు. రసాయనాల వినియోగంతో పండించిన పంట ఉత్పత్తులతో తయారైన ఆహారపదార్థాలు తిని వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న క్రమంలో ఆరోగ్యంపై వెచ్చించే ఖర్చు పెరిగింది. ఈ క్రమంలో సహజ వ్యవసాయానికి ఆదరణ పెరిగింది. పూర్వీకులంతా పెట్టుబడి లేకుండా సహజ వ్యవసాయాన్ని చేసేవారు. ఆ తర్వాత అధికోత్పత్తి, లాభాల కోసం అంటూ జరిగిన రసాయన ఎరువులు, పురుగుమందుల ప్రయోగం సంప్రదాయ సాగుశైలిని దెబ్బ తీసింది. అధికోత్పత్తి కోసం వాడిన రసాయనాలు భూమిని, ఆహారం ద్వారా మనిషిని గుల్ల చేస్తున్నాయి. చీడపీడలు పోవాలంటే అధిక దిగుబడి రావాలంటే క్రిమిసంహారకాలు వాడాల్సిన దుస్థితిని కల్పించాయి. ఇలా ఏటా క్రిమిసంహారక మందుల వినియోగం, చీడపీడల బెడదతో రైతుల కష్టనష్టాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో సుభాష్ పాలేకర్ సహజ వ్యవసాయం రైతుల్లో కొత్త ఉత్సాహం నింపుతోంది. పంటను ఆశించే తెగుళ్లు వాతావరణం, నేలలో తలెత్తే భౌతిక, రసాయన మార్పుల వల్లే వస్తున్నాయి. వాటిని అరికట్టాలంటే సహజసిద్ధ నిర్మూలనే పరిష్కారమని ప్రకృతి వ్యవసాయం చాటి చెబుతోంది. రాష్ట్రంలో 2016-17లో 704 గ్రామల్లో 40,656 మంది రైతులు ప్రకృతి వ్యవసాయం ప్రారంభించగా 2017-18లో 331 మండలాల్లో 399 క్లస్టర్లలో 972 గ్రామాల రైతులు ఇందులో భాగస్వామ్యులయ్యారు. ఇంత పెద్దఎత్తున ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రాష్ట్రం మనదేనని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించడం ఇందుకు నిదర్శనం. ఖర్చులు తగ్గి, దిగుబడులు పెరిగి ఆరోగ్యకరమైన ఉత్పత్తులు అందుతున్నందునే దీనిని ప్రోత్సహిస్తున్నట్లు ప్రకటించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలతోనూ ఈ విధానంపై చర్చించి సానుకూలంగా నిర్ణయాలు తీసుకుంటామని చెప్పడంతో రైతులు ప్రకృతి సేద్యంపై మొగ్గుచూపుతున్నారు.

రసాయనాలతో దెబ్బతిన్న భూఆరోగ్యం

రసాయనాల వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలు అన్నీ ఇన్నీ కావు. వానపాములు అంతరించిపోవడం, భూసారం దెబ్బతినడంతో కొత్త సమస్యలు వస్తున్నాయని సుభాష్‌పాలేకర్ రైతులకు వివరిస్తున్నారు. వివిధ ఉదాహరణలు, గణాంకాలతో విశ్లేషించి రైతులకు అర్థమయ్యేలా చెబుతున్నారు. ప్రకృతి వ్యవసాయంలో రైతులు సొంతంగా తయారు చేసుకునే బీజామృతం వల్ల చీడపీడల నుంచి రక్షణ కల్పించే పద్ధతులు సదస్సులో రైతులకు వివరిస్తున్నారు. వివిధ పంటల సాగులో తీసుకోవాల్సిన అంశాలు, అంతర పంటల సాగుపై శిక్షణ ఇస్తున్నారు. ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లకపోతే మరో 200 ఏళ్లకు భూసారం పూర్తిగా దెబ్బతింటుందని యునైటెడ్ నేషన్స్ సంస్థ హెచ్చరించిన నేపథ్యంలో ప్రకృతి వ్యవసాయం వైపు అందరి చూపు కేంద్రీకృతమైంది. ఇప్పటికే సహజ సేద్యం చేస్తున్న రైతులతో పాటు ఔత్సాహిక రైతులు సైతం శిక్షణ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఇది తమకు మంచి అవకాశమని, మరిన్ని మెలకువలు నేర్చుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పాలనా యంత్రాంగం... ప్రజల ముంగిటకు

మొదటిపేజీ తరువాయి

వ్యవసాయ, అనుబంధరంగాల అభివృద్ధి, సుపరిపాలన-టెక్నాలజీ వినియోగం, స్వర్ణాంధ్రప్రదేశ్-పేదరికంపై గెలుపు, ఆనందలహరి కార్యక్రమాలు చేపడతారు. ఆయా రంగాలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతి రోజూ రాష్ట్రంలో వనరుల లభ్యత, ప్రగతి, సమస్యలపై ప్రజలకు వివరిస్తారు. ముఖ్యమంత్రి ప్రసంగం పూర్తయిన తర్వాత గ్రామ స్థాయిలో ఉన్న వనరుల లభ్యత, వినియోగం, సమస్యలు, పరిష్కారాలపై అధికారుల బృందం గ్రామస్థులతో చర్చిస్తుంది. ప్రతి రోజూ కార్యక్రమం చివరలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. జిల్లాలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం పూర్తయ్యేసరికి ప్రస్తుతం 64శాతం ఉన్న ప్రజల సంతృప్తి స్థాయిని 80 శాతానికి తీసుకెళ్లాలని జిల్లా యంత్రాంగం లక్ష్యంగా పెట్టుకుంది.

గత జన్మభూమి దరఖాస్తుల పరిష్కారం: గతేడాది జనవరి నెలలో నిర్వహించిన నాలుగో విడత జన్మభూమిలో వచ్చిన దరఖాస్తులను కొన్ని పరిష్కరించగా మిగిలిన వాటిపై ఇప్పుడు దృష్టి సారిస్తారు. గత జన్మభూమి కార్యక్రమంలో వృద్ధాప్య, వితంతు, వికలాంగులు 51వేల మంది పింఛన్లు మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో నియోజకవర్గానికి 2వేల చొప్పున 34వేల పింఛన్లు ప్రభుత్వం మంజూరు చేసింది. మిగిలినవారికి ప్రాధాన్యత క్రమంలో మంజూరు చేస్తారు. అన్ని అర్హతలు ఉన్న లబ్ధిదారులను గుర్తిస్తే వారికి పింఛను ఇవ్వడానికి ముఖ్యమంత్రి స్థానిక అధికారులకు విచక్షణాధికారం ఇచ్చారు. అయితే అర్హత ప్రామాణికంగా తీసుకుని అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. జిల్లాలో 14.29 లక్షల రేషన్ కార్డులు ఉండగా గత జన్మభూమిలో 49,700 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటికే జిల్లాలో కుటుంబాల సంఖ్య కంటే రేషన్‌కార్డులు ఎక్కువగా ఉండటంతో క్షేత్రస్థాయిలో రెవెన్యూ యంత్రాంగం కుణ్ణంగా పరిశీలించిన తర్వాతే మంజూరు చేయాలని నిర్ణయించారు. కొత్తగా కుటుంబాలు ఏర్పడిన వారికే మంజూరులో ప్రాధాన్యత ఇవ్వనున్నారు. గృహ నిర్మాణ సంస్థకు 70వేల దరఖాస్తులు రాగా ఇప్పటికే 50వేల ఇళ్లు మంజూరు చేశారు. మిగిలిన వారు ఇళ్లు కట్టుకోవడానికి ముందుకు వస్తే వారికి ప్రాధాన్యత ఇస్తారు. ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన తరగతుల వారికి రుణాల పంపిణీ, మూడో విడత రుణమాఫీ, గతంలో మంజూరు చేసినా సాంకేతిక కారణాలతో పెట్టుబడి రాయితీ పొందని రైతులకు సొమ్ము అందిస్తారు. రెవెన్యూపరంగా సమస్యలను ప్రజల నుంచి దరఖాస్తుల ద్వారా స్వీకరిస్తారు. గ్రామం యూనిట్‌గా అన్ని అంశాలపై నివేదికలు తయారు చేసుకుని యంత్రాంగం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహణకు సిద్ధమైంది. కొల్లిపర మండలం అత్తోటలో 3న జరిగే జన్మభూమి-మావూరు కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ పాల్గొంటారు.

పరిశీలనకు ఉన్నతాధికారులు

జిల్లాలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహణ తీరును పరిశీలించడానికి రాష్ట్ర స్థాయి అధికారులు పరిశీలకులుగా వస్తున్నారు. జిల్లాలో ఒక్కో నియోజకవర్గానికి ఒక్కొక్క ఉన్నతాధికారి పరిశీలకులుగా వ్యవహరిస్తారు. 17 నియోజకవర్గాలకు ఉన్నతాధికారులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాకు గంధం చంద్రుడు, పి.లక్ష్మీ నరసింహం, జె.మురళి, కె.వి.వి. సత్యనారాయణ, రత్నాకర్ జూహరి, కేటీ ఉజేలా, కె.ప్రవీణ్‌కుమార్, ఆర్.జయలక్ష్మి, అమిత్‌గార్గ్, ద్వివేది, ఎన్.సంజయ్, హేమమునివెంకటప్ప, జీఎస్ఆర్‌కేఆర్ విజయకుమార్, డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఖజూరా, బీఎన్ఎన్ మూర్తి, ఐ.శామ్యూల్ ఆనంద్, బి.రామకృష్ణలు పరిశీలకులుగా వ్యవహరించనున్నారు.

(Dwaraka) https://t.me/teluguDailynews

భవితే లక్ష్యంగా..

అచ్చంపేట, న్యూస్‌టుడే

సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థులు విద్యా పరంగా మంచి మార్కులు సాధిస్తున్నా నైపుణ్యాలు లేకపోవడంతో పురోగతి ఉండటంలేదు. గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో చదువుకునేవారంతా బడుగు బలహీనవర్గాల వారే. వారిలో చాలా మంది పాఠశాల విద్య అనంతరం ఉద్యోగాలు సంపాదించుకోలేకపోతున్నారు. దీనికి ప్రధాన కారణం విద్యతోపాటు జీవనోపాధికి అవసరమైన నైపుణ్యాల్లో శిక్షణ లేకపోవడమేనని ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఈ విద్యా సంవత్సరం నుంచి వృత్తి విద్యాకోర్సులను ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో ఈ ఏడాది ఒక్కో జిల్లాలో రెండు, మూడు చొప్పున మొత్తం 47 పాఠశాలల్లో వృత్తి విద్యాకోర్సులను ప్రారంభించింది. ఇందులో భాగంగా జిల్లాలోని 17 సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో రెండింట్లో ప్రయోగాత్మకంగా ఈ తరగతులు ప్రారంభించింది. గత ఏడాది అక్టోబరు 3 నుంచి అచ్చంపేట, చుండూరు గురుకుల పాఠశాలల్లో ఈ కోర్సులను నిర్వహిస్తోంది.



మినీ ల్యాప్‌టాప్‌ల ద్వారా కోర్సును నేర్చుకొంటున్న విద్యార్థులు

గురుకులాల్లో వినూత్న వృత్తి విద్యా కోర్సులు

ప్రాజెక్టర్లు, ల్యాప్‌టాప్‌ల ద్వారా శిక్షణ

జిల్లాలో రెండు గురుకులాల్లో ప్రయోగాత్మకంగా ప్రారంభం

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి నుంచి ఇంటర్ వరకు 90శాతం వరకు ఎస్సీ విద్యార్థులకు ప్రవేశాలు ఉంటాయి. ప్రతి పాఠశాలలో 450 నుంచి 600 మంది వరకు విద్యనభ్యసిస్తుంటారు.

ప్రవేశ పెట్టిన వృత్తి విద్యా కోర్సులివే

ట్రేడ్ 1లో మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్, ట్రేడ్2లో ఎలక్ట్రానిక్స్ యానిమేటర్, కంప్యూటర్ బేసిక్స్, గ్లోబల్ స్కిల్ డెవలప్‌మెంట్ వంటి తొమ్మిది రకాల కోర్సులు ప్రవేశపెట్టారు. వాటిని నేర్పించేందుకు సమాచార సాంకేతిక (ఐటీ) రంగంలో నిపుణులైన ఫన్‌ఫస్ట్‌ఎస్‌టీ, ఏఎన్‌టీఎస్ కన్సల్టెంట్ సంస్థలకు అప్పగించారు. వారు ఎం.టెక్, బీటెక్ పూర్తి చేసిన ఇద్దర్ని ఒక్కో పాఠశాలకు శిక్షకులుగా నియమించారు. రోజూ సాయంత్రం 3.30 నుంచి 5 గంటల వరకు విద్యార్థులకు వృత్తి విద్యాకోర్సులను నేర్పిస్తున్నారు.

ఒక్కో పాఠశాలలో రూ.10 లక్షలతో ఏర్పాట్లు

ఒకేసారి 42 మంది తొమ్మిదో తరగతి విద్యార్థులకు ఈ కోర్సులను నేర్పిస్తున్నారు. వారికి నైపుణ్యాభివృద్ధి సంస్థ సరఫరా చేసిన మినీ ల్యాప్‌టాప్‌లను, రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ ముద్రించిన వృత్తి శిక్షణ తరగతుల పుస్తకాలను అందజేశారు పాఠశాలలోని ఒక తరగతి గదిని థియేటర్ గదిగా రూపొందించి 16 ఎం.ఎం తెరను ఏర్పాటు చేశారు. రూ.10 లక్షల వ్యయంతో డిజిటల్ కంప్యూటర్స్, ప్రొజెక్టర్లు, డీటీఎస్ సౌండ్‌బాక్స్‌లు, ఎల్‌ఈడీల ద్వారా విద్యార్థులు ఆసక్తిగా డిజిటల్ తరగతులు వినేలా ఏర్పాటు చేశారు.

నిరంతర పర్యవేక్షణ..

ఈ వృత్తి విద్యాకోర్సుల వలన గురుకుల విద్యార్థులు ఎలా అర్థం చేసుకొంటున్నారు? మినీ ల్యాప్‌టాప్స్ ఎలా వినియోగిస్తున్నారో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల కార్యదర్శి నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. కోర్సులు నేర్చుకొనే విద్యార్థులతో దూరదృశ్య శ్రవణం ద్వారా మాట్లాడుతున్నారు. గత నెల 9న అచ్చంపేట పాఠశాలలో ఈ విధానం ద్వారా మాట్లాడారు.



యానిమేషన్ నమూనా చిత్రాలు

సులువుగా ఉపాధి పొందొచ్చు



ఈ వృత్తి విద్యా కోర్సులు నేర్చుకోవటం ద్వారా సులభంగా ఉద్యోగ అవకాశాలు పొందేందుకు దోహదపడతాయి. జీవన నైపుణ్యాలు కలుగుతాయి. కంప్యూటర్ పరిజ్ఞానం వృద్ధి చెందుతుంది. ఉద్యోగాలు లభించకపోయినా చదువు పూర్తయిన తర్వాత సొంతంగా దుకాణాలు ఏర్పాటు చేసుకొని జీవనోపాధి పొందొచ్చు.

- పవన్‌కుమార్‌నాయక్, కె.రఫీ, 9వతరగతి విద్యార్థులు

ఎంతో ఉపయోగం



గురుకుల పాఠశాలల్లో చదువులు పూర్తి చేసుకొని ఉద్యోగాలు, ఇతర ఉన్నత చదువులకు వెళ్లకుండా ఉండే యువకులకు ఈ వృత్తి విద్యా కోర్సులు చడవడం వలన జీవనాధారానికి ఉపకరిస్తాయనే ఆలోచనతో గురుకుల విద్యాసంస్థ కొత్త నైపుణ్యాలు అభివృద్ధి చేసుకొనే ఈ కోర్సులను ప్రవేశపెట్టింది. జిల్లాలో అచ్చంపేట మండలం విద్యా పరంగా వెనుకబడిన మండలంగా గుర్తించి ఈ కోర్సులను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసింది. ఐటీ కోర్సులో శిక్షణ కోసం మరో శిక్షకుడ్ని కేటాయించింది. 5 నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు ఈ కోర్సులో శిక్షణ నిస్తారు.

-ఎ.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్, సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, అచ్చంపేట

పరిపూర్ణ శిక్షణ



ఆయా కోర్సుల్లో పరిపూర్ణ శిక్షణ ఇస్తాము. నెలకు ఒక సారి అతిథి అధ్యాపకుల ద్వారా పాఠాల బోధన ఉంటుంది. మూడు నుంచి ఆరు నెలల్లోపు పారిశ్రామిక అధ్యయనం ఉంటుంది. రోజూ గంటన్నర సమయం ఈ కోర్సులు నేర్చుకొనేందుకు కేటాయిస్తున్నాం. విద్యార్థుల స్వయం ఉపాధికి ఇవి దోహదపడతాయి. విద్యార్థులు కూడా ఆసక్తిగా నేర్చుకొంటున్నారు.

-ఎ.నరేష్, ఎలక్ట్రానిక్స్ కోర్సు శిక్షకుడు

ఆరుద్రోత్సవం ప్రారంభం



శివలింగానికి విద్యుత్తు అలంకరణ



గర్భగుడికి ప్రత్యేకంగా చేసిన పుష్పాలంకరణ

నరసరావుపేట, న్యూస్‌టుడే: ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండలో త్రికోటేశ్వరుని ఆరుద్రోత్సవం సోమవారం రాత్రి ప్రారంభమైంది. శివదీక్షాపరులు సాయంత్రం నుంచి ఇరుముడులు కట్టుకుని కోటప్పకొండకు విచ్చేశారు. రాత్రయినా కూడా భక్తులు కొండకు తరలివస్తూనే ఉన్నారు. అర్ధరాత్రి 12 గంటలకు పాతకోటేశ్వరుని దేవస్థానం సన్నిధిలో జ్యోతి దర్శనంతో ఆరుద్రోత్సవం మొదలైంది. అనంతరం స్వామి వారికి మహాన్యాస పూర్వకంగా ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహించారు. వేకువన అన్నాభిషేకంతో కార్యక్రమం పూర్తవుతుంది. తెల్లవార్లు నిర్వహించే అభిషేకాలు తిలకించేందుకు భక్తులు భారీగా హాజరవుతున్నారని దేవస్థాన ఈవో యడ్లపల్లి బైరాగి చెప్పారు. నూతన సంవత్సరం సందర్భంగా త్రికోటేశ్వరుని దర్శనానికి ఉదయం నుంచి భక్తులు భారీగా వచ్చారు. స్వామి వారికి 364 అభిషేకాలు నిర్వహించారు. అభిషేక టిక్కెట్ల ద్వారా 80వేలకు పైగా ఆదాయం లభించింది. అన్నదాన కార్యక్రమానికి రూ.10వేలు విరాళం దాతలు అందచేశారని తెలిపారు. ఆరుద్రోత్సవం సందర్భంగా దేవస్థానానికి విద్యుత్తు అలంకరణ చీరాలకు చెందిన దాసరి రవికుమార్ చేయించారని ఈవో వివరించారు.

అన్ని ఏర్పాట్లూ పూర్తి: కలెక్టర్



వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ శశిధర్, జేసీ క్రితికాశుక్ల తదితరులు

కలెక్టరేట్ (గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా ఈనెల 2 నుంచి 11వ తేదీ వరకు జరుగనున్న జన్మభూమి- మాఊరు విజయవంతానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ కోన శశిధర్ తెలిపారు. సోమవారం వెలగపూడి సచివాలయం నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్వహించిన వీడియో సమావేశానికి కలెక్టరేట్ డీఆర్‌సీ సమావేశ మందిరం నుంచి కలెక్టర్ ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమం దృష్ట్యా ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అర్హత కలిగిన లబ్ధిదారులకు పెన్షన్ ఉత్తర్వులు, రేషన్‌కార్డులు అందిస్తామని కలెక్టర్ తెలిపారు. జన్మభూమి గ్రామ, వార్డు సభలలో ప్రజలంతా భాగస్వాములయ్యేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాల ప్రకారం గ్రామ, వార్డులలో గుర్తించిన ప్రధాన కూడళ్ల వద్ద జన్మభూమి సభలు ఏర్పాటు చేసి ప్రజలు భాగస్వాములయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సంయుక్త పాలనాధికారి క్రితికాశుక్లా, డీఆర్‌వో నాగబాబు, ప్రణాళికా శాఖ జేడీ శ్రీనివాస్, సీఆర్‌డీఏ లాండ్స్ డైరెక్టర్ చెన్నకేశవులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తెదేపా నూతన వత్సర వేడుకలు



కేక్ కోస్తున్న ఆంజనేయులు, శ్రీనివాస్, సుబ్బారావు

గుంటూరు, న్యూస్‌టుడే: గుంటూరులోని తెదేపా కార్యాలయాల్లో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. మంత్రి నక్కా ఆనందబాబు తన క్యాంపు కార్యాలయంలో జరిగిన వేడుకల్లో కేక్ కోశారు. ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ సొసైటీ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో జిల్లా అధ్యక్షుడు, వినుకొండ ఎమ్మెల్యే జీవీఎస్ ఆంజనేయులు కేక్ కోశారు. నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఆయన ఆకాంక్షించారు. ఎంపీ రాయపాటి సాంబశివరావు కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి రంగారావు కేక్ కోశారు. మంత్రులు పుల్లారావు, ఆనందబాబు, జిల్లా కలెక్టర్ కోన శశిధర్‌కు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మిర్చి యార్డులో ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ, ఛైర్మన్ మన్నవ సుబ్బారావు నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కేక్ కోసి వేడుకలు నిర్వహించారు.



ముఖ్యమంత్రి చంద్రబాబుకు జిల్లాకు చెందిన మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, నక్కా ఆనందబాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వెలగపూడి సచివాలయంలో వారు సోమవారం సీఎం చంద్రబాబును కలిశారు. - గుంటూరు, న్యూస్‌టుడే

ప్రజ్ఞాశాలి అప్పాజోస్యుల

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణ వృత్తి పరంగా శాస్త్రరంగంలో సుప్రసిద్ధులుగా ఉండి, ప్రవృత్తి పరంగా సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో విశేష కృషి చేయడం ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి అని నిరూపిస్తుందని రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. గుంటూరు శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో సంస్కృతి గుంటూరు సంస్థ ఆధ్వర్యంలో అప్పాజోస్యుల సత్యనారాయణకు బిరుదు ప్రదాన సత్కారాలు సోమవారం రాత్రి జరిగాయి. సత్కార సభలో బుద్ధప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత 25 సంవత్సరాలుగా అజో విభొ కందాలం ఫౌండేషన్ స్థాపించి తెలుగు భాషలో సంస్కృతి, సంప్రదాయాల్లో పేరుగడించిన వారిని సత్కరించడం, నాటక రంగాన్ని ప్రోత్సహించడంలో అప్పాజోస్యుల సత్యనారాయణ తనదైన ఓ ప్రత్యేకతను సాధించారన్నారు. అజోవిభో కందాలం సంస్థ ఇచ్చే అవార్డు తెలుగు కవులు, రచయితలకు జ్ఞానపీఠ అవార్డుతో సమానమన్న భావన ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయనకు సారస్వత భాస్కర బిరుదు నిచ్చి సత్కరించారు. సత్కార సభకు గుంటూరు కళాపరిషత్ ప్రధాన కార్యదర్శి బి.పూర్ణ అధ్యక్షత వహించారు. గేయ రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు మాట్లాడుతూ అప్పాజోస్యుల సత్యనారాయణ పద్య రచనలో కూడా అందె వేసిన చేయి అన్నారు. డాక్టర్ కాత్యాయనీ విద్మహే, కథా రచయిత మృత్యుంజయరావు, సంస్కృతి సంస్థ వ్యవస్థాపకుడు ఎస్.బాలచందర్, తదితరులు ప్రసంగించారు. కార్యక్రమానికి సాహితీవేత్త దాసరి చంద్రశేఖర్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ముందుగా లేఖ్య భరణి కథక్ నృత్య ప్రదర్శన జరిగింది.



సన్మానం అందుకుంటున్న అప్పాజోస్యుల సత్యనారాయణ



(Dwaraka) https://t.me/telugudailynews

బాపట్ల

వచ్చే ఎన్నికల్లో తెదేపా విజయమే ధ్యేయం

బాపట్ల, న్యూస్‌టుడే : రాబోయే ఎన్నికల్లో బాపట్లలో తెదేపాను గెలిపించడమే ధ్యేయంగా పనిచేస్తానని ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. పట్టణంలోని భీమావారిపాలెంలో రూ.18 లక్షలతో నిర్మించిన సామాజిక భవనం, గ్రంథాలయం, శృంగారపురంలో రూ.25 లక్షలతో ఆధునికీకరించిన తాలింఖానా, ఇండోర్ కోర్టులను



గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న సతీష్ ప్రభాకర్

ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెదేపా వల్లే తనకు గౌరవం, పదవులు వచ్చాయన్నారు. లక్షల మందికి సేవచేసే అవకాశాన్ని సీఎం చంద్రబాబు కల్పించారని పేర్కొన్నారు. పార్టీ కోసం అవసరమైతే చావుకైనా సిద్ధమని స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యే మంతెన అనంతవర్మ, పురపాలిక అధ్యక్షురాలు మల్లీశ్వరి, ఉపాధ్యక్షుడు రాంబాబు, తెలుగు రైతు జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వరరావు, తెదేపా పట్టణ, మండల అధ్యక్షులు దయాబాబు, శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు రత్నకుమారి, రాజ్యలక్ష్మి, పురపాలిక కమిషనర్ వెంకటకృష్ణయ్య పాల్గొన్నారు.

చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

కర్లపాలెం, న్యూస్‌టుడే : అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కర్లపాలెం సర్పంచి బి.విజయ అన్నారు. స్థానిక పంచాయతీ భవనం వద్ద సోమవారం 13 అంగన్‌వాడీ కేంద్రాలకు రెండు కుర్చీల చొప్పున సర్పంచి బి.విజయ, కార్యదర్శి రాంబాబు రెడ్డి పంపిణీ చేశారు. విజయ మాట్లాడుతూ కేంద్రాల్లో పిల్లలు, తల్లులకు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని కార్యకర్తలకు సూచించారు.

డిపోను లాభాల బాట పట్టిస్తాం : డీఎం

బాపట్ల పట్టణం, న్యూస్‌టుడే : బాపట్ల ఆర్టీసీ డిపోను లాభాల బాట పట్టిస్తామని డీఎం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. నూతన సంవసత్సరం సందర్భంగా సోమవారం కొత్తబస్టాండ్‌లో సిబ్బందితో ఆయన మాట్లాడారు. సేవలను ప్రయాణికులకు మరింత చేరువ చేద్దామని కోరారు. 2015-16లో డిపో రూ.4.33 కోట్ల నష్టాలు చవిచూసిందన్నారు. ఆ నష్టాలను క్రమంగా 55 శాతానికి తగ్గించగలిగామన్నారు. ఆయనతోపాటు నాయకులు వై.ఎస్.రావు, బీటీ వలి, అధికారులు కుమార్ తదితరులు ఉన్నారు.

గ్రామాలు అభివృద్ధి చెందాలి

పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే : కొత్త సంవత్సరంలో మండలంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాలని, ఉద్యోగులంతా సంతోషంగా ఉండాలని ఎంపీపీ బొలగాని వెంకటసులోచన ఆకాంక్షించారు. మండల పరిషత్తు కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కొత్త ఏడాదిలో పీవీపాలెం మండలాన్ని ఓడీఎఫ్‌గా ప్రకటించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఎంఈవో వుయ్యూరి వెంకటేశ్వరరావు, ఇన్‌ఛార్జి ఎంపీడీవో గణేష్‌బాబు, ఈవోపీఆర్డీ సుజాత, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మండల పరిషత్ కార్యాలయంలో ఉద్యోగులు, సిబ్బంది ఆమెకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

పట్టణ ఎస్సై శ్రీనివాసరెడ్డి బదిలీ

బాపట్ల, న్యూస్‌టుడే : బాపట్ల పట్టణ ఎస్సైగా పని చేస్తున్న కడప శ్రీనివాసరెడ్డిని కొల్లిపరకు బదిలీ చేస్తూ జిల్లా గ్రామీణ ఎస్పీ సీహెచ్ వెంకటఅప్పలనాయుడు సోమవారం ఆదేశాలు జారీ చేశారు. ఆయన మూడేళ్లుగా ఇక్కడ ఎస్సైగా పని చేస్తున్నారు.

ఆశలన్నీ జన్మభూమిపైనే..!

☛ నేటి నుంచి కార్యక్రమం ప్రారంభం ☛ దరఖాస్తు చేసి ఏడాది పూర్తి
☛ పింఛన్లు, కార్డుల కోసం అర్జీదారుల నిరీక్షణ

మంతెనవారిపాలెం గ్రామానికి చెందిన సీతమ్మ భర్త చనిపోయి ఏడాదవుతోంది. గత జనవరిలో నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో వృద్ధాప్య పింఛను కోసం దరఖాస్తు చేసుకొంది. రేషను కార్డులో వయసు తక్కువగా ఉందని, పింఛను మంజూరు కాదని నెల తర్వాత ప్రభుత్వ సిబ్బంది చెప్పారు. వితంతు పింఛనునైనా ఇచ్చి ఆదుకోవాలని ఆమె ప్రాధేయపడింది. రేషను, ఆధార్ కార్డులు అనుసంధానం కావడ లేదని సిబ్బంది మిన్నకుండిపోయారు. అయినా పింఛను వస్తుందన్న ఆశతో గ్రామసభ ఎప్పుడు నిర్వహిస్తారంటూ ఆరా తీస్తోంది. కాయకష్టం చేయలేని వయసులో పింఛను కోసం నిరీక్షిసోంది...

పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే

పిట్టలవానిపాలెం మండలంలో గతంలో నిర్వహించిన గ్రామసభల్లో ఇచ్చిన అర్జీలు ఇంకా పరిష్కారానికి నోచుకోలేదు. 14 గ్రామ పంచాయతీల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఇదిలా కొనసాగుతుండగానే మళ్లీ జన్మభూమి జాతరకు అధికారులు కార్యాచరణ రూపొందించారు. మంగళవారం నుంచి 'జన్మభూమి-మాఊరు' గ్రామసభల నిర్వహణకు కసరత్తు చేపట్టారు. అయితే, గతేడాది నిర్వహించిన సభల్లో స్వీకరించిన అర్జీల పరిష్కారంపై స్పష్టత లేకుండా గ్రామబాటకు పడుతున్నారు. దీంతో వృద్ధాప్య వితంతు, దివ్యాంగ, చేనేత పింఛన్లు, రేషన్‌కార్డు, గృహ నిర్మాణం తదితరాల మంజూరు కోసం దరఖాస్తు చేసిన అర్జీదారుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఏడాది నిరీక్షణకు ఫలితం దక్కుతుందో లేదోననే అయోమయం నెలకొంది.

వివరాల నమోదుతో సరి..

గతేడాది జనవరి 11 వరకు మండలంలో 4వ విడత గ్రామసభలు నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకు ఆయా గ్రామాల్లో అర్జీలు స్వీకరించారు. ప్రధానంగా వివిధ రకాల పింఛన్ల కోసం 352, రేషను కార్డులకు 493, ఇంటి నిర్మాణం మంజూరు కోరుతూ 389 దరఖాస్తులు అందాయి. అన్ని శాఖలకు కలిపి మొత్తం 1,234 అధికారులకు చేరాయి. వాటిలో రేషను కార్డుల దరఖాస్తులు పరిశీలించిన యంత్రాంగం అర్హులైన వారి జాబితాను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. పింఛన్లు, గృహ నిర్మాణాల వివరాలు ఆప్‌లోడ్ చేశారు. ఇక తమ బాధ్యత తీరిందంటూ అధికారులు చేతులు దులుపుకొన్నారు. ఈలోగా కొత్తగా పెళ్లి చేసుకొన్న జంటలు, సాంకేతిక కారణాలతో కార్డులు మధ్యలో ఆగిన పేదలు రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకొన్నారు. ప్రభుత్వ పథకాల్లో లబ్ధి పొందాలంటే తప్పనిసరిగా రేషను కార్డు ఉండాలన్న నిబంధనతో అడపాదడపా గ్రామ స్థాయిలో జరిగే ప్రభుత్వ సమావేశాల్లోనూ రేషను కార్డు కోసం నిరంతరాయంగా అర్జీలు ఇచ్చారు. వాటి అజాపజా లేకపోవడంతో కనీసం ఈ జన్మభూమిలోనైనా కొత్త కార్డులు చేతికొస్తాయనే ఆశ కొందరు అర్జీదారుల కళ్లల్లో కనిపిస్తోంది. కేవలం గృహనిర్మాణ పథకంలో ఇల్లు మంజూరుకు 389 దరఖాస్తులు రాగా 300 ఇళ్లు మంజూరు చేశారు.

నూతన నిబంధనలతో ఇబ్బందులు

ఇదిలా ఉండగా పింఛన్ల మంజూరులో కొత్త నిబంధనలు జారీ కావడంతో అర్హులకు సంక్షేమ ఫలాలు దూరమయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. ఒక రేషన్ కార్డులో ఉన్న సభ్యుల్లో ఒక్కరికి మాత్రమే పింఛను మంజూరు చేయాలని మార్గదర్శకాలు వెలువడ్డాయి. ఇంటి మంజూరులోనూ ఇవే నిబంధనలు పాటిస్తుండటంతో అర్హులు ఇబ్బంది పడుతున్నారు. దీంతో తండ్రీకొడుకులు కుటుంబాలు కలిపి ఉన్న కార్డుదారులు వేర్వేరు కార్డుల కోసం మీసేవలో దరఖాస్తు చేసుకోవడం, పిదప తహశీల్దారు, పౌరసరఫరాల శాఖ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణతోనే కాలయాపన జరుగుతోంది. దీంతో అర్హత కలిగిన వితంతు, వృద్ధాప్య, దివ్యాంగ ఏ తరహా పింఛనుకైనా నోచుకోవడం లేదు. ఉదాహరణకు బీవీపాలెం గ్రామానికి చెందిన మంగమ్మ భర్త కనకయ్య ఏడాది క్రితం మరణించగా ఆమె వితంతు పింఛను కోసం దరఖాస్తు చేసుకొంది. అయితే, ఆమె తండ్రి రేషన్ కార్డులో ఆమె పేరు ఉండటం, ఆమె చెల్లెలికి దివ్యాంగ పింఛను ప్రతినెలా వస్తుండటంతో మంగమ్మ అర్హత కోల్పోయింది. దీంతో తండ్రి కార్డు నుంచి పేరు తొలగింపు, అత్తమామల కార్డులో ఆమె పేరును, ఇద్దరి పిల్లల పేర్లను కలిపేందుకు సుమారు ఆర్నెల్లపాటు నిరీక్షించాల్సి వచ్చింది. అయినప్పటికీ అర్జీ పరిశీలించి పింఛను చేస్తారో లేదోననే ఆందోళన ఆమెలో వ్యక్తమవుతోంది. అలాగే, చందోలులో మరియమ్మ, దేవయాని, హుస్నీసాకు పింఛను మంజూరులో నిబంధనలు అడ్డంకిగా మారాయి.



గత జన్మభూమిలో అర్జీలు స్వీకరిస్తున్న రెవెన్యూ సిబ్బంది

అర్హులకు కార్డుల మంజూరు

గత జన్మభూమిలో స్వీకరించిన అర్జీలు పారదర్శకంగా విచారించి అర్హుల జాబితాలు అప్పట్లోనే రూపొందించామని తహశీల్దారు సుధారాణి, ఈవోపీఆర్డీ సుజాత తెలిపారు. ఈ మేరకు మంజూరు కోరుతూ ఆన్‌లైన్‌లో జాబితాలు ఆప్‌లోడ్ చేయించామన్నారు. అర్హులకు రేషను కార్డులు, పింఛన్లు మంజూరవుతాయని స్పష్టం చేశారు. నేడో రేపో మంజూరు జాబితాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ విషయంలో అర్జీదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

- తహశీల్దారు, ఈవోపీఆర్డీ

ఉద్యోగుల సంక్షేమానికి కృషి

బాపట్ల, న్యూస్‌టుడే : ఉద్యోగుల సంక్షేమానికి ఏపీ ఎన్జీవోల సంఘం చేస్తున్న కృషి అభినందనీయమని తహశీల్దారు తిరుమలశెట్టి వల్లయ్య అన్నారు. ఏపీ ఎన్జీవోల సంఘం ముద్రించిన క్యాలెండర్లు, డైరీలను తహశీల్దారు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో సమాజ సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సంఘం బాపట్ల శాఖ అధ్యక్షుడు పి.నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి, విశ్రాంత ఉద్యోగుల సంక్షేమానికి రాజీలేని పోరాటం చేస్తున్నామన్నారు. వివేక సర్వీస్ సొసైటీ కార్యదర్శి అంబటి మురళీకృష్ణ, ఏపీఎన్జీవోల సంఘం బాపట్ల శాఖ కార్యదర్శి ఇస్సాక్, కోశాధికారి పీవీవీఎస్ రాయుడు, మహిళా విభాగం అధ్యక్షురాలు వెంకటేశ్వరమ్మ, తెలుగునాడు విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న తహశీల్దారు వల్లయ్య, అధ్యక్షుడు నాగేశ్వరరావు తదితరులు

నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం

బాపట్ల, న్యూస్‌టుడే : యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో 2018 కాలమానిని మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.శ్రీనివాస్, ఎం.సురేష్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త ఏడాదిలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తామన్నారు. ఉపాధ్యాయులు సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వినయ్‌కుమార్, నాయకులు రవిబాబు, వెంకటేశ్వరరావు, ప్రసాదుబాబు, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ దైనందిని ఆవిష్కరణ

కర్లపాలెం, నూస్‌టుడే : ఉపాధ్యాయులకు, 10వ తరగతి విద్యార్థులకు ఉపయోగపడేలా యూటీఎఫ్ మండల శాఖ నూతన దైనందిని, క్యాలెండర్, పదో తరగతి నమూనా పేపర్లు అందించడం అభినందనీయమని ఎంఈవో మనోరంజని పేర్కొన్నారు. మండల విద్యావనరుల కేంద్రంలో సోమవారం యూటీఎఫ్ మండల శాఖ దైనందిని, క్యాలెండర్, ఎస్ఎస్‌ఎస్సీ నమూనా పేపర్లను ఆమె ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల శాఖ నాయకులు పాల్గొన్నారు.

పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే : ఉపాధ్యాయుల సమస్యలను యూటీఎఫ్ నాయకులు ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో ముందుండాలని ఎంఈవో వుయ్యూరి వెంకటేశ్వరరావు కోరారు. స్థానిక విద్యా వనరుల కేంద్రంలో సోమవారం యూటీఎఫ్ మండల శాఖ దైనందినిని సోమవారం ఆయన ఆవిష్కరించారు. బడి బయట పిల్లలను బడిలో చేర్పించుటలో, నూరుశాతం ఉత్తీర్ణత సాధించుటలో సంఘాల నాయకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అధ్యక్షుడు అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కాలేషా, గౌరవ అధ్యక్షుడు పాల్, కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేటి తరానికి కలాం ఆదర్శనీయుడు

బాపట్ల పట్టణం, న్యూస్‌టుడే : విద్య ప్రతి ఒక్కరి దరి చేరాలన్న మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం నేటి తరానికి ఆదర్శప్రాయుడని అబ్దుల్ కలాం బాపట్ల ఫౌండేషన్ ఛైర్మన్ పఠాన్ రాజేష్ పేర్కొన్నారు. పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయం సమీపంలో కలాం విగ్రహం వద్ద నూతన సంవత్సర కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు సిరాజ్, మొహిద్దీన్, సలార్‌బేగ్, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు. జమ్ములపాలెం ఆర్వోబీ వద్ద అంబేడ్కర్ సేవాసమాజం ఆధ్వర్యంలో నూతన సంవత్సర కేకు కోసి మిఠాయిలు పంపిణీ చేశారు. నాయకులు జెట్టి జోసఫ్, సీహెచ్ బాబూరావు, ఎం.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేకాధికారిగా ఉషారాణి

పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే : మండలంలో మంగళవారం నుంచి 11 వరకు జరిగే 5వ విడత జన్మభూమి-మాఊరు సభలకు ప్రత్యేక అధికారిగా బాపట్ల వరి పరిశోధన కేంద్రం ఏడీఏ ఉషారాణిని నియమించినట్లు ఇన్‌ఛార్జి ఎంపీడీవో గణేష్‌బాబు తెలిపారు. ఆమె గతంలో 3, 4వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమాలకు కూడా ప్రత్యేక అధికారిగా వ్యవహరించారు.

ఈనాడు దినపత్రిక కావలసిన వారు ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
96523 33114, 92912 28804
ఈనాడు టోల్ ఫ్రీ 1800-425-8888
ప్రతిరోజు ఉదయం 9 గం. నుండి సాయంత్రం 5.30 గం.ల వరకు
మీకు ఏ ఖర్చు లేకుండా మాట్లాడవచ్చు

(Dwaraka) https://t.me/telugudailynews

బాపట్ల

ధర వరలు

(నిన్నటివి) కాకరకాయ-30, గోరుచిక్కుడు-30, టమాట-14, బెండకాయ-40, దోసకాయ-25, వంకాయ-40, సన్నవంకాయ-30, బంగాళాదుంప-18, దొండకాయ-20, పచ్చిమిర్చి-25, క్యాబేజీ-25, బీరకాయ-50, క్యారెట్-60, మునగకాయ-140(కేజీ), సొరకాయ(1)-20, పొట్లకాయ(1)-20. చేపలు కిలో(రూ.లలో): మొయ్యిలు-330, బొచ్చలు-320, మోసులు-260, బంగారు తీగలు-170, కొరమేను-250 రొయ్యలు కిలో (రూ.లలో): టైగర్ -500, సామ్మేలే-250, చిన్నరొయ్య-170 పూలు (రూ.లలో): మల్లెలు-15, కనకాంబ్రాలు-20, విరజాజి-15, గులాబి (వంద)-250

మీ ఇంట్లో శుభకార్యమా...
వేడుక ఏదైనా వేదిక ఏదైనా...
పుట్టినరోజు, వివాహము, పదవీ విరమణ
వంటి శుభసందర్భాలకు ఈనాడులో
తక్కువ ఖర్చుతో ప్రకటనలు ఇవ్వండి.
వివరాలకు సంప్రదించండి 98499 10581
80087 09717



ఎమ్మెల్సీని గజమాలతో సత్కరిస్తున్న నేతలు



ఎమ్మెల్యే కోన రఘుపతిని సన్మానించి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు



ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డికి..

అంబరాన్నంటిన నూతన సంవత్సర వేడుకలు

బాపట్ల, న్యూస్‌టుడే : నియోజకవర్గ ప్రజలు సోమవారం కొత్త ఏడాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. యువత సందడి చేశారు. గ్రామాల్లో మహిళలు రంగవల్లులు వేసి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్, ఎమ్మెల్యే కోన రఘుపతి, ఎంపీపీ విజేత, తెదేపా నేత, వేగేశన ఫౌండేషన్ అధ్యక్షుడు వేగేశన నరేంద్ర వర్మ, శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధన్ రెడ్డి, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ముప్పలనేని శేషగిరిరావు, పురపాలక అధ్యక్షురాలు మల్లీశ్వరి, భాజపా ఓబీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు బీఎస్ఆర్ యాదవ్, మోదుగుల విద్యాసంస్థల కరస్పాండెంట్ బసవపున్నారెడ్డి, ఏపీ కల్లుగీత కార్మిక సహకార ఆర్థిక సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు జేపీ గౌడ్ తదితర ప్రముఖులు నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. కేకులు కోశారు. డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ గంగాధరం కేకు కోసి సిబ్బందికి పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీల నాయకులు, కార్యకర్తలు, కార్యాలయాల ఉద్యోగులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కర్లపాలెం, నూస్‌టుడే : కర్లపాలెంలో మండల స్థాయి అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు తహశీల్దారు నూనె వెంకటప్రసాదు, ఎంపీడీవో పులి శరత్ బాబును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేను కలిసేందుకు బాపట్ల పయనమయ్యారు. తెదేపా మండల అధ్యక్షుడు నక్కల వెంకటస్వామి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిపారు. వైకాపా మండల అద్యక్షుడు దొంతిబోయిన సీతారామిరెడ్డి మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

పేరలి(కర్లపాలెం): నూతన సంవత్సరంలో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని తెదేపా మండల అధ్యక్షుడు నక్కల వెంకటస్వామి అన్నారు. పేరలిలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన పాల్గొని పార్టీ నాయకులతో కలిసి కేకు కోశారు. గ్రామంలోని ప్రజలందరూ కలసి మెలసి ఎటువంటి గొడవలు లేకుండా జీవించాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ పేరలి అధ్యక్షుడు భూపతిరావు, మద్దిబోయిన బుల్లియ్య, చిట్టియ్య, శేషయ్య, మేకల ప్రతాప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఏపీ కల్లుగీత కార్మిక సహకార ఆర్థిక సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు జేపీగౌడ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నేతలు



కేకు కోస్తున్న డీఎస్పీ గంగాధరం



పోతనకట్టవారిపాలెంలో రామాలయం వద్ద ముగ్గు వేస్తున్న మహిళలు

ఆకట్టుకొన్న రంగవల్లులు

పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే : నూతన సంవత్సరానికి స్వాగతం పలుగుతూ మండలంలోని పలు గ్రామాల్లో మహిళలు ఇళ్ల ముంగిట వేసిన రంగవల్లులు ఆకట్టుకొన్నాయి. 2017కి వీడ్కోలు పలుకుతూ 2018కు స్వాగతం పలికేలా శనివారం తెల్లవారుజాము నుంచే చిన్నాలు పెద్దలు ఇళ్ల ముంగిట, రహదారులపై రంగురంగులతో ముగ్గులు వేశారు. చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. పోతనకట్టవారిపాలెం రామాలయ ఆవరణలో గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పోటాపోటీగా ముగ్గులు వేశారు.

20 వేల మందికి శిక్షణ



మాట్లాడుతున్న డీజీ చక్రపాణి

బాపట్ల, న్యూస్‌టుడే : నూతన రాష్ట్రాభివృద్ధికి మానవ వనరులు చాలా కీలకమైనవని బాపట్లలోని ఏపీ మానవ వనరుల అభివృద్ధి సంస్థ డీజీ డి.చక్రపాణి అన్నారు. ఏపీ హెచ్ఆర్డీఐలో సోమవారం నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు సంస్థ ఆధ్వర్యంలో 236 శిక్షణ కార్యక్రమాల ద్వారా 20 వేల మందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో 22 వేల మంది అధికారులకు శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకొన్నామన్నారు. విశాఖపట్నం, శ్రీకాళహస్తి, పోలవరంలో ప్రాంతీయ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. వందల మంది అధికారులకు శిక్షణ ఇస్తున్నామని వివరించారు. విశ్వవిద్యాలయాలతో అవగాహన ఒప్పందాలు చేసుకుని ఏపీహెచ్ఆర్డీ సంస్థ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. తొలుత సంస్థ కార్యాలయంలో ఆయన కేకు కోశారు. కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ డబ్ల్యూజీకే మూర్తి, ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి పీసీ సాయిబాబు, అధికారులు జి. సుబ్బయ్య, వి.సత్యనారాయణ, రవికుమార్, ప్రసాదబాబు, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీ

ఏట్రవారిపాలెం(కర్లపాలెం) : నిరుపేదలు సంక్రాంతి పండగ ఆనందంగా జరుపుకోవడానికి చంద్రన్న సంక్రాంతి కానుకను ప్రభుత్వం అందజేస్తోందని ఏట్రవారిపాలెం తెదేపా గ్రామ అధ్యక్షుడు పిట్టు వెంకట్వేరరెడ్డి పేర్కొన్నారు. గ్రామంలో సోమవారం ఆయన పార్టీ నాయకులతో కలసి చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీ చేశారు. చిమట గోపీకృష్ణ, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

కుటుంబాల ఆర్థికాభివృద్ధికి కృషి

బాపట్ల పట్టణం : ప్రతి కుటుంబం ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం అందజేస్తున్న పథకాల ప్రతిఫలం వందశాతం అందేలా పనిచేస్తామని వెలుగు ప్రాజెక్టు ఏపీఎం ఇనగంటి లక్ష్మి పేర్కొన్నారు. పట్టణంలోని కార్యాలయంలో సోమవారం ఆమె మాట్లాడుతూ మండలంలోని 1575 సంఘాలను బలోపేతం చేస్తామన్నారు. ఈ ఏడాది ప్రతి కుటుంబం ఆర్థికాభివృద్ధి సాధించేందుకు 723 సాధికార మిత్రలు పనిచేస్తారన్నారు. జన్మభూమి సభల్లో మిత్రలను పరిచయం చేయనున్నట్లు ఆమె వివరించారు.

TET+DSC SGT/PAPER-I
V.S
88863 52434

అనాథ బాలురకు చేయూత

బాపట్ల, న్యూస్‌టుడే : నూతన సంవత్సర వేడుకలను అనాథ బాలుర మధ్య ఏజీ ఇంజినీరింగ్ కళాశాల పూర్వవిద్యార్థులు జరుపుకోవటం అభినందనీయమని కళాశాల ఏడీ ఎ.మణి అన్నారు. విజయలక్ష్మీపురంలో ఎయిమ్ ఫర్ సేవా వసతి గృహంలో అనాథ విద్యార్థులకు ఏజీ ఇంజినీరింగ్ పూర్వవిద్యార్థుల ఆధ్వర్యంలో నిత్యావసర సరకులు, టవల్స్, చాపలు, ఇన్వర్టర్, బ్యాటరీలను ఏడీ సోమవారం అందజేశారు. అనంతరం కేకు కోసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఆచార్యులు జి.రవిబాబు, పీడీ ఐఎస్ నాయుడు, వసతిగృహం బాధ్యుడు ఎన్.కోటేశ్వరరావు, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు. బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల, మహిళా ఇంజినీరింగ్ కళాశాల, ఏజీ కళాశాలలో విద్యార్థులు నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా జరిపారు.



విద్యార్థులకు టవల్స్, చాపలు, నిత్యావసరాలు అందజేస్తున్న ఏడీ మణి, ఏజీ ఇంజినీరింగ్ కళాశాల పూర్వవిద్యార్థులు

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



అలంకరణలో యెన్నాడమ్మ అమ్మవారు

పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే : నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా ఖాజీపాలెంలోని శ్రీయెన్నాడమ్మ, చందోలు, పిట్టలవానిపాలెం, జి.ఎన్.పాలెంలోని బండ్లమ్మ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కొత్త బియ్యంతో పొంగళ్లు పొంగించి అమ్మవార్లకు నైవేద్యాలు పెట్టి మొక్కులు తీర్చుకొన్నారు. అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ చేశారు. ఖాజీపాలెంలోని శ్రీకాశీ విశ్వనాథ స్వామి దేవస్థానంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు.

పేదల సంక్షేమమే ధ్యేయం

బాపట్ల, న్యూస్‌టుడే : ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ద్వారా సమాజంలో అట్టడుగు వర్గాలు, పేదల సంక్షేమమే ధ్యేయంగా భాజపా పనిచేస్తోందని ఆ పార్టీ పట్టణాధ్యక్షుడు ఆవుల వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని ఐదో వార్డు రైలుపేటలో భాజపా జెండాను నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. రెల్లికాలనీలో పురపాలక ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదవి సమాజం గర్వించే స్థాయికి ఎదగాలన్నారు. భాజపా మండల అధ్యక్షులు సత్యనారాయణ, సాయి, కరీముల్లా, నాయకులు ఫణిరాజశయన్, శ్రీనివాసరావు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరిస్తున్న భాజపా పట్టణాధ్యక్షుడు వెంకటేశ్వర్లు

రమేష్ హాస్పిటల్స్ డయాబెటిక్ & జనరల్ మెడిసిన్ క్లినిక్

డా|| బి.వి.సుధీర్
MD, AC Diab
డయాబెటిక్ & జనరల్
ప్రతి బుధవారం & శుక్రవారం ఉ|| 10 గం|| - మ|| 1 గం|| వరకు అందుబాటులో ఉంటారు.
ల్యాబ్ & ఇ.సి.జి. పరీక్షలు చేయబడును.
గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్, బాపట్ల.
అపాయింట్‌మెంట్ కొరకు 703 666 1591

(Dwaraka) https://t.me/telugudailynews

చిలకలూరిపేట

ఎస్టీయూ క్యాలెండరు ఆవిష్కరణ

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం విడుదల చేసిన సంఘం డైరీ, క్యాలెండర్‌ను పురపాలక సంఘ ఛైర్‌పర్సన్ గంజి చెంచుకుమారి సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు ఇనకల్లు అంకమ్మరావు, మూడావత్ బాలూనాయక్, సాగర్, అక్కయ్య, అనిల్, పోటు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

7న విశ్వబ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం సభ

చిలకలూరిపేట పట్టణం: స్థానిక ప్రత్తిపాటి గార్డెన్స్‌లో ఈ నెల 7న నియోజకవర్గస్థాయి విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) ఆత్మీయ సమ్మేళనం జరగనుంది. దీనికి సంబంధించి గోడపత్రికను రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు సోమవారం ఆవిష్కరించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు పూసపాటి బాలాజీ, పట్టణ అధ్యక్షుడు మేడూరి వాసుదేవరావు, వీరభద్రాచారి, సుధాకర్ పాల్గొన్నారు.

నూతన వేడుకల్లో నేతల సందడి



మంత్రికి పురపాలిక ఛైర్‌పర్సన్ దంపతుల శుభాకాంక్షలు



కేకు కోస్తున్న వైకాపా నేత మర్రి రాజశేఖర్



కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో...

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో కొత్త సంవత్సర వేడుకలను సోమవారం ఉత్సాహ భరిత వాతావరణంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. వివిధ పార్టీలకు చెందిన అభిమానులు వారి నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పేందుకు పోటీపడ్డారు. పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ సంఘాల నాయకులు ఇలా ప్రతిఒక్కరూ కూడా నూతన సంవత్సరాన్ని ఘనంగా జరుపుకున్నారు. కేకును కోసి స్వీట్లు పంచిపెట్టుకున్నారు.

★ తెదేపా ఆధ్వర్యంలో జరిగిన వేడుకలు రాష్ట్ర మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఇంటి వద్ద ఘనంగా జరిగాయి. మంత్రికి శుభాకాంక్షలు చెప్పేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడంతో ఆ ప్రాంతమంతా జనంతో నిండిపోయింది. పురపాలిక ఛైర్‌పర్సన్ గంజి చెంచుకుమారి, మార్కెట్‌యార్డు ఛైర్మన్ విడదల లక్ష్మీనారాయణ, విడదల రజనిలు శుభాకాంక్షలు తెలిపారు. యడ్లపాడు నాదెండ్ల, చిలకలూరిపేట మండలం, పట్టణంతో రాష్ట్రస్థాయిలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి ప్రత్తిపాటి భారీ కేకుకోసి పంచిపెట్టారు. పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు మల్లెల రాజేష్‌నాయుడు, సమద్‌ఖాన్, ఇతర నాయకులు నెల్లూరి సదాశివరావు, తోట బ్రహ్మస్వాములు, రెహమాన్‌తో పాటు వివిధ హోదాలలోని నాయకులు పాల్గొన్నారు.

★ పట్టణంలోని వైకాపా ఆధ్వర్యంలో 34వ వార్డు చెరువు రోడ్డులోని వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రి రాజశేఖర్ ఇంటి వద్ద వేడుకలు జరిగాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి మర్రికి పూలదండలు వేసి శుభాకాంక్షలు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు ఎబీటీ సుభాని అధ్యక్షతన పార్టీ సీనియర్ నాయకులు బేతంచర్ల రామకోటేశ్వరరావు, డాక్టర్ ముప్పాళ్ళ హనుమంతరావు, గురుస్వామి పాల్గొన్నారు. లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ అధ్యక్షుడు మాదాసు భానుప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్రీయ జనక్రాంతి పార్టీ ఆధ్వర్యంలో



మంత్రికి పుష్పగుచ్ఛం ఇస్తున్న శాసన మండలి సభ్యులు ఎ.ఎస్.రామకృష్ణ, మిర్చి యార్డు ఛైర్మన్ ఎం. సుబ్బారావులు

నిర్వహించిన వేడుకల్లో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ గౌస్ పాల్గొన్నారు. స్థానిక పురపాలకసంఘ పార్టీ కార్యాలయంలో కమిషనర్ నామా కనకారావు జరిగిన వేడుకల్లో కార్యాలయ సిబ్బంది, గుత్తేదారులు, పురపాలకసంఘ ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు. ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో పండరీపురం 1వ లైన్‌లో ఆదివారం రాత్రి వేడుకలు జరుపుకున్నారు. ఘంటా జగన్నాథరావు కేక్‌కోశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు శోభారాణి, దండా రమాదేవి, అనంతలక్ష్మిలు పాల్గొన్నారు.



నాదెండ్ల : బాలయేసు చర్చిలో కేకు కోస్తున్న సీఐ తదితరులు

చిలకలూరిపేట గ్రామీణ: రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటికి సోమవారం చిలకలూరిలూరిపేటలో జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయశాసన మండలి సభ్యులు ఎ.ఎస్.రామకృష్ణ, మిర్చి యార్డు ఛైర్మన్ మన్నవ సుబ్బారావు, రాష్ట్ర తెదేపా నాయకులు రాయపాటి రంగబాబు, ఆర్జేడీ శ్రీనివాసరెడ్డి, డీఈవో గంగాభవాని, గుంటూరు నగరపాలక కమిషనర్ అనూరాధ, డీఆర్‌వో నాగబాబు, ఐపీఎస్ అధికారి నారాయణ్ నాయక్, డీఆర్‌డీఏ పీడీ హబీబ్‌బాష, విజిలెన్స్ ఎస్పీ శోభామంజరి, డీఎస్‌వో చిట్టిబాబు, పశు సంవర్ధకశాఖ జేడీఏ రజని కుమారి, గృహ నిర్మాణ పీడీ రాజేశ్వరరావు తదితరులు మంత్రిని కలిసి పుష్పగుచ్ఛాలు, మొక్కలు, పూలదండలతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

యడ్లపాడు: మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పిల్లి స్టీఫెన్ కరుణాకర్ కేకు కోశారు. కార్యాలయ సిబ్బంది పరస్పరం కొత్త సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు. జగ్గాపురంలో ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జానకీధరరావు కేకు కోసి విద్యార్థులకు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు ఉదయం నుంచే పెద్దఎత్తున మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రి రాజశేఖర్‌ల ఇళ్లకు వెళ్లి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

నాదెండ్ల, న్యూస్‌టుడే : మండల పరిధిలోని 15 పంచాయతీల్లో కొత్త సంవత్సర వేడుకలను ఆదివారం అర్ధరాత్రి నుంచే ఘనంగా నిర్వహించారు. నాదెండ్ల, గణపవరం, సాతులూరు, చందవరం, చిరుమామిళ్ల, గొరిజవోలు, జంగాలపల్లె, సంకురాత్రిపాడు, తూబాడు, కనపర్రు, బుక్కాపురం, ఎండుగుంపాలెం, ఇర్లపాడు, అమీన్‌సాహెబ్‌పాలెం, అప్పాపురం గ్రామాల్లోని చర్చిల్లో సోమవారం ఉదయం ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. కనపర్రు బాలయేసు పుణ్యక్షేత్రంలో చిలకలూరిపేట గ్రామీణ సీఐ శోభన్‌బాబు, ఎస్సై కొమ్మాలపాటి చంద్రశేఖర్ స్థానిక మత గురువు ఫాదర్ యద్దనపల్లి వరప్రసాదు సంయుక్తంగా కేకు కోసి కొత్త ఏడాదికి స్వాగతం పలికారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, వైకాపా నాయకుడు మర్రి రాజశేఖర్, కాంగ్రెస్ ఇన్‌ఛార్జి రాధాకృష్ణ, భాజపా నాయకులు పోట్రు పూర్ణచంద్రరావు, యార్డు ఛైర్మెన్ విడదల లక్ష్మీనారాయణ, మాజీ ఛైర్మెన్ మానం వెంకటేశ్వర్లుకు ఆయా పార్టీల కార్యకర్తలు పూలమాలలు వేసి, పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు. మండల కార్యాలయాల్లో వేడులను ఘనంగా నిర్వహించారు. తహశీల్దారు మేడూరి శిరీష, ఎంపీడీవో కాశయ్య, ఎస్సై కొమ్మాలపాటి చంద్రశేఖర్, ఎంఈవో ఇస్సారపు ఆంజనేయులు, సీడీపీవో సులోచనకు సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

ప్రజలంతా సంతోషంగా ఉండాలి

మంత్రి ఇంటి వద్ద సంబరాలు



యువత తెచ్చిన కేక్‌ను కోస్తున్న మంత్రి ప్రత్తిపాటి

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రజలంతా సంతోషంగా ఉండేలా తెదేపా ప్రభుత్వం, చంద్రబాబునాయుడు నాయకత్వంలో అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. చిలకలూరిపేటలో తనను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన ప్రజా ప్రతినిధులు, తెదేపా నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి సోమవారం మాట్లాడారు. ప్రతి నియోజకవర్గాన్ని ప్రగతిపథకంలో నడిపించేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో ఇప్పటికే పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశామన్నారు. పార్టీలకు అతీతంగా అందరికి ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామన్నారు. వేలాది మంది ప్రజలు తనపై ఉన్న అభిమానంతో వచ్చారని, వారి అందరి ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసి రుణం తీర్చుకుంటానన్నారు.

పార్టీ నాయకులు, కార్యకర్తలతో కిక్కిరిసిన నివాసం: మంత్రికి శుభాకాంక్షలు తెలిపేందుకు ఒక్కసారిగా నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజాప్రతినిధులు తరలిరావడంతో మంత్రి నివాసం, పండరీపురంలోని రహదారి కిక్కిరిసిపోయింది. నరసరావుపేట ఆర్డీవో జి. రవీంద్ర, డీఎస్పీ కె.నాగేశ్వరరావు, సీఐలు శోభన్‌బాబు, సురేష్‌బాబు, ఆర్‌వీఎసం డీవో పి.రమేష్, ఉర్దూ డీఐ ఎండీ ఖాశీం, పంచాయతీరాజ్ డీఈ కుర్రా కేశవరావు, ఆర్‌అండ్‌బీ డీఈ పున్నయ్యచౌదరి, తహశీల్దార్‌లు వెంకయ్య, శిరీష, రామాంజనేయులు, ఎంపీడీవోలు వసంతలక్ష్మి, ఎంపీపీ యలగాల సాంబయ్య, జడ్పీటీసీ సభ్యురాలు రాయిపూడి సుజ్ఞానమ్మ, నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మూడు మండలాల తెదేపా అధ్యక్షులు జవ్వాజి మదన్, ముద్దన నాగేశ్వరరావు, బండారు సత్యనారాయణ, అన్ని గ్రామాల తెదేపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వేడుకల్లో పాల్గొన్నారు.



మంత్రితో డీఎస్పీ నాగేశ్వరరావు, సీఐలు, ఎస్సైలు

ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి దుర్మరణం

సాతులూరు (నాదెండ్ల), న్యూస్‌టుడే : కర్నూలు-గుంటూరు జాతీయ రహదారిపై నాదెండ్ల మండలం సాతులూరు వద్ద అర్ధరాత్రి ఓ పాదచారుణ్ని ద్విచక్ర వాహనం ఢీకొనడంతో దుర్మరణం చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సాతులూరు గ్రామానికి చెందిన బండారు జగన్నాథం(63) గొర్రెలు మేపుకుంటూ జీవిస్తున్నాడు. ఆదివారం రాత్రి అతని మందలోని ఓ గొర్రె పొటేలు తప్పిపోవడంతో దాన్ని వెతికేందుకు కేజీ రోడ్డు ప్రాంతానికి వెళ్లాడు. ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో ఎదురుగా వచ్చిన ఓ ద్విచక్ర వాహనం అదుపు తప్పి అతడ్ని ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడ్డ క్షతగాత్రుణ్ని నరసరావుపేట వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ చనిపోయాడు. మృతదేహానికి సోమవారం పంచనామా నిర్వహించారు. మృతుని సోదరుడు కోటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాదెండ్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు. సంఘటనకు కారణమైన ద్విచక్ర వాహన చోదకుడ్ని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం. మద్యం మత్తులో ఈ ప్రమాదం జరిగిందని గ్రామస్థులు చర్చించుకుంటున్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

యడ్లపాడు: నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం మండలంలోని పలు ఆలయాల్లో, చర్చిలో ప్రార్థనలు నిర్వహించారు. బోయపాలెం పార్వతీదేవి ఆలయంలో అమ్మవారిని పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయాన్నే పెద్దఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజల్లో పాల్గొన్నారు. హరిహరక్షేత్రంలోని ఉపాలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు. తిమ్మాపురం, యడ్లపాడు, కారుచోల, సొలస గ్రామాల చర్చిల్లో ఆదివారం అర్ధరాత్రి ప్రార్థనలు నిర్వహించారు. కొత్త సంవత్సరం సందర్భంగా గ్రామాల్లో యువత సందడి వాతావరణలో ఒకరికొకరు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



హరిహరక్షేత్రంలో స్వామి అలంకరణ

ఈనాడు దినపత్రిక కావలసిన వారు ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
80085 50767, 91009 01723
ఈనాడు టోల్ ఫ్రీ 1800-425-8888
ప్రతిరోజూ ఉదయం 9 గం. నుండి సాయంత్రం 5.30 గం.ల వరకు
మీకు ఏ ఖర్చూ లేకుండా మాట్లాడవచ్చు

(Dwaraka) https://t.me/telugudailynews

చిలకలూరిపేట

నేడు సాతులూరుకు మంత్రి రాక

సాతులూరు (నాదెండ్ల), న్యూస్‌టుడే : మండల పరిధిలోని సాతులూరులో మంగళవారం నిర్వహించనున్న 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమానికి పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు వస్తున్నట్లు తెదేపా మండల శాఖ అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ తెలిపారు. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 8న జరగాల్సిన కార్యక్రమాన్ని మంత్రి పర్యటన సందర్భంగా మార్చామని చెప్పారు.



బంగారు భవితకు బాటలు

కొత్త సంవత్సరంలో యువకుల ఆలోచనలు

ప్రణాళిక బద్ధంగా భవిష్యత్తు కార్యాచరణ

చిలకలూరిపేట పట్టణం,న్యూస్‌టుడే

నూతన సంవత్సర వేడుకలను యువకులు ఎంతో ఉత్సాహంగా భరిత వాతావరణంలో జరుపుకున్నారు.

అలాగే వారి భవిష్యత్తు గురించి కూడా ప్రణాళికలను రూపొందించుకుంటున్నారు. 2017లో కంటే మెరుగైన విద్యను కొనసాగించేలా.. ఉద్యోగ అవకాశాలు పొందేందుకు మంచి శిక్షణ తీసుకుంటూ జీవితంలో స్థిరపడేలా కొత్త సంవత్సరంలో అడుగులు వేస్తున్నారు. కళాశాల విద్యార్థులు ఆయా కళాశాలల్లో స్నేహితులతో కలిసి ఎంతో ఉత్సాహంతో కొత్త సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. 2018లో అడుగుపెడుతున్న కొత్త సంవత్సరంలో పలువురి కళాశాల విద్యార్థుల ఆలోచనలు ఇలా ఉన్నాయి..

చదువుకు ప్రాధాన్యం..



నూతన ఏడాదిలో గతంలో కంటే ఎక్కువగా విద్యకు ప్రాధాన్యం ఇస్తాను. ఇంటర్ మొదటి సంవత్సరంలో కంటే ఎక్కువ మార్కులు సాధించాలని నిర్ణయించుకున్నాను. ఎంసెట్ కోచింగ్ కూడా తీసుకుంటాను. సమయాన్ని వృథా చేసుకోకుండా సద్వినియోగం చేసుకుంటూ భవిష్యత్తుకు ఉపయోపడే కంప్యూటర్ శిక్షణను కూడా తీసుకుంటాను.

- అంకిరెడ్డి శ్రావణి, ఇంటర్ రెండో సంవత్సరం


స్నేహితులతో సరదా గడుపుతూ చదువుతా..



సబ్జెక్టులకు సంబంధించి పూర్తిస్థాయిలో పట్టు సాధించేలా ప్రణాళిక బద్ధంగా చదువుతాను. ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించేందుకు నూతన సంవత్సరంలో ప్రణాళికను రూపొందించుకున్నాను. సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ క్రమం తప్పకుండా కళాశాలకు వెళ్తాను. స్నేహితులతో కలిసి సరదాగా గడుపుతూనే విద్యను కొనసాగిస్తా.

- అనంతలక్ష్మి, ఇంటర్

బద్ధకాన్ని వదిలిపెడతా..



కొత్త సంవత్సరంలో బద్ధకాన్ని తగ్గించుకుని పనులు చేసుకునేలా నిర్ణయించుకున్నారు. చదువు, ఇతర విషయాల్లో కూడా పూర్తిగా పద్ధతులను మార్చుకుని 2017 కంటే మెరుగ్గా పనులు చేసుకుంటాను. కుటుంబ సభ్యులకు కావాల్సిన సహాయం చేస్తూ మంచి మార్కులు వచ్చేలా చదువుకుంటాను. టీవీ, సినిమాలు తగ్గించుకుంటా.

- దీపిక, ఇంటర్



నూతన సంవత్సర వేడుకల్లో కళాశాల విద్యార్థులు

భవిష్యత్తు ఉపయోగపడే నిర్ణయాలు తీసుకుంటా



కొత్త ఏడాదిలో కంప్యూటర్‌లో మల్టీ మీడియా కోర్సును నేర్చుకోవాలని నిర్ణయించుకున్నాను. దీనిని పూర్తి చేసి, మంచి ఉద్యోగ ప్రయత్నాలు కూడా చేస్తాను. అనవసరంగా స్నేహితులతో తిరుగుతూ సమయం వృథా చేసుకోకుండా భవిష్యత్తుకు ఉపయోగపడే పనులు చేయాలనుకుంటున్నాను. ఓటు కార్డు కూడా తీసుకుంటాను. డిగ్రీలో మంచి మార్కులు సాధించేలా చదువుకుంటాను.

- కూనపరెడ్డి హేమంత్, డిగ్రీ చివరి సంవత్సరం

ఘనంగా ఉరుసు ఉత్సవాలు

కోట (యడ్లపాడు), న్యూస్‌టుడే : మండలంలోని కోట గ్రామంలో మెట్ల మార్గంపై ఉన్న హజ్రత్ సయ్యద్ పాచావలి బాబా వారి దర్గా ఉరుసు మహోత్సవం ఘనంగా జరిగింది. చారిత్రక ప్రాశస్త్యం కలిగిన ఈ దర్గా ఉరుసు ఉత్సవాలను ప్రతి ఏటా గ్యార్మీ పండుగ ప్రారంభమైన రెండో రోజున నిర్వహించటం ఆచారంగా వస్తోంది. ఆదివారం ఉదయం నుంచే ఉరుసు ఉత్సవాలు మొదలయ్యాయి. గ్రామస్థులే కాకుండా దూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో బాబాను సందర్శించారు. రాత్రి 12 గంటలకు ప్రత్యేక అలంకరణ చేసిన గుర్రంతో గ్రామ వీధుల్లో గంధ మహోత్సవాన్ని నిర్వహించారు. తెల్లవారుజామున దర్గాను చేరుకొని పూల బాసికాలను, గంధాన్ని బాబా సమాధిపై ఉంచి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం భక్తులకు పలు రకాల ప్రసాదాలను వితరణ చేశారు. ఉరుసు ఉత్సవాలకు వచ్చిన వేలాది మంది భక్తులకు దర్గా కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఏటా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఈ ఉరుసు ఉత్సవాలను గ్రామ ముజావర్లు షేక్ గుల్షావలి, మద్దినగర్ బాజీ, బాజీ షాహిద్, బ్యాటరీ వర్క్స్ షేక్ ఖాజా ఆధ్వర్యంలో జరిగాయి.



గుర్రంతో గంధ మహోత్సవం నిర్వహిస్తున్న ముజావర్లు

నేటి నుంచి గ్రామ సభలు

★ రెండు బృందాలుగా నిర్వహణ

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: చిలకలూరిపేట మండలంలో మంగళవారం నుంచి 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వసంతలక్ష్మి తెలిపారు. తనతోపాటు తహశీల్దార్ పీసీహెచ్ వెంకయ్య నాయకత్వంలో మండల అధికారులతో కూడిన రెండు బృందాలు గ్రామ సభలు నిర్వహిస్తాయన్నారు. ఈ నెల 2న కుక్కపల్లివారిపాలెం, వేలూరు, మానుకొండవారిపాలెం, 3న దండమూడి, గొట్టిపాడు, 4న గోపాళంవారిపాలెం, మద్దిరాల, 5న కావూరు, లింగంగుంట్ల, 6న గోవిందపురం, గంగన్నపాలెం, 7న తాతపూడి, రామచంద్రాపురం, 8న బొప్పూడి, మురికిపూడి, 9న రాజాపేట, పోతవరం, 10న కమ్మవారిపాలెం, యడవల్లి, 11న కట్టుబడివారిపాలెం, పసుమర్రు గ్రామాలలో జరుగుతాయన్నారు. ప్రతిరోజు ఉదయం 9గంటలకు గామసభలు ప్రారంభమవుతాయన్నారు. అధికారులంతా సూచించిన విధంగా పాల్గొనాలని ఆదేశించారు.

పేటలో నవతరం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: నవతరం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పట్టణంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రమణ్యం మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ పోరాడుతుందన్నారు. పార్టీకి మంచి భవిష్యత్తు ఉండేలా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ముందుగా పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గణేష్‌కుమార్, రంగప్రసాద్, వెల్లాల సాయి, చెన్నకేశవులు, రాంబాబు, సీహెచ్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నేతల నినాదాలు

నవోదయలో కొత్త సంవత్సర సంబరాలు



నవోదయలో కొత్త ఏడాది వేడుకలు



అలరించిన విద్యార్థుల నృత్యాలు

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: చిలకలూరిపేట మండలంలో కొత్త సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మద్దిరాల జవహర్ నవోదయ విద్యాలయలో ప్రిన్సిపల్ ఎన్‌వీడీ విజయ్‌కుమార్ కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యాలు ఆలరించాయి. అధ్యాపకులు ఆదినారాయణ, సుధీర్ కుమార్, లక్ష్మణరావు, శేఖర్ శర్మ, తదితరులు న్నారు. నూతన సంవత్సరం సందర్భంగా బొప్పూడి, మురికిపూడి, కావూరు, కమ్మవారిపాలెం తదితర గ్రామాలలో దేవాలయాలు భక్తులతో కిక్కిసాయి.

అన్ని కార్యాలయాల్లో

చిలకలూరిపేట తహశీల్దార్, పంచాయతీరాజ్ డీఈ, ఎంపీడీవో, ఆర్‌డబ్ల్యూఎస్, చిలకలూరిపేట గ్రామీణ సీఐ, మార్కెట్‌యార్డు, సీటీవో, సబ్ రిజిస్ట్రార్, ఎస్‌టీవో, ఎక్సైజ్ కార్యాలయాల వద్ద ఘనంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఆయా కార్యాలయాల సిబ్బంది ప్రధాన అధికారలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్‌జేడీ, డీఈవోలకు శుభాకాంక్షలు

చిలకలూరిపేటకు వచ్చిన ఆర్‌జేడీ శ్రీనివాసరెడ్డి, డీఈవో గంగాభవానీలకు సోమవారం స్థానిక ఎంఈవో కె.లక్ష్మి నూతన సంవత్సర శుభాకాంక్షలుతెలిపారు. పూలదండలు పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు వెంకయ్య చౌదరి, అంజినాయక్, పీఆర్‌టీయూ నాయకులు అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్‌జేడీ, డీఈవోలకు శుభాకాంక్షలు చెబుతున్న ఎంఈవో



సైకిల్‌యాత్ర బృందానికి స్వాగతం పలుకుతున్న మార్కెట్‌యార్డు ఛైర్మన్ విడదల లక్ష్మీనారాయణ

పేటకు చేరుకున్న సైకిల్‌యాత్ర

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణ కోసం- ఆరోగ్యం కాంక్షిస్తూ ఎస్‌పీఎఫ్ బృందం చేపట్టిన సైకిల్ యాత్ర సోమవారం ఉదయం చిలకలూరిపేటకు చేరుకుంది. గత నెల 27న శ్రీకాకుళంలో బయల్దేరిన యాత్ర అనంతపురం వరకు 1170 కి.మీ. మేర జరగనుంది. స్థానిక ఎన్ఆర్‌టీ సెంటర్‌లో వీరికి పట్టణంలోని వివిధ కళాశాల విద్యార్థులతోపాటు చిలకలూరిపేట మార్కెట్‌యార్డు ఛైర్మన్ విడదల లక్ష్మీనారాయణ, రజనిలు స్వాగతం పలికారు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పేటకు వచ్చిన బృందానికి అల్పాహార విందును ఏర్పాటు చేశారు. ఎస్‌పీఎఫ్ అధికారులు నరసింహారావు, కృష్ణమూర్తితో పాటు 70 మంది ఈ సైకిల్ యాత్రలో ఉన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

గురజాల

వృద్ధులకు నూతన వస్త్రాల అందజేత

గంగవరం (గురజాల), న్యూస్‌టుడే : మండలంలోని గంగవరం అక్షయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న వృద్ధాశ్రమంలోని వృద్ధులకు సోమవారం నూతన వస్త్రాలను అందజేశారు. ఆశ్రమ నిర్వాహకురాలు మల్లేశ్వరి వీటిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాస్టర్ పూదోట అనిల్ కుమార్, మద్దాలి రాంబాబు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నేతల రిలే నిరాహారదీక్ష

నారాయణపురం (దాచేపల్లి): ఎస్సీవర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ హైదరాబాద్‌లో చేస్తున్న ఆమరణ దీక్షకు మద్దతుగా సోమవారం మండలశాఖ నేతలు రిలేనిరాహార దీక్షలు ప్రారంభించారు. స్థానిక బంగ్లా కూడలి ప్రాంతంలో ఏర్పాటు చేసిన శిబిరంలో నేతలు ఎం.సత్యానందం, వి.అగస్టీన్, జె.శ్రీనివాసరావు, ఎం.పుల్లయ్య పాల్గొన్నారు.

అంబరాన్నంటిన సంబరాలు

★ వేడుకగా నూతన సంవత్సర వేడుకలు ★ కేకులు కోసిన యువకులు, చిన్నారులు



మాచవరం : కేకు కోస్తున్న యువకులు, మహిళలు



పిడుగురాళ్ల గ్రామీణ : కేకు కోస్తున్న చిన్నారులు



నూతన దుస్తుల్లో బాలికలు

మాచవరం, న్యూస్‌టుడే : నూతన సంవత్సరం 2018 స్వాగత వేడుకలు ఆదివారం అర్ధరాత్రి మండలంలోని ప్రజలు ఘనంగా నిర్వహించారు. యువకులు, పెద్దలు సంబరాలు చేసుకున్నారు. మందుబాబులు చిందులు వేశారు. అర్ధరాత్రి 12 గంటలు కాగానే యువకులు పెద్దఎత్తున కేరింతలు కొడుతూ ద్విచక్ర వాహనాలపై తిరిగారు. ఒకరినొకరు శుభాక్షాంక్షలు తెలిపారు. పలువురు కేకులు కోసి సంతోషం పంచుకున్నారు. మాచవరంలో ఆర్యవైశ్య సంఘం యువకులు కేకు కోసి అందరికీ పంచారు. నూతన సంవత్సర వేడుకలను పిల్లలతో కలిసి పంచుకున్నారు. అలాగే స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు టెలిఫోన్ ఎక్ఛేంజీపైన కేకు కోసి విందు చేసుకున్నారు.

పిడుగురాళ్ల గ్రామీణ : గతం గతః అనుకుంటూ..జరిగినదంతా మంచికే అనుకుంటూ వర్తమానానికి వందనం చెబుతూ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకుంటూ నూతన సంవత్సరానికి కొత్త ఆశలు.. ఆశయాలతో రెట్టింపు ఉత్సాహంతో పిడుగురాళ్ల పట్టణ, మండల ప్రజలు సోమవారం స్వాగతం పలికారు. అన్నిచోట్లా నూతన ఏడాది సంబరాలు అంబరాన్నంటేలా ఘనంగా చేశారు. చిన్నారులు, విద్యార్థులు నూతన వస్త్రాలు ధరించి సందడి చేశారు. పెద్దలు, పిల్లలు దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. పలు పాఠశాలల్లో విద్యార్థులు కేకులు కోసి శుభాకాంక్షలు తెలిపారు. పిడుగురాళ్ల మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ చింతలపూడి రాంమూర్తి, తెదేపా మండల కన్వీనరు మేకల వెంకట సాంబశివరావు, ఎంపీడీఓ పాండు కేకు కోసి సిబ్బందికి నూతన ఏడాది శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్‌హెచ్‌ఓ హనుమంతురావు, ఎస్సైలు రవీంద్ర, హరిబాబు, రఫి తమ పోలీసు సిబ్బందికి శుభాకాంక్షలు చెప్పారు. నూతన ఏడాది నేరాల నివారణకు అందరం కృషి చేద్దామని ఎస్‌హెచ్‌ఓ అన్నారు.

క్వారీ కార్మికుల ఆధ్వర్యంలో..

దాచేపల్లి : నూతన సంవత్సర వేడుకలను సోమవారం మండలం అంతటా ఘనంగా నిర్వహించారు. దాచేపల్లి, నడికూడి, నారాయణపురం సహా అన్ని గ్రామాల్లో ప్రజలు, మహిళలు, నేతలు, యువకులు, అధికారుల ఆధ్వర్యంలో కేకులు కోసి మిఠాయిలు పంచారు. నారాయణపురంలోని వడ్డెర కో ఆపరేటివ్ లేబర్ కాంట్రాక్టు సొసైటీ లిమిటెడ్ (జడ్ 721) కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో కార్మిక సంఘ నేతలు బత్తుల నరసింహారావు, ఓర్సు వెంకటేశ్వరరావు, వేముల ఏడుకొండలు, వేముల వాసు, ఇర్లా వెంకట్రావు, బత్తుల పరంధామయ్య, వేముల సత్యనారాయణ, పల్లపు నారాయణ, తమ్మిశెట్టి వెంకటకోటయ్య, బత్తుల శ్రీనివాసరావు పాల్గొన్నారు. యూటీఎఫ్ కార్యాలయంలో ఉపాధ్యాయ సంఘ నేతలు షేక్ మస్తాన్‌వలీ, వట్టెపు నాగేశ్వరరావు, సత్యానందం, పెరల్సన్, పీవీ నరసింహారావు పాల్గొన్నారు.

గురజాల : గురజాలలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులను ప్రజలు, కింది స్థాయి అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పూలదండలు వేసి అభిమానాన్ని చాటారు. గురజాల డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ ప్రసాద్ కేకు కోశారు. సీఐ రామారావు, ఎస్సై సాంబశివరావు పాల్గొన్నారు. ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ ఇ.మురళి కేకు కోయగా తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్.ఐ.లు, వీఆర్వోలు పాల్గొన్నారు. వీధుల్లో మహిళలు రంగవల్లులు అద్ది శోభాయమానంగా తీర్చిదిద్దారు.



పిడుగురాళ్ల గ్రామీణ : చిన్నారుల సందడి



గురజాల : కేకు కోస్తున్న డీఎస్పీ ప్రసాద్, సీఐ రామారావు



దాచేపల్లి : వడ్డెర కార్మికుల ఆధ్వర్యంలో ..

మోడల్ పేపర్ల పుస్తకావిష్కరణ



పుస్తకావిష్కరణలో ఉపాధ్యాయులు

జానపాడు (పిడుగురాళ్ల గ్రామీణ), న్యూస్‌టుడే : మండలంలోని జానపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన పదో తరగతి మోడల్ పేపర్ల పుస్తకాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింగరావు సోమవారం ఆవిష్కరించారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో రూపొందించిన ఇది పదో తరగతి విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణతతో పాటు పది జీపీఏ సాధించేందుకు ఉపాయోగపడుతుందని ఆయన అన్నారు. గణితం కోసం ప్రత్యేకంగా మోడల్ పేపర్స్‌ను తయారు చేసిన గణిత ఉపాధ్యాయులు గఫూర్, విశ్వరూపాచారి, రాజారమేష్, ఆదిలక్ష్మికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

రూ.16 కోట్లతో దాచేపల్లి అభివృద్ధి

దాచేపల్లి, న్యూస్‌టుడే : దాచేపల్లి మేజరు పంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.16 కోట్లను మంజూరు చేసినట్లు సర్పంచి షేక్ చాంద్‌బీ చెప్పారు. వాటిలో రూ.6 కోట్లతో భూగర్భ మురుగు కాల్వల నిర్మాణం, మిగతా రూ.10 కోట్లతో సిమెంట్ రోడ్లను నిర్మించనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గతేడాది దాచేపల్లి వచ్చిన సమయంలో స్థానిక సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆయనకు విన్నవించారు. దానికి స్పందించిన ముఖ్యమంత్రి ఈ నిధులను తాజాగా మంజూరు చేసినట్లు ఆమె చెప్పారు. వాటి పనులు కూడా సకాలంలో చేపట్టనున్నట్లు ఎంపీటీసీ మాజీ సభ్యుడు షేక్ మస్తాన్‌వలీ తెలిపారు.

4న పల్నాడు ముస్లిం మహిళా సాధికార సదస్సు

దాచేపల్లి, న్యూస్‌టుడే : దాచేపల్లి అరబ్బీ బాలికల పాఠశాల ఆధ్వర్యంలో 4న పల్నాడు స్థాయిలో ముస్లిం మహిళా సాధికార సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు ముఫ్తీ షేక్ యూనుస్ సబీలి, మౌలానా ముస్తఫా ఖాస్మి, అంజుమన్ కమిటీ అధ్యక్షుడు షేక్ ఫజులుల్లాబాషా చెప్పారు. మాచర్ల, గురజాల నియోజకవర్గాల స్థాయిలో స్థానిక అరబ్బీ పాఠశాలలో నిర్వహించే ఈ సదస్సుకు తెలంగాణ రాష్ట్రంలోని ముస్లిం మత మహిళా పెద్దలు పలువురు హాజరవుతారు. ఇస్లాంలో మహిళా ప్రాధాన్యం, అరబ్బీ, ఖురాన్‌ను చదువుకోవడం, ఆర్థిక ప్రగతిని సాధించడం తదితర అంశాల గురించి చర్చించనున్నారు. సదస్సుకు ముస్లిం మహిళలు హాజరు కావాలని కోరారు.

వైకాపా కార్యాలయంలో..

పిడుగురాళ్ల : పట్టణంలోని వైకాపా కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ సమన్వయకర్త కాసు మహేష్‌రెడ్డి కేకుకోసి పంచారు. నియోజకవర్గంలోని పార్టీ కన్వీనర్లు, నేతలు, కార్యకర్తలు వచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర వేడుకల్లో మాజీ ఎమ్మెల్సీ టి.జి.వి.కృష్ణారెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు వీరభద్రుని రామిరెడ్డి, పార్టీ కన్వీనర్లు చింతా రామారావు, చల్లా పిచ్చిరెడ్డి, రేపాల శ్రీనివాసరావు, కుందిర్తి గురవాచారి, ముడేల వెంకటేశ్వరరెడ్డి, నేతలు పాల్గొన్నారు.



కేకు కోస్తున్న మహేష్‌రెడ్డి

పురపాలిక అధ్యక్షురాలికి.. శుభాకాంక్షలు


పిడుగురాళ్ల : నూతన సంవత్సరం సందర్భంగా పురపాలక సంఘ అధ్యక్షురాలు భవనాసి హైమావతి, ఆమె భర్త యల్లారావుకు పట్టణంలోని పలువురు నేతలు, అధికారులు, వివిధ సంఘా సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. పురపాలక సంఘ కమిషనర్ కె.శివరామిరెడ్డి ఇతర సిబ్బంది, కౌన్సిలర్లు ఆమెకు పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. లైమ్, పల్వరైజింగ్, బులియన్ మార్కెట్, రైస్ మిల్లుల సంఘ సభ్యులు వచ్చి శుక్షాకాంక్షలు తెలిపారు.



పుష్పగుచ్ఛం అందజేస్తున్న కమిషనరు

ఆలయాల్లో భక్తిశ్రద్ధలతో పూజలు

దాచేపల్లి, న్యూస్‌టుడే : నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా సోమవారం మండలంలోని ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. దాచేపల్లి, నారాయణపురం జంట గ్రామాలు సహా అన్ని చోట్లా ఉన్న ఆలయాలకు భక్తులు, మహిళలు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. దంపతులు తమ పిల్లలతో సహా పాల్గొన్నారు. స్వామి వారికి భక్తిశ్రద్ధలతో అభిషేకాలు చేశారు. అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు.



దాచేపల్లి : గాయత్రీదేవికి పూజలు

ఈనాడు దినపత్రిక కావలసిన వారు ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
89780 55644, 79933 83842, 7888 39439
ఈనాడు టోల్ ఫ్రీ 1800-425-8888
ప్రతిరోజూ ఉదయం 9 గం. నుండి సాయంత్రం 5.30 గం.ల వరకు
మీకు ఏ ఖర్చూ లేకుండా మాట్లాడవచ్చు

(Dwaraka) https://t.me/telugudailynews



పిడుగురాళ్ల హాలో అశ్విని గంగామహల్ దాచేపల్లిలో... ఎంసీఏ, హాలో తిరుమల గురజాలలో... సత్యనారాయణ ఐనాక్స్
జయలక్ష్మి 2 కంట్రీస్ ఎంసీఏ అలంకార్ ఒక్కక్షణం రామకృష్ణ ఆక్సిజన్ 2 కంట్రీస్, ఎంసీఏ

గురజాల



భక్తిశ్రద్ధలతో మహాగణపతి హోమం



పూజలు చేస్తున్న పూజారి

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే : పట్టణ శివారులోని అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం మహాగణపతి హోమం, మహన్యాస పూర్వక పంచామృతాభిషేకాలు నిర్వహించారు. వీటితోపాటు చండిహోమం, నవగ్రహహోమం, సుబ్రమణ్య స్వామి హోమం, సత్యనారాయణ స్వామి హోమం నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి స్వామి దర్శించుకుని పూజలు చేశారు. మహా అన్నదానం వైద్యుడు ఉన్నం నాగమల్లేశ్వరరావు ప్రారంభించారు. సుమారు పదివేలమందికి అన్నదానం చేపట్టినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు జూలకంటి శ్రీనివాసరావు చెప్పారు.

చంద్రన్న విద్యాజ్యోతి పుస్తకాల పంపిణీ



పుస్తకాలు పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ సభ్యుడు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే : పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు చంద్రన్న విద్యాజ్యోతి స్టడీ మెటీరియల్‌ను జడ్పీటీసీ సభ్యుడు వీరభద్రుని రామిరెడ్డి పంపిణీ చేశారు. పాఠశాలలో చదివే 311 మంది విద్యార్థులకు వీటిని అందజేశారు. ఎంపీటీసీ సభ్యుడు తాడికొండ ఆంజనేయులురెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు కె. రామతులశమ్మ, ఆలీం బాషా, పి. మల్లారెడ్డి పాల్గొన్నారు.

నేడు 'జన్మభూమి- మా ఊరు' గ్రామసభ

పిన్నెల్లి, మోర్జంపాడు (మాచవరం), న్యూస్‌టుడే : 'జన్మభూమి-మాఊరు' ఐదో విడత కార్యక్రమం మంగళవారం పిన్నెల్లి, మోర్జంపాడులో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ దాసరి రాంబాబు తెలిపారు. పంచాయతీ కార్యాలయాల్లో నిర్వహించే గ్రామసభలకు ప్రజలు వచ్చి అధికారుల దృష్టికి సమస్యలు తీసుకు రావాలని కోరారు.

కోనంకి, పాతగణేశునిపాడు (పిడుగురాళ్ల గ్రామీణ) : మండల పరిధిలోని కోనంకి, పాతగణేశునిపాడు గ్రామాల్లో మంగళవారం జన్మభూమి- మా ఊరు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ పాండు పేర్కొన్నారు. వీటికి అన్ని శాఖల అధికారులు హాజరవుతారని ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు రావాలని ఆయన కోరారు.

పిడుగురాళ్ల : పురపాలక సంఘంలో ఐదో విడత జన్మభూమి- మాఊరు కార్యక్రమం మంగళవారం నుంచి 11 దాకా నిర్వహిస్తున్నట్లు పురపాలిక కమిషనరు కె. శివరామిరెడ్డి చెప్పారు. 2న 5,6,7,8 వార్డుల్లో, 3న 2,3,4వ వార్డుల్లో, 4న 1,28,29,30వ వార్డుల్లో, 5న 9,10,11,12వ వార్డుల్లో, 6న 13,14,15,16వ వార్డుల్లో, 8న 17,18,19,20,21వ వార్డుల్లో, 9న 22,23,24వ వార్డుల్లో, 10న 25,26 వవార్డుల్లో, 11న 27వ వార్డుల్లో సభలు నిర్వహిస్తామని ఆయన చెప్పారు.



పిడుగురాళ్ల, న్యూస్‌టుడే : (నిన్నటి ధరలు) కిలో టమాట రూ. 10, బంగాళదుంప రూ. 20, వంకాయ రూ. 30, క్యాబేజి రూ. 20, బెండకాయ రూ. 30, దొండకాయ రూ. 20, కాకర రూ. 30, దోసకాయ రూ. 20, పచ్చిమిర్చి రూ. 30, గోరుచిక్కుడు రూ. 30, బీరకాయ రూ. 30, క్యారెట్ రూ. 50, బీటురూట్ రూ. 30, ఉల్లిగడ్డలు రూ. 40, వెల్లుల్లి (మధ్యరకం)రూ. 60, వెల్లుల్లి లావులు రూ. 75, అల్లం రూ. 35, సొరకాయ రూ. 10.

మాలధారుల దీక్ష విరమణ

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే : మండల పరిధిలోని జూలకల్లు శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మి అమ్మవారి గుడిలో సోమవారం సుమారు 400 మంది మాలధారులు దీక్ష విరమణ చేశారు. వివిధ జిల్లాల్లోని భక్తులు అమ్మవారి మాల ధరించి కొత్త ఏడాది రోజున విరమించారు. డప్పు శ్రీను భజన ఏర్పాటు చేసి హోమగుండం నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో గుడి పూజారులు కె. సంజీవయ్య, కె. రమేష్‌రెడ్డి, బి. అంజిరెడ్డి, అంజయ్య పాల్గొన్నారు.

గుట్కా కేరాఫ్ దాచేపల్లి..

గుట్కా ప్యాకెట్లను చింపి ఒక్కసారిగా నోట్లో వేసుకుని నమలడం మొదట్లో అలవడింది. తర్వాత వాటిని తీసుకోవడం యువతకు ఫ్యాషన్ అయింది. అది క్రమేణా అలవాటుగా మారి వారి జీవితాలతో ఆటలాడుకుంటోంది. ఉత్సాహంతో ఉరకలు వేయాల్సిన వయస్సులో దాన్ని నమలడంతో పాటు మద్యం తాగి రోగాలు కొని తెచ్చుకుంటున్నారు. దాంతో మధ్య తరగతి, నిరుపేద కుటుంబాల్లో ప్రజలు, యువత ఆరోగ్యం దగ్గరి నుంచి అన్ని విధాలుగా ఇబ్బంది పడుతున్నారు. ఆర్థికంగా చిద్రమవుతున్నారు. పిల్లలపై పెద్దల కలలు కల్లలుగానే మిగులుతున్నాయి.

★ అక్రమ నిల్వల కార్ఖానా
★ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం

దాచేపల్లి, న్యూస్‌టుడే

ప్రాణానికి హాని కలిగించే గుట్కాను నిషేధించినప్పటికీ దాచేపల్లి, నడికూడి, నారాయణపురం జంట గ్రామాల్లో విక్రయాలు చాప కింద నీరు మాదిరిగా సాగిపోతున్నాయి. గుట్కా నిషేధమే వ్యాపారులకు వరంగా మారింది. వాటిని అమ్మని బడ్డీ దుకాణం లేదంటే అతిశయోక్తి కాదు. రూపాయికి ఐదు రూపాయల లాభాన్ని ఆర్జిస్తూ యువత ప్రాణాలను హరిస్తున్నారు. ఒడిశా, తెలంగాణ, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల నుంచి పల్నాడులోని అన్ని



ప్రాంతాలకు ఇవి సరఫరా అవుతున్నాయి. జంట గ్రామాల్లోని కొంతమంది వ్యాపారులు వాటిని దిగుమతి చేసుకుంటున్నారు. అవన్నీ బీడీ, సిగరెట్ దుకాణాలకు సరఫరా చేస్తున్నారు. అక్కడి నుంచి ప్రజలకు అమ్ముతున్నారు. ఈ ప్రక్రియ అంతా కూడా బహిరంగ రహస్యమే. దీని నుంచి క్యాన్సర్ సహా పలు రోగాలు వస్తాయని తెలిసినా యువతరం, కార్మికులు వాటికి బానిసలవుతున్నారు. వాటిని నమిలే వారి సంఖ్య నానాటికీ పెరుగుతూనే ఉంది. పల్నాడులోని గ్రామీణ ప్రాంతాల్లో మరీ ఎక్కువగా ఉంది. స్నేహితుల ద్వారా ఇది ఒక ఫ్యాషన్‌గా అలవడుతోంది. తల్లిదండ్రులతో పాటు కుటుంబ పెద్దలు ఎప్పటికప్పుడు తమ పిల్లలను గమనిస్తూ ఉండాలి. వారి, వారి అలవాట్లను నిశితంగా పరిశీలించి మంచి చెడులను వివరించి తెలియజేయాలి. ఒక చిన్న గుట్కా పొట్లం నిండు జీవితాన్ని నాశనం చేస్తోంది. అది వ్యాపారులకు వరంగా, యువతకు యమపాశంగా మారింది. చిన్నా, పెద్ద తేడా లేకుండా అనేక మంది ప్రజలు వాటి బారిన పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. దాచేపల్లి పోలీసులు ఇటీవల జంట గ్రామాల్లో దాడులు చేసి గుట్కా ప్యాకెట్లను పెద్ద ఎత్తున స్వాధీనం చేసుకున్నారు. నలుగురు నిందితులను సైతం అరెస్టు చేశారు. అక్రమాలకు చిరునామాగా మారిన జంట గ్రామాల్లో రేషన్ బియ్యం, నీలి కిరోసిన్, కల్తీ నెయ్యి, నూనెల వ్యాపారం సహా గుట్కా అమ్మకాలు కూడా జోరుగా సాగుతున్నాయి.

దాడులు చేసి అరికడతాం..

అక్రమంగా గుట్కా ప్యాకెట్ల వ్యాపారం చేసే వారిపై తరచూ దాడులు చేస్తామని ఎస్సై అద్దంకి వెంకటేశ్వర్లు చెప్పారు. జంట గ్రామాలు సహా ఎక్కడైనా కూడా నిల్వ చేసినా, అమ్ముతున్నా ఆకస్మిక తనిఖీలు చేసి పట్టుకుంటామన్నారు. స్థానికులు కూడా సమాచారం ఇవ్వాలని కోరారు. విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థి వితరణ



సామగ్రి అందజేస్తున్న దాత సాంబశివరావు

కేసానపల్లి (దాచేపల్లి), న్యూస్‌టుడే : మండలంలోని కేసానపల్లి గ్రామానికి చెందిన ఓ దాత, పూర్వ విద్యార్థి రూ. 32 వేల సామగ్రిని సోమవారం దాచేపల్లి ఉన్నత పాఠశాలకు అందజేశారు. గడిపూడి నిరోష జ్ఞాపకార్థం ఆమె తండ్రి స్థానిక టీవీఎస్ షోరూం అధినేత సాంబశివరావు వాటిని బహూకరించారు. అందులో పాఠశాల విద్యార్థులు మధ్యాహ్నం పూట భోజనం చేయడానికి ఉపయోగపడే విధంగా రూ. 7,500తో 150 స్టీల్ ప్లేట్లు, క్రీడల శిక్షణకు రూ. 7,500తో ఆట వస్తువులు, ఉపాధ్యాయులకు రూ. 17 వేలతో మూడు బీరువాలున్నాయి. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా స్థానిక పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో ఉపాధ్యాయులు పలువురు మాట్లాడుతూ పూర్వ విద్యార్థి సాంబశివరావును అభినందించారు. అనంతరం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎడ్లూరి పిచ్చయ్య, ఉపాధ్యాయులు జానీబాష, నాగులు మీరా, ఫిరోజ్, వెన్నా నరసింహారెడ్డి, సోమ్లానాయక్, రాజునాయక్ పాల్గొన్నారు.

మాచవరం చెరువుకు నీరు



చెరువుకు వస్తున్న నీరు

మాచవరం, న్యూస్‌టుడే : స్థానిక ఊర చెరువును సాగునీటితో నింపుతున్నారు. చెరువులో సరిపడ నీరు లేక భూగర్భ జలాలు అడుగంటి బోర్లు, బావులలో నీటి మట్టాలు తగ్గాయి. ఎన్నో రోజుల నుంచి సాగునీరు వస్తున్నా పత్తి, మిర్చి, కంది పంటలకు సరిపోవటంతో ప్రస్తుతం చెరువును నింపే పనిలో పంచాయతీ అధికారులు, గ్రామపెద్దలు నిమగ్నమై ఉన్నారు.

ఎస్టీయూ డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ



కాలమాని ఆవిష్కరిస్తున్న అధికారులు, ఉపాధ్యాయులు

దాచేపల్లి, న్యూస్‌టుడే : ఎస్టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో తయారు చేయించిన నూతన సంవత్సరం డైరీలు, క్యాలెండర్లను సోమవారం అధికారులు, ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. స్థానిక విద్యా వనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ కూచిపూడి నెహ్రూబాబు, ఎంఈఓ శెట్టిపల్లి గోపాలరావు వాటిని ఆవిష్కరించారు. తొలుత నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో సంఘ నేతలు ఏసురత్నం, రమణారావు, జానీబాష, వెంకటేశ్వరరావు, లక్ష్మీనారాయణ, రవికుమార్, రాములు, శాస్త్రి, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

గురజాల : గురజాల ఎస్టీయూ సంఘ నేతలు సోమవారం ఎం.ఇ.ఒ. కార్యాలయంలో ఎస్టీయూ డైరీ, క్యాలెండరు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎం.ఇ.ఒ. వెంకటేశ్వర్లు, సంఘ అధ్యక్షుడు బత్తుల పూర్ణచంద్రరావు, కార్యదర్శి జాస్తి అప్పారావు, ఆర్. శ్రీనివాసరావు, కొంకాయల నర్సిరెడ్డి, వారణాసి చంద్రశేఖరరావు పాల్గొన్నారు.



క్యాలెండరును ఆవిష్కరిస్తున్న ఎస్టీయు నాయకులు

(Dwaraka) https://t.me/telugudailynews

నరసరావుపేట

నరసరావుపేట పట్టణం, న్యూస్‌టుడే: నరసరావుపేట ఏరియా ప్రభుత్వ వైద్యశాల పరిధిలోని మాచవరం, నల్ల గార్లపాడు, దాసరిపాలెం గ్రామాల్లో మంగళవారం 104 వైద్యశిబిరాలు నిర్వహించనున్నట్లు డిప్యూటీ వైద్య, ఆరోగ్య అధికారిణి శ్యామలాదేవి తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 వరకు సిబ్బంది సేవలు అందిస్తారన్నారు.

నేటి నుంచి జన్మభూమి- మాఊరు

నరసరావుపేట పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పురపాలక సంఘం పరిధిలో జనవరి 2వ తేదీనుంచి 11వరకు జన్మభూమి- మాఊరు కార్యక్రమం నిర్వహించనున్నట్లు కమిషనర్ భానుప్రతాప్ తెలిపారు. 1,2,32,33,34 వార్డులకు సంబంధించి రెండో తేదీన కేఎస్పీ క్రీడా ప్రాంగణంలో సభ ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

పంచాయతీలకు మహర్దశ

- ❖ 14వ ఆర్థిక సంఘం కింద మండలానికి రూ.1.27కోట్లు విడుదల
- ❖ వినియోగించుకుంటే అభివృద్ధి పరుగే

న్యూస్‌టుడే, రొంపిచర్ల

పంచాయతీలకు 14వ ఆర్థిక సంఘం నిధులు ఆసరాగా నిలువనున్నాయి. పంచాయతీలకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు కావడంతో అభివృద్ధికి బాటలు పడనున్నాయి. వీటి వినియోగానికి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయగా వాటిని కచ్చితంగా అమలు చేసేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నారు. పంచాయతీల్లో సరైన రాబడిలేక అభివృద్ధి కుంటుపడుతోంది. చిన్న పంచాయతీల్లో అయితే కనీసం వీధి దీపాలు లేని పరిస్థితి. పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంటోంది. 2011 జనాభా లెక్కల ప్రకారం నిరుడు జనాభాలోని ఒక్కోమనిషికి రూ.179 వంతున ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయగా ఈ ఏడాది అదనంగా రూ.26.48 వంతున పెంచి రూ.205.26వంతున మండలంలోని 62,060 మందికి 2017-18 ఆర్థిక సంవత్సరానికి రూ.1.27 కోట్లు నిధులు విడుదల చేసింది. గతంలో మాదిరిగానే ఈ నిధులతో గ్రామాల్లో తాగునీటి పథకాలు, సీసీరోడ్లు, మురుగుకాల్వల నిర్మాణం, అంగన్‌వాడీ, పంచాయతీ భవనాలకు మరమ్మతులు, పారిశుద్ధ్యం, విద్యుత్తు బిల్లులు, వీధి దీపాల, ఘనవ్యర్థాల నిర్వహణ, డేటా ఎంట్రీ ఆపరేటర్ల జీతం, పంచాయతీల నిర్వహణ, ఇతర అవసరాలకు వినియోగించాల్సి ఉంటుంది. గతంలో ఆర్థిక సంఘం కేటాయించిన నిధులు కొన్నిచోట్ల అధికారులు, పాలకులు పప్పుబెల్లాల్లా పంచుకున్నట్లు గతంలో ఆరోపణలు ఉన్నాయి. అలాకాకుండా నిధులను సద్వినియోగం చేసుకుంటే పంచాయతీలు అభివృద్ధి బాట పడతాయి.

14వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై ఇప్పటికే స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు

- ✤ సామాజిక రక్షిత నీటి పథకాలకు 25 శాతం
- ✤ చేతి పంపుల మరమ్మతులకు 5శాతం
- ✤ సీసీరోడ్లకు 30శాతం
- ✤ పారిశుద్ధ్యానికి 10శాతం
- ✤ ఘన వ్యర్థాల నిర్వహణకు 10శాతం
- ✤ విద్యుత్తు బిల్లులు, వీధి దీపాల నిర్వహణకు 10శాతం
- ✤ డేటా ఎంట్రీ ఆపరేటర్ల జీతం, పంచాయతీ నిర్వహణ, ఇతరాలకు 10శాతం చొప్పున నిధులు కేటాయించారు.



అలంకార ప్రాయంగా విద్యుత్తు స్తంభాలు

నిధుల దాహం ఉండదు

14వ ఆర్థిక సంఘం నిధుల కేటాయింపులో ప్రభుత్వం సీపీడబ్ల్యూఎస్ పథకాల నిర్వహణకు పెద్దపీట వేసింది. వాటి నిర్వహణకు రూ.16.68లక్షలు మేర 18 పంచాయతీలకు కేటాయించారు. 25శాతం నిధులు కేటాయించడమే కాకుండా ఆ మేరకు వాటిని ఇప్పటికే జడ్పీ సీఈవోకు అందజేసి మిగతా సొమ్మును పంచాయతీ ఖాతాల్లో జమ చేశారు. ఈ నిధులను డ్రా చేయటానికి సర్పంచితో పాటు పంచాయతీ విస్తరణ అధికారి(ఈవోపీఆర్డీ) సంతకాన్ని తప్పని సరి చేస్తూ ఆదేశాలు ఇచ్చింది. గతంలో ఆర్థిక సంఘం నిధులు సామాజిక రక్షిత మంచినీటి పథకాలకు వినియోగించాలని స్పష్టంగా పేర్కొన్నా పలువురు సర్పంచులు నిధులు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారు. ఈ నేపథ్యంలో పథకాల నిర్వహణకు ముందుగానే నిధులు మినహాయించారు. దీంతో పథకాలు మరమ్మతులకు గురైతే వెంటనే పంచాయతీ తీర్మానం చేసి సంబంధిత పత్రాలను ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈకి సమర్పిస్తే సాంకేతిక అనుమతి ఇస్తారు.

కాంతులే

పంచాయతీల్లో విద్యుత్తు వినియోగ ఛార్జిల బకాయిలు పేరుకు పోయాయి. ఇంటి పన్ను వసూళ్లు మందగించడంతోపాటు వీధి దీపాల నిర్వహణకు పంచాయతీ ఖాతాల్లో నిధులు లేకపోవడంతో పాలకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆదాయం తక్కువగా ఉన్న పంచాయతీల్లో అయితే వచ్చే నిధులు విద్యుత్తు బిల్లులు చెల్లించడానికే సరిపోతోంది. ప్రస్తుతం విడుదలైన ఆర్థిక సంఘం నిధుల నుంచి వినిమయ ఛార్జిల కింద 15శాతం నిధులు వినియోగించుకోవచ్చు.

పల్లె శుద్ధికి చర్యలు

గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించి ఇటీవల ప్రజలు విషజ్వరాల బారిన పడుతున్నారు. డ్రైనేజీ కాలువలు నిర్మించాలన్నా.. వాటిల్లోని పూడిక తీయాలన్నా నిధులు ఇబ్బందికరంగా మారింది. ఈ నేపథ్యంలో 14వ ఆర్థిక సంఘం నిధుల నుంచి 15శాతం పారిశుద్ధ్యానికి వినియోగించుకోవచ్చు. స్వచ్ఛభారత్‌లో భాగంగా ఉపాధి హామీ పథకం కింద నిర్మిస్తున్న డంపింగ్‌యార్డులకు పంచాయతీలు నిధులు ఖర్చు చేసుకునే వెసులుబాటును కల్పించింది.

నిధుల వినియోగానికి కొత్త మార్గదర్శకాలు



పంచాయతీల్లో 14వ ఆర్థిక సంఘం నిధుల వినియోగానికి కొత్త మార్గదర్శకాలు జారీ చేసి కొత్త నిబంధనలు పెట్టారు. ప్రతి గ్రామానికి నిధుల వినియోగంపై ప్రణాళికలు రూపొందిస్తున్నాం. ఈ ప్రణాళిక ప్రకారం నిధులు ఖర్చు చేయిస్తామని ఈవోపీఆర్డీ శివసుబ్రమణ్యం తెలిపారు. మంచి నీటి పథకాలు, బోర్ల నిర్వహణకు నిధులు ముందుగానే మినహాయించరన్నారు. నిధుల వినియోగంలో జవాబుదారీతనం పెంచడం కోసం కొత్త నిబంధనలు అమలు చేస్తున్నట్లు వివరించారు. **- శివసుబ్రమణ్యం, పంచాయతీ విస్తరణ అధికారి, రొంపిచర్ల**

ఇక అద్దంలాంటి రోడ్లే



గ్రామీణ రహదారి

మండల పరిధిలోని అంతర్గత రోడ్ల నిర్మాణంకు నిధుల కొరతతో పాలకులు మరమ్మతులు కూడా చేయించుకోలేకపోతున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం చంద్రన్నబాట కార్యక్రమంలో భాగంగా 50శాతం ఆర్థిక సంఘం నిధులు, జనాభా ప్రాతిపాదికన ఉపాధి హామీ పథకం నిధుల మ్యాచింగ్ కింద సీసీరోడ్ల నిర్మాణం చేపట్టింది. ఇందుకు ఆర్థిక సంఘం నిధుల నుంచి 30శాతం నిధులను కేటాయించుకోవచ్చు.

చేతిపంపుల మరమ్మతులకు వీలు



మరమ్మతులు లేని చేతిపంపు

రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని మండల పరిధిలో చేతి పంపుల మరమ్మతులకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించారు. మండల పరిధిలో రూ.6.77 లక్షల నిధులు కేటాయించారు. అయితే ప్రస్తుత మార్గదర్శకాల మేరకు చేతిపంపునకు రూ.వెయ్యి వంతున కోత విధించారు. ఈ లెక్క ప్రకారం మండలంలో రూ.6,77,000 లను జడ్పీ ఖాతాకు జమ చేశారు. ఎక్కడైనా చేతిపంపులు మరమ్మతులకు గురైతే మండల పరిషత్తు కార్యాలయంలో ఫిర్యాదు చేస్తే రెండు,మూడు రోజుల్లో సంబంధిత మెకానిక్ మరమ్మతులు చేస్తారు.

నూతన ఏడాది రైతన్నకు కలిసిరావాలి: కాసు



ఆలయ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి

రొంపిచర్ల, న్యూస్‌టుడే: రైతన్న, రైతుకూలీలకు నూతన ఏడాది అంతా మంచి జరగాలని మాజీ మంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి అన్నారు. రొంపిచర్ల చెరువుకట్ట సెంటర్‌లో సోమవారం రాత్రి నూతన సంవత్సర వేడుకల్లో ఆయన కేకు కోశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలన్నారు. మొదట అభయ విఘ్నేశ్వరుడి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. దేవాలయం వద్ద నుంచి చెరువు కట్ట సెంటర్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. పడాల చక్రారెడ్డి, గెల్లి బ్రహ్మారెడ్డి, యన్నం రవి తదితరులున్నారు.

ముస్లింలు ఐక్యతతో హక్కులు సాధించుకోవాలి

నరసరావుపేట పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ముస్లింలు ఎంతో వెనుకబడి ఉన్నారని, అందరూ ఐక్యతతో ఉండి హక్కులు సాధించుకుందామని ముస్లిం సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు షేక్ రఫీ అన్నారు. ముస్లిం సంక్షేమ సంఘ కార్యాలయంలో సోమవారం జరిగిన నూతన సంవత్సర వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ముస్లింలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, రాజకీయాలకు అతీతంగా కలిసి మెలసి పోరాడాలన్నారు. నియోజకవర్గ అధ్యక్షులు ఖాదర్‌బాషా, పట్టణ అధ్యక్షులు జానీ బాషా, కరిముల్లా, రజాక్, నజీర్, బాజీ, ఇమామ్‌బాషా, సైదావలి తదితరులు పాల్గొన్నారు.

గరళాకంఠునికి ప్రత్యేక పూజలు



విగ్రహానికి అలంకరణ

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని పట్టణంలోని శివుని విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా పండ్లతో విశేషంగా అలంకరించారు. గజలక్ష్మి భక్తబృందం 54 సార్లు లింగాష్టకం పారాయణం చేశారు. గొడవర్తి చంద్రశేఖర్ తదితరులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.



కాకతీయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర కాలమానిని ఆవిష్కరిస్తున్న సంఘ ప్రతినిధులు



శ్రీకుసుమ హరనాథ నిత్యాన్నదాన సేవా ట్రస్టు ఆధ్వర్యంలో రూపొందించిన కాలమానిని సోమవారం ఆవిష్కరిస్తున్న మున్సిపల్ ఛైర్మన్ సుబ్బరాయగుప్తా, ట్రస్టు ప్రతినిధులు

అంధుల పాఠశాలలో పండ్లు పంపిణీ



పండ్లు పంపిణీ చేస్తున్న పద్మప్రియ

నరసరావుపేట పట్టణం, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు కుటుంబ సభ్యులు సోమవారం లూథరన్ అంధుల పాఠశాలలో పండ్లు పంపిణీ చేశారు. పాఠశాల అంధ విద్యార్థుల మధ్య కేక్ కోసి పండ్లు పంపిణీ చేశారు. సభాపతి కోడలు పద్మప్రియ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో కొత్త సంవత్సర సందడి



ఉన్నతాధికారులకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న డీవైఈవో

గ్రామీణ నరసరావుపేట: ప్రభుత్వ కార్యాలయాల్లో నూతన సంవత్సర సందడి నెలకొంది. ఉన్నతాధికారులను కింది స్థాయి ఉద్యోగులు కలసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మార్సీ భవనంకు వచ్చిన విద్యా శాఖ ఆర్జేడీ శ్రీనివాసరెడ్డి, డీఈవో ఆర్.గంగాభవాని, డీవైఈవో పి.వి.జె.రామారావులను ఉపాధ్యాయులు, డీవైఈవో కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మండల పరిషత్తు కార్యాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు మార్కెట్ యార్డు ఛైర్మన్ బొడ్డపాటి పేరయ్య, ఎంపీపీ కొమ్మాలపాటి ప్రభాకరరావు, ఎంపీడీవో శివప్రసాదు, ఈవోపీఆర్డీ శివసుబ్రహ్మణ్యంలను నూతన సంవత్సరం పురస్కరించుకుని సత్కరించారు.

ఈనాడు దినపత్రిక కావలసిన వారు ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
76800 73828, 95058 50185, 73309 61116
ఈనాడు టోల్ ఫ్రీ 1800-425-8888
ప్రతిరోజూ ఉదయం 9 గం. నుండి సాయంత్రం 5.30 గం.ల వరకు
మీకు ఏ ఖర్చూ లేకుండా మాట్లాడవచ్చు

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

రేపల్లె

జన్మభూమి షెడ్యూలు ఇదే

రేపల్లె, న్యూస్‌టుడే: పట్టణంలో ఐదో విడత జన్మభూమి కార్యక్రమాలు మంగళవారం నుంచి 10వ తేదీ వరకూ నిర్వహించనున్నట్లు పురపాలిక కమిషనర్ ఏఎస్ఎన్‌వీ మారుతీ దివాకర్ తెలిపారు. 2న ఒకటి, రెండు, మూడు వార్డుల్లో రామమందిరం, అంబేడ్కర్ పురపాలిక పాఠశాల, రామమందిరం వద్ద, 3న నాలుగు, ఐదు, ఆరు వార్డుల్లోని రీడింగ్ రూమ్, ఠాగూర్ పురపాలిక పాఠశాల, పటేల్ పురపాలిక పాఠశాలల్లో, 4న ఏడు, ఎనిమిది, తొమ్మిది, పది వార్డుల్లో రామమందిరం, ఆర్యవైశ్య కల్యాణ మండపం, ప్రకాశం పురపాలిక పాఠశాలల్లో, 5న 11, 12 వార్డుల్లోని ఆంధ్రరత్న పురపాలిక పాఠశాల, ఎంసీఏ మందిరంలో, 6న 13, 14, 15 వార్డుల్లోని వినోభాభావే పురపాలిక పాఠశాల, రామశాస్త్రి కల్యాణ మండపం, వీవర్స్‌కాలనీ రీడింగ్‌రూమ్, 8న 16, 17, 18వ వార్డుల్లోని వేపాళమ్మ చెరువు రామమందిరం, ఇసుకపల్లి చేనేత సహకార సంఘం, జవహర్ పురపాలిక పాఠశాలల్లో, 9న 19, 20, 21వ వార్డుల్లోని ఆయుర్వేద ఆసుపత్రి, బాల విద్యానికేతన్‌లో, 10న 22, 23, 24 వార్డుల్లోని లంబాడీ కాలనీ, లాల్‌బహదూర్‌శాస్త్రి పురపాలిక పాఠశాల, ఎన్టీఆర్ పురపాలిక పాఠశాలలో, 11న 26, 27, 28 వార్డుల్లోని శివాజీ పురపాలిక పాఠశాల, ఆజాద్ పురపాలిక పాఠశాల, శ్రీపొట్టిశ్రీరాములు పురపాలిక పాఠశాలలో సభలు ఉంటాయని కమిషనర్ వివరించారు. ఈ సందర్భంగా స్థలం ఉండి ఇళ్లు లేని పేదలు కేంద్ర, రాష్ట్ర పథకాలు ప్రధానమంత్రి ఆవాజ్‌యోజన, ఎన్టీఆర్ అర్బన్ పథకాల కింద నూరుశాతం రాయితీతో రూ. 2.5 లక్షలు పొందేందుకు దరఖాస్తు చేసుకోవచ్చునని సూచించారు. సమస్యలను అధికారుల దృష్టికి తేవాలన్నారు.

అదుపుతప్పిన లారీ.. కాల్వలో బోల్తా



కాల్వలో పడిన లారీ

పెనుమూడి(రేపల్లె అర్బన్): బాపట్ల మండలం కర్లపాలెం నుంచి కృష్ణాజిల్లా వెళ్తున్న ధాన్యం లారీ అదుపు తప్పి ఆదివారం తెల్లవారుజామున పెనుమూడి పోలీస్ చెక్‌పోస్టు సమీపంలోని ఆర్బీ కెనాల్‌లో బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు, పోలీసులు క్షతగాత్రుడ్ని పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. సంఘటన సమాచారం తెలుసుకొన్న లారీ యజమాని ఘటనా స్థలానికి చేరుకొని నీటిలో పడిన లారీ నుంచి కూలీల సహాయంతో ధాన్యం ఒడ్డుకు చేర్పించారు.

నేడు పల్లపట్లలో గ్రామసభ

పల్లపట్ల(నిజాంపట్నం), న్యూస్‌టుడే: పల్లపట్ల గ్రామంలో మంగళవారం ఉదయం జన్మభూమి- మాఊరు గ్రామసభ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పృథ్వీరాజు తెలిపారు. పూర్తి వివరాలతో అన్ని శాఖల అధికారులు పాల్గొనాలన్నారు. ప్రజలు తమ సమస్యలపై అర్జీలు సమర్పించి పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు.

స్వచ్ఛమేవ జయతే..

ఘనవ్యర్థ నిర్వహణ కేంద్రాల నిర్మాణంలో జాప్యం

అమలు పాతకథే!

నగరం మండలంలో ఎక్కడి చెత్త అక్కడే



నగరంలో రహదారి పక్కన చెత్త నిల్వలు

ప్రజాప్రతినిధులు.. అధికారుల మాటలు నీటి మూటలుగానే మారుతున్నాయి. హామీలు ఆచరణకు నోచుకోవటం లేదు. నగరం మండల పరిధిలోని పంచాయతీల్లో ఘనవ్యర్థ నిర్వహణ కేంద్రాల నిర్మాణం అడుగు ముందుకు పడటం లేదు. పంచాయతీల్లో స్వచ్ఛత ప్రశ్నార్థకంగా మారింది. చెత్త నుంచి సంపద సృష్టి కలగానే మిగిలేలా ఉంది. పారిశుద్ధ్యం నానాటికీ తీసికట్టుగా మారుతోంది.

-న్యూస్‌టుడే, నగరం

నగరం మండలంలో 26 పంచాయతీలు, 113 శివారు గ్రామాలు ఉన్నాయి. వీటిలో 3000కు పైగా జనాభా ఉన్న పంచాయతీలు నాలుగు ఉన్నాయి. స్వచ్ఛాంధ్ర సాధనలో భాగంగా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా సంపద తయారీ కేంద్రాల నిర్వహణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గ్రామాలను చెత్త రహితంగా తీర్చిదిద్దడం, ఎరువులు తయారు చేసి రైతులకు తక్కువ ధరకే పంపిణీ చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. కానీ, మండలంలో ఘనవ్యర్థ నిర్వహణ కేంద్రాల జాడే కనిపించని దుస్థితి నెలకొంది. మండల కేంద్రం నగరంలో మినహా మరి ఏ పంచాయతీలోనూ ఘనవ్యర్థ నిర్వహణ కేంద్రాలు లేవు. నగరంలో ఉన్నప్పటికీ అధికారుల అలసత్వంతో అది నిర్వహణకు నోచుకోవడం లేదు. కేంద్రం దూరంగా ఉండటంతో రాత్రి సమయంలో మందుబాబులకు, అసాంఘిక కార్యక్రమాలకు వేదికగా మారింది.



నిరుపయోగంగా ఘనవ్యర్థాల నిర్వహణ కేంద్రం

సంపద కాదు.. సమస్యలే

నగరంలో ఘన వ్యర్థ నిర్వహణ కేంద్రం నిరుపయోగంగా ఉండటంతో పంచాయతీ సిబ్బంది సేకరించిన చెత్తను కారంకివారిపాలెం రోడ్డు వద్ద పోస్తున్నారు. చెత్త నిల్వలు రోజురోజుకూ పెరుగుతున్నా పట్టించుకునే నాథులే కరవయ్యారు. చెత్త నిల్వల్లో ఎక్కువగా సంతలో మిగిలిన కూరలు, హోటళ్లలో మిగిలిన వ్యర్థాలు ఉండటంతో వాటిని తినేందుకు, పందులు, కుక్కలు, గాడిదలు వస్తున్నాయి. కుక్కలు వాహనదారుల వెంట పడుతున్నాయి. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. చెత్త నుంచి వెలువడుతున్న దుర్వాసన భరించలేకపోతున్నామని సమీపంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ కాలనీల వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పంచాయతీల్లో నూతన కేంద్రాలు నిర్మించకపోగా, నిర్మించిన దానిని నిరుపయోగంగా వదిలివేయడం అధికారుల నిర్లక్ష్య వైఖరికి అద్దం పడుతోందని.. సంపద సృష్టిస్తుందని చేపట్టిన పథకం సమస్యలు సృష్టిస్తోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

స్థల సమస్యే కారణం



మండలంలోని పంచాయతీల్లో ఘన వ్యర్థ నిర్వహణ కేంద్రాల నిర్మాణంలో జాప్యానికి స్థలాల సమస్యే కారణం. పంచాయతీల్లో ఏ ఒక్క ప్రాంతంలోనూ అనువైన స్థలం లేదు. నగరంలో చెత్త నిల్వల సమస్యను అతి త్వరలో పరిష్కరిస్తాం. ఇప్పటికే తోపుడుబండ్లు, చెత్త రిక్షాలు కొనుగోలు చేశాం.

-గణేష్‌బాబు, ఎంపీడీవో

ముగిసిన సద్ది కార్యక్రమం



హోమం నిర్వహిస్తున్న సత్యనారాయణ తదితరులు

గుళ్లపల్లి(చెరుకుపల్లి గ్రామీణ): గుళ్లపల్లి శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి మందిరం వద్ద 41 రోజులుగా జరిగిన సద్ది కార్యక్రమం ముగిసింది. సోమవారం ఉదయం ధర్మకర్త పొన్నపల్లి సత్యనారాయణ దంపతులు లక్ష్మీగణపతి హోమం నిర్వహించారు. స్వామివారి మెట్లపూజ చేశారు. ఈ సందర్భంగా మాలధారుల భజనా కార్యక్రమం ఆకట్టుకొంది. మధ్యాహ్నం అన్నసంతర్పణ జరపగా అయ్యప్ప, భవానీ, శివ మాలధారులు, సుమారు 2 వేల మంది చుట్టు పక్కల గ్రామాల వారు పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. గుర్రం వెంకటేశ్వరరావు, ఓగిరాల వీరాస్వామి, కాటూరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. మకర సంక్రాంతి సందర్భంగా ఈ నెల 15న ఆలయం వద్ద జ్యోతి దర్శన, భజన కార్యక్రమాలు నిర్వహిస్తామని, భక్తులు పాల్గొని కర్పూరజ్యోతి దర్శించుకోవాలని ధర్మకర్త సత్యనారాయణ భక్తులకు సూచించారు.

హలో ఈనాడు
రేపల్లె - 8008573135 రేపల్లె అర్బన్ - 8008573136
నిజాంపట్నం - 8008573138 నగరం - 9133853385
చెరుకుపల్లి - 8008573140
మీ ప్రాంతంలో సమస్యలను పైనంబర్లకు ఫోన్ చేసి చెప్పాలి



నాలుగో వార్డు పరిధిలోని చెరువులో పెరిగిన జమ్మి

రేపల్లె, న్యూస్‌టుడే :

సమస్య : స్థానిక నాలుగు, ఐదు వార్డుల పరిధిలోని బండి చెరువులో జమ్మి పెరిగిపోయింది. పాములు సంచరిస్తున్నాయి. రాత్రి వేళ రహదారుల పైకి, ఇళ్ల ఆవరణల్లోకి ప్రవేశించి భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. పైగా ఇది దోమల ఉత్పత్తి కేంద్రంగా మారిపోయింది. పరిసర ప్రాంతంలో పగలు, రాత్రి తేడా లేకుండా దోమలు కుడుతున్నాయి. సమస్య సత్వరం పరిష్కరించాలి.

-శ్రీనివాసరావు, పాతపట్టణం

సమాధానం : పరిశీలించి ప్రత్యేక సిబ్బంది ద్వారా వాటిని తొలగించే ఏర్పాటు చేస్తాం. **-ఏఎస్ఎన్‌వీ మారుతీదివాకర్, పురపాలిక కమిషనర్, రేపల్లె**

సమస్య : పేటేరు శివారు శ్రీఆంజనేయ కాలనీలోని మొదటి అడ్డరోడ్డుపై మట్టి దిబ్బ పోశారు. రాకపోకలకు ఇబ్బందికరంగా ఉండటమేకాక నేత పనిలో పొడుగు నిర్వహించేందుకు వీలు కావటం లేదు.

-రామచంద్రరావు, ఆంజనేయకాలనీ

సమాధానం : సంబంధిత అధికారిని పంపి అడ్డు తొలగించి ఇబ్బందులు లేకుండా చూస్తాం. **-శివశంకర్, ఈవోపీఆర్డీ**

సమస్య : 26వ వార్డు డంపింగ్ యార్డులో చెత్త తగులపెడుతున్నారు. పొగ సమీపంలోని గృహాలను చుట్టుముడుతోంది. నిత్యం ఇబ్బంది పడుతున్నాం. పరిష్కారానికి చర్యలు చేపట్టగలరు. **-కరీం, రైలుపేట, రేపల్లె**

సమాధానం : ఒకట్రెండ్రోజుల్లో డంపింగ్ యార్డులోని చెత్త తొలగిస్తాం.

-పురపాలిక కమిషనర్

'పేదల సంక్షేమం తెదేపాతోనే'



చంద్రన్న కానుక అందజేస్తున్న సుబ్బారావు తదితరులు

ఆరుంబాక(చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: పేదల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తి చంద్రబాబు అని నీటి సంఘ అధ్యక్షుడు బొలగాని సుబ్బారావు అన్నారు. ఆరుంబాక పంచాయతీ పరిధిలోని కామినేనివారిపాలెం చౌకధరల దుకాణంలో చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదల సంక్షేమం తెదేపాతోనే సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరూ పండగలు సంతోషాలతో నిర్వహించుకునేందుకు చంద్రన్న కానుకలు ప్రభుత్వం అందిస్తోందన్నారు. అరకేజీ బెల్లం, కేజీ గోధుమ పిండి, 100 గ్రాముల నెయ్యి, అరకేజీ శెనగపప్పు, అరకేజీ కందిపప్పు, అరకేజీ పామాయిల్ సరకులున్న సంచులను లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. దుకాణం పరిధిలో 198 మందికి చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్నట్లు నిర్వాహకురాలు ఈవూరి స్వర్ణతార తెలిపారు. నాయకులు బొలగాని రామారావు, ఈవూరి దుర్గాప్రసాద్, ఈవూరి చంద్రబాబు, బొలగాని నాగేశ్వరరావు, కామినేని శ్రీనివాసరావు, బొలగాని వెంకటేశ్వరరావు, మహిళలు పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



బూరుగులమ్మ తల్లికి అలంకారం

రేపల్లె, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం పురస్కరించుకుని పట్టణంలోని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక శ్రీబూరుగలమ్మతల్లి ఆలయంలో ఉదయం నుంచి పూజలు జరిపారు. చిన్న కూరగాయల మార్కెట్ కూడలిలో శ్రీషిర్డీ సాయిబాబా మందిరం, రైలుపేట రామకోటిపేటలోని శ్రీకోదండరామ స్వామి దేవస్థానం, ఉప్పూడి రోడ్డులోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాలొన్నారు.

ఈనాడు దినపత్రిక కావలసిన వారు ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
96523 33114, 80085 50634
ఈనాడు టోల్ ఫ్రీ 1800-425-8888
ప్రతిరోజూ ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం.ల వరకు
మీకు ఏ ఖర్చూ లేకుండా మాట్లాడవచ్చు

104 సమాచారం

రేపల్లె అర్బన్ : బేతపూడి, ఉయ్యూరువారిపాలెం గ్రామాల్లో మంగళవారం 104 వాహనం ద్వారా సిబ్బంది వైద్య సేవలు అందిస్తారు. ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలకు సిబ్బంది సూచించారు.

నిజాంపట్నం : నిజాంపట్నం సామాజిక ఆరోగ్య కేంద్ర పరిధిలో మంగళవారం ఉదయం బావాజీపాలెం, సాయంత్రం చింతరేవు గ్రామాల్లో 104 వాహన సిబ్బంది వైద్య సేవలు అందించనున్నారు.

రేపల్లె



ఇంటింటా కొత్త ఏడాది వేడుక

❖ అంబరాన్నంటిన సంబరాలు ❖ గ్రామాల్లో ఆకట్టుకొన్న రంగవల్లులు


గుళ్లపల్లిలో పెట్రోలు బంకు వద్ద రంగవల్లి

చెరుకుపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే : నూతన సంవత్సర వేడుకలతో ప్రతి ఇంటా కొత్త వెలుగులు నిండాయి. కొత్త ఏడాది తొలిరోజు అందరికీ ఇష్టమైన సోమవారం కావడంతో ఉదయం నుంచే దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు బారులు కట్టారు. ఏడాదంతా తమకు మంచి జరగాలని కోరుతూ ప్రతి ఒక్కరూ పూజలు చేశారు. ఆప్తులకు, స్నేహితులకు శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు పని చేసినా అవన్నీ మధ్యాహ్నం నుంచి మూతపడ్డాయి. నాయకులు తమ నేతలకు శుభాభినందనలు తెలిపేందుకు పూల మాలలతో రేపల్లె, నిజాంపట్నానికి తరలివెళ్లారు. మండల స్థాయి అధికారులు తమ ఉన్నతాధికారులను కలిసేందుకు వెళ్లారు. యువత, మహిళలు, చిన్నారులతో దుకాణాలు కళకళలాడాయి. మాంస దుకాణాలు, రెస్టారెంట్లు బోసిపోయాయి. సినిమా థియేటర్లు వీక్షకులతో నిండాయి. ఇళ్ల ముందు మహిళలు అందమైన రంగవల్లికలు తీర్చిదిద్దారు. వేడుకలతో ఇంటింటా నూతన శోభ సంతరించుకొంది.

పెనుమూడి(రేపల్లె అర్బన్), న్యూస్‌టుడే : రావిఅనంతరంలో మాజీ ఎమ్మెల్యే దేవినేని మల్లికార్జునరావుకు నియోజకవర్గంలోని పలువురు నాయకులు, అభిమానులు పూలమాలలు, పుష్ప గుచ్ఛాలిచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

వైకాపా కార్యాలయంలో..

చెరుకుపల్లి, న్యూస్‌టుడే : చెరుకుపల్లిలోని మండల కార్యాలయంలో వైకాపా నాయకులు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కన్వీనర్ డి.వేమారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కామినేని కోటేశ్వరరావు కేకు కోసి కార్యక్రమాలు ప్రారంభించారు. మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాయకులు ప్రసంగిస్తూ పార్టీ బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో కృషి చేయాలని కోరారు. నాయకులు డి.వెంకటేశ్వరరెడ్డి, మత్తి దివాకర రత్నప్రసాద్, బొనిగల విజయ్‌కుమార్, కాటూరు కృష్ణయ్య, మరివాడ సత్యం, ఎంపీటీసీ సభ్యుడు వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


రేపల్లె: శ్రీనివాసరావుకు సత్కారం


దేవినేనికి శుభాకాంక్షలు చెబుతున్న అభిమానులు

ధూళిపూడి(నగరం), న్యూస్‌టుడే : నూతన సంవత్సరంలో సరికొత్త ఆలోచనలతో తెదేపాను బలోపేతం చేస్తామని ఆ పార్టీ మండల అధ్యక్షుడు విచారపు రాఘవయ్య పేర్కొన్నారు. పార్టీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ధూళిపూడిలో ఘనంగా నిర్వహించారు. సంగం డెయిరీ డైరెక్టర్ నర్రా వెంకట కృష్ణప్రసాద్ నివా


బొర్రావారిపాలెంలో కేకు కోస్తున్న కేసన శంకరరావు

సంలో మండల నాయకులంతా సమావేశమై నూతన సంవత్సరంలో పార్టీ విధి విధానాలపై చర్చ జరిపారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీని బలోపేతం చేసేందుకు భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, తోటపల్లి సర్పంచి అనగాని శ్రీనివాసమూర్తి, పార్టీ మండల అధికార ప్రతినిధి నాగశ్రీను, నాయకులు ఆలూరి బిక్షాలు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రేపల్లె, న్యూస్‌టుడే : ప్రజలకు అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోపిదేవి శ్రీనివాసరావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ స్థానిక కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర ఆరంభ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు, కార్మికులు, బలహీన వర్గాలకు మేలు చేయడమే కాంగ్రెస్ విధానమన్నారు. కేకు కోసి అభిమానులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. కార్యక్రమంలో దామెర్ల రాజారావు, సజ్జనరావు, బడుగు ఝుకోవ్, షేక్ గౌస్‌మా, షేక్ జమీర్, బలరామ్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

బొర్రావారిపాలెం(నిజాంపట్నం) : బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు స్వగ్రామం బొర్రావారిపాలెంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర నలుమూలల నుంచి బీసీ సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కేసనకు శుభాకాంక్షలు తెలిపారు. అభిమానుల మధ్య ఆయన కేకు కోశారు. బీసీ సంఘ మండలాధ్యక్షుడు కొపనాతి నాగబాబు, నియోజకవర్గ విద్యార్థి సంఘ నాయకుడు పి.నాగబాబు, మాజీ ఎంపీపీ రామకృష్ణ, రామస్వామి, నాయకులు పాల్గొన్నారు.

మోపిదేవికి మత్స్యకారుల సత్కారం..

నిజాంపట్నం, న్యూస్‌టుడే : మాజీమంత్రి మోపిదేవి వెంకట రమణారావు నివాసంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ నాయకులు, అభిమానులు తరలివచ్చారు. బోటు ఓనర్ల సంఘ అధ్యక్షుడు కన్నా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మత్స్యకారులు మోపిదేవికి గజమాల వేసి శుభాకాంక్షలు తెలిపారు. వైపాకా మండల కన్వీనర్ వీరంకి ముక్తేశ్వరరావు మోపిదేవిని సత్కరించారు. ఈ సందర్భంగా పార్టీ కాలమానిని ఆవిష్కరించారు. జడ్పీటీసీ సభ్యుడు ప్రసాదం వాసుదేవ, ఎంపీటీసీ సభ్యుల ఫోరం మండలాధ్యక్షుడు నర్రా సుబ్బయ్య, యార్లగడ్డ మదన్, మాజీ సర్పంచి మోపిదేవి హరనాథ్ బాబు తదితరులు పాల్గొన్నారు. మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీటీసీ సభ్యుల ఫోరం మండలాధ్యక్షుడు నర్రా సుబ్బయ్య కేకు కోశారు.


నిజాంపట్నం: మోపిదేవిని సత్కరిస్తున్న మత్స్యకార ప్రతినిధులు


నగరం : వేడుకల్లో రాఘవయ్య తదితరులు

అన్ని కుటుంబాలు సంతోషంగా ఉండాలి


ఎమ్మెల్యే అనగానికి గజమాల వేసి శుభాకాంక్షలు తెలుపుతున్న పోలీసు అధికారులు

రేపల్లె, న్యూస్‌టుడే : నియోజకవర్గంలోని అన్ని కుటుంబాలు నిత్యం సుఖఃసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఆకాంక్షించారు. నూతన సంవత్సరారంభం పురస్కరించుకొని అనగానికి శుభాకాంక్షలు తెలిపేందుకు సోమవారం నియోజకవర్గం నుంచి అభిమానులు, అధికారులు పెద్ద ఎత్తున తెదేపా స్థానిక కార్యాలయానికి తరలివచ్చారు. అనగాని మాట్లాడుతూ అందరూ ఆరోగ్యంగా ఉండేందుకు ఎన్టీఆర్ వైద్య సేవ, ఆరోగ్యరక్షలాంటి పథకాలు, ఆర్థిక పురోభివృద్ధికి రుణసదుపాయాలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు అనేక సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి చంద్రబాబు అమలు చేస్తున్నారన్నారు. వినూత్న ఆలోచనలతో ప్రపంచ దేశాలను ఆకర్షిస్తూ నవ్యాంధ్ర అభివృద్ధి కార్యక్రమాలు రూపొందిస్తున్న ముఖ్యమంత్రికి ప్రజలంతా అండగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కేకు కోసి అభిమానులు, అధికారులు, నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులకు పంచిపెట్టారు. అభిమానులు, కార్యకర్తలు పూలమాలలతో ఎమ్మెల్యేను సత్కరించారు. కార్యక్రమంలో పురపాలిక ఛైర్మన్ తాడివాక శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు తూనుగుంట్ల కాశీవిశ్వనాథ గుప్తా, పంతాని మురళీధర్, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు కాగితాల సుబ్బారావు, మేకా వెంకటశివరామకృష్ణ, కారుమూరు జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

ఐకమత్యమే మహాబలం


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో సుభాని, చిత్రంలో ఎంఈవో ఆంజనేయులు తదితరులు

చెరుకుపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే : ఐకమత్యంగా ఉంటేనే బలం పెరుగుతుందని, సమస్యలు పరిష్కారమవుతాయని ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని అన్నారు. పీఆర్టీయూ కాలమాని, డైనందిని ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంతా ఏకతాటిపై నడవాలని, అప్పుడే ఉపాధ్యాయ సమస్యలు తీరుతాయన్నారు. విద్యావనరుల కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి అల్లపర్తి ఆంజనేయులు పాల్గొన్నారు. గతేడాది పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండలం జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచిందన్నారు. తిరిగి మళ్లీ అదే స్థానం సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. సరళమైన, ప్రయోగాత్మక విద్యతోనే మంచి ఫలితాలు పొందగలమన్నారు. పాఠశాలలో ఆహ్లాదకర వాతావరణం ఉంటే పిల్లల్లో ఒత్తిడి దూరమవుతుందన్నారు. కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా కార్యదర్శి కాటూరి కిషోర్‌బాబు, రాష్ట్ర కౌన్సిలర్ లచ్చి శ్రీనివాసరావు, మండల అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎస్ఎస్ భాస్కరుడు, పెదపూడి శ్రీనివాసరావు, నాయకులు అక్కల బాలజీ, వై.శ్రీనివాస్, అందే రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులకు బహుమతుల అందజేత


రైతుకు క్యాలెండర్ అందజేస్తున్న సర్పంచి వసుధ

నడింపల్లి(చెరుకుపల్లి గ్రామీణ) : నడింపల్లి సంగం డెయిరీ పాలసేకరణ కేంద్రం వద్ద సోమవారం పాల ఉత్పత్తిదారులకు క్యాలెండర్, పాలు పోసేందుకు స్టీల్ క్యాన్, మిఠాయిలు పంచారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచి గోగినేని వసుధ హాజరయ్యారు. పాల ఉత్పత్తితో రైతులు మరింత ఆదాయం అందుకోవాలని, ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకొంటూ మెరుగైన జీవనం సాగించాలని సూచించారు. పాలకేంద్రం నిర్వాహకుడు గోగినేని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

యేమినేనివారిపాలెంలో..

ఆరుంబాక పంచాయతీ పరిధిలోని యేమినేనివారిపాలెం పాల సేకరణ కేంద్రం వద్ద సోమవారం పాల ఉత్పత్తిదారులకు నూతన సంవత్సర కానుకలు అందజేశారు. పాలకేంద్రం అధ్యక్షుడు దాసరి సాంబయ్య ఉత్పత్తిదారులకు క్యాలెండర్, మిఠాయిలు పంపిణీ చేశారు. కొత్త ఏడాదిలో పాల ఉత్పత్తి పెరగాలని, రైతులు సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

'జన్మభూమి' అమలుపై సమీక్ష

చెరుకుపల్లి, న్యూస్‌టుడే : మంగళవారం నుంచి జరగనున్న జన్మభూమి- మాఊరు కార్యక్రమాలకు విద్యాశాఖ నుంచి నోడల్ అధికారులుగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను నియమించినట్లు ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని తెలిపారు. సోమవారం మండల విద్యావనరుల కేంద్రంలో జన్మభూమి కార్యక్రమాలను విజయవంతం చేసే దిశగా ప్రధానోపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి అల్లపర్తి ఆంజనేయులు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామసభల్లో కార్యక్రమాల అనంతరం ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించేందుకు ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను సమాయత్తం చేయాలన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

వినుకొండ

నేడు బొందిలిపాలెం, శానంపూడిలో జన్మభూమి

శావల్యాపురం: జన్మభూమి- మా ఊరు కార్యక్రమం తొలిరోజు బొందిలి పాలెం, శానంపూడిలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జి.చంద్రశేఖర్ తెలిపారు. తహశీల్దారు ఆధ్వర్యంలోని బృందం బొందిలిపాలెంలో, శానంపూడిలో ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహిస్తామని, మండలస్థాయి అధికారులంతా పూర్తి సమాచారంతో హాజరు కావాలని కోరారు.

అంబరమంటిన కొత్త సంవత్సర సంబరాలు



కోకు కోస్తున్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు



వైకాపా కార్యాలయంలో కేకు కోస్తున్న బ్రహ్మానాయుడు

వినుకొండ, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం ప్రారంభ దినం సోమవారం వ్యాపారులు దుకాణాలను అలంకరించగా, నేతలను అభిమానులు శుభాకాంక్షలతో ముంచెత్తారు. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఇంటి వద్ద ఉదయం నుంచే కోలాహలం నెలకొంది. అధికారులు, తెదేపా నాయకుల సమక్షంలో కేకు కోసి మిఠాయిలు పంచారు. ఈ ఏడాది అందరికీ శుభాలు జరగాలని భగవంతుణ్ని కోరుకున్నట్లు చెప్పారు. వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొల్లాబ్రహ్మనాయుడు ఆ పార్టీ కార్యాలయంలో నాయకులతో కలసి కొత్త ఏడాది సంబరాలు నిర్వహించారు. ఎన్నెస్పీ కాలనీలోని రాజీవ్‌ఫౌండేషన్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మక్కెన మల్లికార్జునరావు నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. మూడు పార్టీల నాయకులు తమను కలవడానికి వచ్చిన వారందరికీ అల్పాహారం ఏర్పాటు చేశారు. కోర్టు ఆవరణలో న్యాయమూర్తి అంబటి ఓంకార్ న్యాయవాదుల సమక్షంలో కేకు కోసి ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ముప్పాళ్ల జ్ఞానేశ్వరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. యాదవసంఘం కార్యాలయంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దుల వెంకటకోటయ్య, నందమూరి అభిమాన సంఘ కార్యాలయంలో మాజీ ఎంపీపీ లగడపాటి వెంకట్రావులు కేకు కోసి నూతన సంవత్సరం విశిష్ఠతను వివరించారు. ఆర్టీసీ అద్దెబస్సుల డ్రైవర్స్, వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో క్యాలెండర్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. సంఘ నాయకులు సింగ్, సుబ్రమణ్యం, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. రెవెన్యూ, మున్సిపల్ తదితర కార్యాలయాల్లో సిబ్బంది అధికారులను కలసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ నాయకులు పలువుర్ని కలసి పూలదండలు వేశారు.

శావల్యాపురం, న్యూస్‌టుడే: కొత్త సంవత్సర వేడుకలను మండలంలోని ప్రజలు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయాన్నే శావల్యాపురం మండల తహశీల్దారు కార్యాలయంలో రేషన్ డీలర్లు, వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది తహశీల్దారు వి.కోటేశ్వరరావు నాయక్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం కార్యాలయంలో కేకు కోశారు. ఎంపీడీవో జి.చంద్రశేఖర్‌కు మండల అభివృద్ధి కమిటీ సభ్యుడు యరమాసు కోటేశ్వరరావు, జిల్లా సొసైటీ డైరెక్టరు గోపాళం శివప్రసాద్, కార్యాలయ పర్యవేక్షకురాలు వాణీ , పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఉపాధ్యాయ సంఘ నేతలు, వ్యక్తిగతంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దారు కె.పుల్లారావు, డీలర్ల సంఘం అధ్యక్షులు రామయ్య, సర్వేయరుచండీ రాణీ, ఏపీవో కె.నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.



వేడుకల్లో కాంగ్రెస్ నేత మక్కెన మల్లికార్జునరావు

నూజండ్ల: కొత్త సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. అర్ధరాత్రి 12 గంటల నుంచే యువత కేరింతలతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. మిత్రులు, అధికారులు, సిబ్బంది, నేతలు ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఎంపీపీ నంబుల అంజమ్మ, జడ్పీటీసీ మురుగుల ఆదెమ్మకు ఎంపీడీవో రవికుమార్, రమణారెడ్డి, ఈవోఆర్డీ శ్రీనివాసస్, కృష్ణ, రవి, నేతలు గురునాథం, మురుగుల రవి వీరయ్య మాస్టారు, కార్యాలయ సిబ్బంది పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ పద్మాదేవి కేకుకోసి కొత్త ఏడాదికి స్వాగతం పలికారు. డిప్యూటి తహశీల్దార్ నాసరయ్య, ఆర్ఐ సుబ్బారావు, సిబ్బంది పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో కొత్త సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈపూరు: ఈపూరు మండలంలోని వివిధ గ్రామాల్లో కొత్త సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ రాపర్ల రామంజమ్మ కేకు కోసి వేడుకలు జరుపుకున్నారు. ఎంపీడీవో బూసి రెడ్డి, సిబ్బంది ఎంపీపీకి శుభాకాంక్షలు తెలిపారు.



నూజండ్ల: ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యురాలికి శుభాకాంక్షలు చెబుతున్న అధికారులు



ఈపూరు : కేకు కోసి వేడుకలు జరుపుకుంటున్న ఎంపీపీ రామాంజమ్మ తదితరులు



శావల్యాపురం : తహశీల్దారుకు శుభాకాంక్షలు చెబుతున్న డీలర్లు, కార్యాలయ సిబ్బంది

శీతలగిడ్డంగి నిర్మాణానికి అంచనాలు



నూతన సంవత్సర వేడుకల్లో ఛైర్మన్ వెంకయ్య తదితరులు

ఈపూరు, న్యూస్‌టుడే: ఈపూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో శీతల గిడ్డంగి నిర్మాణానికి రూ.5.10కోట్లతో అంచనాలు రూపొందించినట్లు యార్డు ఛైర్మన్ గన్నమనేని వెంకయ్య తెలిపారు. కొత్త ఏడాది సందర్భంగా యార్డు కమిటీ సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా శీతల గిడ్డంగి మంజూరుకు చేస్తున్న కృషిని సమావేశంలో వివరించారు. యార్డు పరిధిలో ఈపూరు, బొల్లాపల్లి, శావల్యాపురం మండలాలున్నాయని వీటి పరిధిలో సుమారు 23వేల ఎకరాలకు పైగా ఏటా మిర్చిపంట సాగుచేస్తున్నట్లు తెలిపారు. యార్డు పరిధిలోని మిర్చి రైతులు తమ పంటను గుంటూరుకు తీసుకుని వెళ్లాలంటే తీవ్ర వ్యయ ప్రయాసలకు గురవుతున్నారన్నారు. ఈ మేరకు మిర్చి రైతుల కష్టాలను మార్కెటింగ్ శాఖామంత్రి ఆదినారాయణరెడ్డికి వివరించినట్లు తెలిపారు. ఆయన ఆదేశాలమేరకు అధికారులు అంచనాలు తయారు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా యార్డు ఆవరణలో కొత్త సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో యార్డు వైస్ ఛైర్మన్ యోహాను, యార్డు కార్యదర్శి తిరుపతిరాయుడు, పేరయ్య, విడపలపాటి హనుమయ్య, యార్డు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ



పీవో నుంచి కప్పు అందుకుంటున్న ఖోఖో జట్టు

నూజండ్ల, న్యూస్‌టుడే: జిల్లాస్థాయిలో నిర్వహించిన 24 కేజీబీవీల బాలికల ఆటల పోటీల్లో నూజండ్ల కస్తూర్బా బాలికల పాఠశాల విద్యార్థులు ప్రతిభను కనబర్చి జిల్లా స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చారు. ఖోఖోలో జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో విజేతగా నిలిచి కప్పును కైవశం చేసుకున్నారు. టెన్నికాయిట్ సింగిల్‌లో బ్రహ్మేశ్వరి విజయం సాధించి జిల్లాలో మొదటి స్థానంలో నిలిచింది. టెన్నికాయిట్ డబుల్‌లో జ్యోత్న, అంకమ్మ జిల్లాలో రెండో స్థానం సాధించారు. 200 మీటర్ల పరుగు పందెంలో మల్లేశ్వరి జిల్లాలో మొదటి స్థానంలో నిలవగా 100 మీటర్ల పరుగు పందెంలో వెంకటరమణ రెండో స్థానంలో విజయం సాధించారు. డిస్క్‌త్రోలో వెంకటరమణ మూడో స్థానంలో నిలిచింది. జిల్లా స్థాయిలో మొత్తం మీద ఎనిమిది షీల్డులు, కప్పులు సాధించి అందరి మన్ననలు అందుకున్నారు. ఆర్జేడీ శ్రీనివాసులరెడ్డి, సర్వశిక్షా అభియాన్ పీవో వెంకట సత్యవతి పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామోపాధ్యాయురాలు, విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. విజేతలుగా తిరిగి వచ్చిన క్రీడాకారులకు ప్రిన్సిపాల్ ఈశ్వరమ్మ, ఉపాధ్యాయినులు అభినందనలతో స్వాగతం పలికారు.

5 నుంచి విద్యార్థుల సామర్థ్యాల పరీక్షలు

శావల్యాపురం, న్యూస్‌టుడే: జనవరి 5 నుంచి గుర్తింపు పొందిన పాఠశాలలు, ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, జడ్పీ ఉన్నత పాఠశాలలోని 4,6,9, తరగతుల విద్యార్థులకు తెలుగు, గణితంలో సామర్థ్యాల మదింపు పరీక్షను నిర్వహిస్తున్నట్లు ఎంఈవో ఎం.సాంబశివరావు తెలిపారు. మండలంలో 4వ తరగతికి సంబంధించి శావల్యాపురం శ్రీ రామాపబ్లిక్ పాఠశాలలోని ఆంగ్లమాధ్యమం విద్యార్థులను ఎంపికచేశారని, విద్యార్థులకు తెలుగు, గణితం పరీక్షలను ఆంగ్లంలోనే నిర్వహిస్తారని, 6,9 తరగతుల విద్యార్థులకు సంబంధించి పోట్లూరు పాఠశాలలోని తెలుగు మాధ్యమం విద్యార్థులను ఎంపికచేశారని, వీరికి 5,9 తేదీల్లో సీఆర్పీల ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు.

'జన్మభూమి'లో రేషన్ కార్డుల పంపిణీ

శావల్యాపురం: 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమంలో భాగంగా కొత్తగా రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకునే వారికి అందచేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా ముందస్తుగా గ్రామాల్లో విచారణ అనంతరం అర్హులైన వారి జాబితా రెవెన్యూ అధికారులు అంతర్జాలంలో నమోదు చేశారు. మండలం మొత్తం మీద 424 నమోదు చేయగా, దీనిలో 100కు పైగా డబుల్ ఎంట్రీలు, ఆధార్ కార్డులు లేకపోవడం వంటి కారణాలతో అర్హత సాధించలేదు. ముందస్తుగా మండలానికి 154 కార్డులు పంపిణీకి అందచేశారని రెవెన్యూ అధికారులు తెలిపారు. మండలంలోని 15 పంచాయతీలకు సంబంధించి 314 ఎన్టీఆర్ భరోసా పింఛన్లు మంజూరయ్యాయి. మండలం మొత్తం మీద 650 మంది కొత్తగా పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో అర్హులైన వారికి అందచేయడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు.

దేవాలయాల్లో ధనుర్మాస పూజలు



చెన్నకేశవాలయంలో ...

నూజండ్ల, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం, ధనుర్మాసాన్ని పురస్కరించుకొని సోమవారం మండలంలోని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. నూజండ్ల లక్ష్మీచెన్నకేశవ స్వామి, ఆంజనేయస్వామి, వీరబ్రహ్మేంద్రస్వామి, రవ్వారం రామలింగేశ్వరస్వామి, అప్పాపురం, పమిడిపాడు, ఉప్పలపాడు తదితర గ్రామాల్లోని దేవాలయాల్లో కొత్త సంవత్సరం శుభాలు జరగాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే దేవాలయాల్లో భక్తుల రద్దీ పెరిగింది. ఈ సందర్భంగా స్వామికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణలు చేశారు. అర్చకులు క్రోసూరి రాము భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు

శావల్యాపురం: కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని మండలంలోని పలు ప్రార్థన మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వేకువజాము నుంచే మందిరాల్లో మతబోధకులు ప్రత్యేక గేయాలు ఆలపిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. శావల్యాపురంలోని విమోచన ప్రార్థన మందిరంలో బోధకుడు యోహేజ్కేలు ప్రార్థనలు నిర్వహించి, కేక్‌ను కట్‌చేశారు. ఈ సందర్భంగా ప్రార్థన మందిరాలను రంగు రంగుల విద్యుత్తు దీపాలతో అలంకరించారు.

నేటి నుంచి బొల్లాపల్లి మండలంలో గ్రామ సభలు

బొల్లాపల్లి: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'జన్మభూమి' గ్రామ సభలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో అశోక్‌బాబు తెలిపారు. నేడు దోమలగుండం, గుట్లపల్లి, పమిడిపాడు 3వ తేదీ బొల్లాపల్లి, రేమిడిచర్ల, 4న గండిగనుమల, పలుకురు 5న రావులాపురం, కనుమలచెరువు అయ్యన్నపాలెం, 6న మేళ్ళవాగు, గరికపాడు 7న జయంతి రాంపురం, పేరూరిపాడు, సరికొండపాలెం, 8న మూగచింతలపాలెం, వెల్లటూరు 9న గుమ్మనంపాడు, నాయుడుపాలెం 10న బండ్లమోట్, వడెంగుంట 11న మల్రిపాలెం, రెడ్డిపాలెం గ్రామాల్లో జరుగుతాయని ఆయా గ్రామల ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని వివరించారు.

ఈనాడు దినపత్రిక కావలసిన వారు ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
76800 73828, 73375 88803
ఈనాడు టోల్ ఫ్రీ 1800-425-8888
ప్రతిరోజు ఉదయం 9 గం. నుండి సాయంత్రం 5.30 గం.ల వరకు
మీకు ఏ ఖర్చూ లేకుండా మాట్లాడవచ్చు.

(Dwaraka) https://t.me/telugudailynews

వినుకొండ



నూతన కార్యవర్గ ఎన్నిక

వినుకొండ: సాయి పతంజలి యోగా అసోసియేషన్ అధ్యక్షునిగా కన్నెగండ్ల అనంతకోటేశ్వరావు ఎన్నికయ్యారు. సోమవారం సంఘ కార్యదర్శి చీమకుర్తి వెంకటేశ్వరావు ఈ మేరకు ఒక ప్రకటనలో తెలిపారు. సభ్యులుగా గోనుగుంట్ల తులసిబాబు, చిలంకూరి సురేష్‌బాబు, కోటేశ్వరావుతో పాటు పలువురు ఉన్నారు. యోగ విద్యను ప్రచారం చేయడంతో పాటు నిపుణులతో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

బాలికా విద్యకు ఏదీ ప్రోత్సాహం..?

ప్రారంభం కాని కస్తూర్బా పాఠశాల

శావల్యాపురం, న్యూస్‌టుడే

వినుకొండ నియోజకవర్గం శావల్యాపురం మండలంలోని బాలికల కోసం ప్రత్యేకంగా కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని కేటాయిస్తున్నట్లు సర్వశిక్షాభియాన్ జిల్లా అధికారులు ప్రకటించారు. ప్రభుత్వం బాలికా విద్యకు ప్రాధాన్యం కల్పించింది. ఇప్పటికే నియోజకవర్గంలోని వినుకొండ, నూజండ్ల, ఈపూరు, బొల్లాపల్లి కేంద్రాల్లో పాఠశాలను ఏర్పాటుచేసి, బాలిక విద్యను ప్రోత్సహిస్తున్నారు. శావల్యాపురం మండలంలో ఏర్పాటు చేయనున్న పాఠశాలకు అవసరమైన స్థలాన్ని ఎంపిక చేయాలని స్థానిక రెవెన్యూ అధికారులకు సూచించిన దిశగా ఎలాంటి చర్యలు చేపట్టిన దాఖలా కనిపించడం లేదు.

మండలంలో 1900 మంది బాలికలు..

మండలంలో మొత్తం ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలు 30 ఉండగా, వాటిలో 3500 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తుంటే 1900 మంది బాలికలు ఉండటం విశేషం. అంతేకాకుండా ఇటీవల ప్రభుత్వం సీఆర్‌పీల ద్వారా చేపట్టిన బడి బయటపిల్లల సర్వేలో మండలం మొత్తం మీద 130మంది ఉంటే వారిలో 70మంది బాలికలు బడిమానేసిన వారిలో ఉన్నారు. అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

చదువుకు దూరం కాకూడదనే..


ఈ పాఠశాలను బడిమానేసిన బడిఈడు ఆడపిల్లల కోసం ఏర్పాటు చేస్తారు. ప్రాథమిక స్థాయి అనంతరం తిరిగి ఉన్నత విద్యను అభ్యసించేందుకు గ్రామాల్లో సరైన వసతులు లేకపోవడం, ఉన్నత పాఠశాలలు గ్రామానికి దూరంగా ఉండటం, రవాణా సౌకర్యాలు లేకపోవడం, వలసలు వెళ్లడం, ఆర్థిక సమస్య, తల్లిదండ్రులతో పనులకు వెళ్లడం వంటి కారణాలతో బాలికలు ఉన్నత విద్యకు దూరం అవుతున్నారు. వీటన్నింటి నుంచి దూరం చేసి వారికి విద్యను అందించేందుకు పాఠశాలను ఏర్పాటు చేస్తున్నారు. మండలంలో కనమర్లపూడి, మతుకుమల్లి, ముంద్రువారిపాలెం, మతుకుమల్లి, వేల్పూరు ,పోట్లూరు, శావల్యాపురం వంటి గ్రామాల్లో విద్యార్థులు వలసలు వెళ్లుతుంటారు. వీటిని కూడా అరికట్టవచ్చు. ఇప్పటికే మండలంలోని బాలికలు మిగిలిన మండలాల్లో ఏర్పాటుచేసిన విద్యాలయాల్లో చదువుతున్నారు.


శావల్యాపురం జడ్పీపాఠశాల్లో చదువుకుంటున్న విద్యార్థినులు

ఇంకా ఎంపికకాని స్థలం

మండలంలో పాఠశాలను ఏర్పాటు చేయడానికి అవసరమైన స్థలాన్ని ఇంతవరకు అధికారులు గుర్తించలేదు. ఈ విద్యా సంవత్సరం ముగియడానికి మరో మూడు నెలలు గడువు ఉంది. తరువాత మరో రెండు నెలల్లో కొత్త విద్యా సంవత్సంర ఆరంభం అవుతుంది. పాఠశాల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ఎంపికచేయలేదు, గ్రామాన్ని గుర్తించలేదు. మండలంలోని కనమర్లపూడి, కొత్తలూరు వద్ద పాఠశాల నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ స్థలాలు ఉన్నప్పటికి ఆ దిశగా ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించి చర్యలు చేపడితే పాఠశాల ప్రారంభం కావడానికి ఎక్కువ సమయం పట్టదని మండల ప్రజలు అంటున్నారు.

ప్రతిపాదనలు పంపించాం...



శావల్యాపురం మండలంలో కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయం ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాం. ఉన్నతాధికారుల నుంచి అనుమతి రాగానే పనులు చేపడతాం. ప్రస్తుతం కేజీబీవి పాఠశాలల్లో ఈ ఏడాది నుంచి నాదెండ్ల, అచ్చంపేటలో ఇంటర్ విద్యను ప్రారంభిస్తున్నామని, అదే విధంగా మంగళగిరి, గుంటూరు ఉర్దూ కేజీబీవి పాఠశాలను ఏర్పాటు చేస్తున్నాం.

- జిబివి వెంకట్రావు జిల్లా ఎం.ఐ.ఎస్. కో-ఆర్డినేటర్

అభివృద్ధి ఫలాలు అందరికీ చేరాలి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

వినుకొండ, న్యూస్‌టుడే: ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందాలని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కోరారు. ఆయన నివాసంలో సోమవారం సాయంత్రం మండల స్థాయి అధికారులతో జన్మభూమి-మాఊరు కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. రేషన్ కార్డులు, పింఛన్‌లు అందని వారికి సహాయపడాలని సూచించారు. మరుగుదొడ్డి నిర్మించిన వారికి వెంటనే బిల్లులు ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలకు అందించేలా కృషి చేయాలని చెప్పారు. జన్మభూమి సభలకు హాజరయ్యేందుకు ప్రజలను ప్రేరేపించాలని కోరారు. ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను నమోదు చేసి పారదర్శకంగా వారికి తగిన సమాచారం ఇవ్వాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుని సభలను విజయవంతం చేయాలని చెప్పారు. సమావేశంలో ఐదు మండలాల తహశీల్దార్లు, ఎంపీడీవోలు వెలుగు, డీఆర్‌డీఏ సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు చీరల పంపిణీ

ఉప్పరపాలెం (ఈపూరు), న్యూస్‌టుడే: ఈపూరు మండలం ఉప్పరపాలెంలో పేద వితంతువులకు సోమవారం చీరలు పంపిణీ చేశారు. కొత్త ఏడాది సందర్భంగా గ్రామంలోని సన్నా చర్చిలో మొత్తం 32మంది వితంతువులకు చీరలు పంపిణీ చేశారు. దాత పమిడిపల్లి ఇజ్రాయేలు పేదలకు చీరలు సమకూర్చారు. కార్యక్రమంలో చర్చి పాస్టరు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారులకు పాత్రల పంపిణీ


స్టీలు పాత్రలు అందిస్తున్న మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ ఎ.అంజిరెడ్డి తదితరులు

వినుకొండ, న్యూస్‌టుడే: స్థానిక రెడ్డినగర్‌లోని బీవీఆర్ పాలకేంద్రంలో సోమవారం ఉత్పత్తిదారులకు స్టీలు పాత్రలు పంపిణీ చేశారు. మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ ఎ.అంజిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అధిక పాల ఉత్పత్తిని సాధించిన రైతులను ప్రోత్సహించేందుకు బహుమతులు అందజేయడం అభినందనీయమన్నారు. ప్రతి ఏటా ఇలాగే ఉత్పత్తిదారులను పిలిచి అభినందించడం ద్వారా ప్రోత్సహించినట్లవుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో కేంద్రం నిర్వాహకులు బి.వెంకటేశ్వరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాలమాని, దైనందిని ఆవిష్కరణ


యూటీఎఫ్ కాలమాని, దైనందిని ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో జి.చంద్రశేఖర్ తదితరులు


ప్యాకెట్ డైరీ, కాలమానిని ఆవిష్కరిస్తున్న ఎంఈవో, సంఘ నేతలు

శావల్యాపురం, న్యూస్‌టుడే: శావల్యాపురం ఎంపీడీవో కార్యాలయం వద్ద కొత్త సంవత్సర వేడుకలను ఉపాధ్యాయ సంఘ నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఈ ఏడాదిలో ఉద్యోగులంతా సంతోషంగా ఉండాలని కోరారు. అనంతరం యూటీఎఫ్ శాఖకు చెందిన 2018 కాలమానిని, దైనందినిని ఎంపీడీవో జి.చంద్రశేఖర్, మండల అభివృద్ధి కమిటీ సభ్యుడు యరమాసు కోటేశ్వరరావు, జిల్లా సొసైటీ డైరెక్టరు గోపాళం శివప్రసాద్, పర్యవేక్షకురాలు వాణీలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘ నేతలు రవి, రామకోటేశ్వరరావు, చిదంబరశర్మ, కె.శ్రీనివాసరావు, గురుబాబు, ఏడుకొండలు, రమణ, సుధాకర్ తదితరులు ఉన్నారు.

✤ అనంతరం ఎస్టీయూ మండల శాఖకు చెందిన 2018 కాలమానిని, దైనందిని ఎంపీడీవో జి.చంద్రశేఖర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘ నేతలు సుబ్రహ్మణ్యం, బిళ్లారాజారమేష్, రమేష్, సతీష్, కాశింవలి తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ కాలమాని ఆవిష్కరణ

నూజండ: విద్యాభివృద్ధికి ఉపాధ్యాయ సంఘాలు కృషి చేయాలని ఎంఈవో సాంబశివరావు అన్నారు. సోమవారం కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్టీయూ కాలమాని, ప్యాకెట్ డైరీలను ఆవిష్కరించారు. సంఘనేతలు ఎంఈవోకు పూలమాలలు వేసి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్టీయూ మండల అధ్యక్షులు ఆర్‌జే సురేష్‌కుమార్, కార్యదర్శి బాలకృష్ణారావు, గౌరవ అధ్యక్షులు విజయుడు ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, పద్మావతి, నర్సయ్య, వేముల ఆంజనేయులు, సైదావలి, కోటిరెడ్డి తదితరులున్నారు.

నోడల్ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి

ఈపూరు, న్యూస్‌టుడే: ఈపూరు మండలంలోని పలు గ్రామాల్లో జరిగే 'జన్మభూమి -మా ఊరు'లో గ్రామ నోడల్ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని ఇన్‌ఛార్జి ఎంఈవో గోవిందరాజులు అన్నారు. ఈ నెల 2వ తేదీ నుంచి జరగనున్న 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమంపై గ్రామ నోడల్ అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నోడల్ అధికారులు ఆయా గ్రామాల్లో సంవత్సర కాలంలో జరిగిన ప్రగతి వివరాలను నివేదిక రూపంలో సమర్పించాలన్నారు.

పురపాలక సంఘంలో జన్మభూమి సభలు

వినుకొండ, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలో మంగళవారం నుంచి జరిగే జన్మభూమి వార్డు సభల వివరాలను కమిషనర్ డి.రవీంద్ర తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 3.30 వరకు ప్రతి వార్డులో రెండు గంటలు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. తొలిరోజు 2వ తేదీ నుంచి 9 వరకు వరుసగా రోజుకు మూడు వార్డుల వంతున పూర్తి చేస్తామని తర్వాత 10న 25, 26 రెండు వార్డుల్లో మాత్రమే సభలు జరుగుతాయని పేర్కొన్నారు. చివరి రోజు 11వ తేదీ పురపాలక సంఘ కార్యాలయంలో సంక్షేమ కార్యక్రమాల పంపిణీ జరుగుతుందని చెప్పారు.

తొలి రోజు సభలు: 2వ తేదీన ఉదయం 9నుంచి 11 గంటల వరకు 1వార్డు సీతయ్యనగర్ పాఠశాలలో సభ నిర్వహిస్తారు. 11గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు 2వవార్డు శ్రీనివాసనగర్ కల్యాణ మండపంలో ఆ తర్వాత 3వవార్డులో 1.30 నుంచి 3.30 గంటల వరకు ఎన్నెస్పీ కాలనీ మైదానంలో సభలు నిర్వహిస్తారు.

మౌజాన్ హత్యకు బాధ్యులను గుర్తించాలి

వినుకొండ, న్యూస్‌టుడే: రాజమండ్రి ఇటీవల జరిగిన మసీదు మౌజాన్ మహ్మద్ ఫారూక్ హత్యకు బాధ్యులను గుర్తించాలని ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు ఎంబీ కలీమ్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన వినుకొండలో మాట్లాడారు. శుక్రవారం వేకుజామున జరిగిన ఈ సంఘటన హేయమైనదిగా పేర్కొన్నారు. ప్రార్థనా మందిరంలో ఇలాంటి సంఘటన జరగడాన్ని ఆయన ఖండించారు. ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుని కఠినంగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో స్థానిక నేతలు సాలార్, సాబీర్, బాషా తదితరులు పాల్గొన్నారు.

మందు బాబులకు పోలీసుల చెక్

వినుకొండ, న్యూస్‌టుడే: కొత్త ఏడాది సంబరాల్లో భాగంగా ఏటా 31వ తేదీ అర్ధరాత్రి తర్వాత మందుబాబుల వీరంగానికి పోలీసులు చెక్‌పెట్టారు. రాత్రి 10గంటలకే పట్టణ సీఐ టీవీ శ్రీనివాసరావు తన సిబ్బందితో స్తూపం సెంటర్‌కు చేరుకుని కొద్దిసేపటి తర్వాత వాహన చోదకులను బ్రీత్‌ఎన్‌లైజర్స్‌తో తనిఖీ చేసి తాగిన వారిని హెచ్చిరించి వదిలేశారు. పోలీసుల చర్యలను పలువురు అభినందించారు.

(Dwaraka) https://t.me/telugudailynews